అత్యధిక సర్క్యులేషన్ గల మహిళా పక్షపత్రిక
కలువ బాల
కలువ బాల
ఆసక్తికరంగా చిత్రించే సీరియల్స్, కమ్మనైన కథలు విందునిచ్చే సందర్భాలు వంటకాల వివరాలు, ఎన్నో ప్రత్యేక శీర్షికలు చర్చలు, ఇంటర్వ్యూలు మరెన్నో విశేషాలు
ఒక్కసారి చదివి చూడండి! ఇకవదలరు సుమండి!

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

322288

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd H/VJ No 49

ఎడిషన్ 77 సంచిక: 94 — ఆదివారం *** — విజయవాడ శనివారం 7-7-90 — పుటలు:8 వెల: రు.1-30 పైసలు

నవచిత్రకథ
వార్తలలోకంలో అపూర్వసంచలనం సృష్టించిన రుద్రనేనుడు ఈనెలనంచలనంపబుటి

బందీల విడుదల

హైదరాబాద్, జూలై 6 కరీంనగర్ జిల్లా మంథని సమీపంలోని ఆరెంద గ్రామంవద్ద గురువారంనాడు పీపుల్స్‌వార్ నక్సలైట్లు కిడ్నాప్ చేసిన నల్గురి శుక్రవారం ఉదయం విడిచిపెట్టారు నల్గురినీ క్షేమంగా విడుదల చేసినట్లు పోలీసు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు

కంట్రాక్టర్ శ్రీ భాస్కరరెడ్డితో పని ఉండి లక్సెట్టిపేట్ వెళ్లిన ముగ్గురు అసిస్టెంటు ఇంజనీర్లు శ్రీ ఇ ప్రసాదరావు, శ్రీ విజయారావు, శ్రీ ప్రభాకరరావు సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావులను నక్సలైట్లు కిడ్నాప్ చేసిన సంగతి విదితమే

అరెస్టు చేసిన వాడికల్ యూత్ లీగ్ కార్యదర్శిని కోర్టులో హాజరు పర్చాలని, నక్సలైట్లపై పోలీసులు జరుపు తున్న హింసాకాండను ఆపివేయాలని డిమాండు చేస్తూ నక్సలైట్లు కంట్రాక్టర్ భాస్కరరెడ్డి ద్వారా ఒక లేఖ పంపారు

రాజధానిలో రౌడీలపోరు: ముగ్గురిమృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6 రాజధాని పాత బస్తీలో గత 24 గంటల్లో జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో ముగ్గురు మరణించారు 18 మంది గాయపడ్డారు

బేగం బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రెండు రౌడీ మూకలు చేతి బాంబులు రువ్వుకోవడంతో, ఇద్దరు చనిపోయారు ఈ సంఘటనలో 12 మంది గాయపడగా, వీరిలో ముగ్గురు పరిస్థితి ఆందోళనకరంగా వుంది ఈ సంఘటనతో సంబంధం వున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఇస్మాయిల్ వుల్లన్న తెలిపారు.

రంగారెడ్డి జిల్లాకు చెందిన పై రెండు వర్గాల నడుమ గత కొద్ది కాలం నుంచి పాతకక్షలు, భూమికి సంబంధించిన తగాదాలు ఉన్నాయని శ్రీ వుల్లన్న పేర్కొన్నారు ఈ రెండు వర్గాలు ఇవాళ మధ్యాహ్నం బేగమ్‌బజార్‌లో తారసపడి మర్షణకు దిగాయని, బాంబులు రువ్వుకోవటంతో ఇరు వర్గాలకు చెందిన కనీసం పదిమంది గాయపడ్డారని ఆయన తెలిపారు

నిన్న చంద్రాయణగుట్టలో జరిగిన సంఘటనను, ఇవార్టి సంఘటనను మత కలహాలుగా కొందరు ప్రచారం చేస్తున్నారని, అవి కేవలం పదంతులు మాత్రమేనని, వాటిని నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

రంగారెడ్డి జిల్లా మియాపూర్‌కు చెందిన షబ్బీర్ అలీ, యాదవ్, గోపాలకర్మల నడుమ గత కొన్నేళ్లుగా భూమి తగాదా కొనసాగుతున్నదని, పలుమార్లు వారి నడుమ ఘర్షణలు జరిగాయని, వాటికి పర్యవసానంగానే ఇవాళ బాంబులతో దాడి జరిగిందని పోలీసులు పేర్కొన్నారు

మంగల్‌హాట్ సమీపంలోని ముస్లిమ్ జంగ్ (బిడ్డి) వద్ద యాదవ్, గోపాలకర్మలకు చెందిన 2 చిట్‌ఫండ్ కంపెనీ వున్నదని, ఆ కంపెనీ వద్దకు ఇవాళ ఉదయం షబ్బీర్ అలీ వచ్చి ఆరు బాంబులు రువ్వాడని, దాంతో పది మంది వ్యక్తులు గాయపడ్డారని, చిట్‌ఫండ్ కంపెనీ కొంతవరకు ధ్వంసమైందని పోలీసులుతెలిపారు ఇంత వరకు తాము ఎవర్ని అరెస్టు చేయలేదని వారు చెప్పారు

ఇదిలా వుండగా బేగంబజార్, పత్రి నాక్, మంగల్‌హాట్, షాయినాథ్ గంజ్‌లలో కూడ ఉద్రిక్త వాతావరణం నెలకొనటంతో షాపులన్నీ మూసేశారు

కాల్పుల్లోగాయపడిన వ్యక్తి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6 నగరంలోని చంద్రాయణగుట్ట పోలీసుస్టేషన్ వద్ద గురువారంనాడు జరిగిన పోలీసు కాల్పుల అనంతరం పరిస్థితి ఉద్రక్తంగా వుంది

ఎలాంటి అహింసనీయ సంఘటనలు కాల్పుల అనంతరం జరగకపోయిన ప్పటికీ ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయం అటు పోలీసుల్లోను, ఇటు ప్రజల్లోను స్పష్టంగా కనిపిస్తోంది

పరిస్థితిని దక్షిణ మండలం డి సి పి శ్రీ లోకేంద్రశర్మ, ఎ సి పి శ్రీ యాదగిరి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు

గురువారంనాటి కాల్పుల్లో మల్లయ్య (60) అనే వ్యక్తి మరణించడంతో నాకగుల్‌మి అహ్మద్ సందాని అనే చాలుడు తీవ్రంగా గాయపడటంతో చంద్రాయణగుట్ట ప్రాంతవాసులు తీవ్ర భయాందోళనలకు గురై ఇండ్లలో నుండి బైటకు వెళ్లడానికి కూడా సాహసించలేదు

శుక్రవారంనాడు ఉదయం ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో, ఫ్యాక్టరీల్లో పని చేసుకొనే వ్యక్తులు తప్ప మరెవ్వరు వీధుల్లో కనిపించలేదు

అధికారికంగా కర్ఫ్యూ విధించకపోయినా కూడా కర్ఫ్యూ విధించినవాటి పరిస్థితులు శుక్రవారంనాడు చంద్రాయణగుట్టలో కనిపించాయి ఇదిలావుండగా గురువారంనాడు మహబూబ్‌నగర్ పోలీసులు షాద్‌నగర్ సి ఐ ఆధ్వర్యంలో ఒక కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు నగరానికి వచ్చారు మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక యువతిని కిడ్నాప్ చేయడమేకాక అత్యాచారం జరిపారని, మరికొన్ని ఇండ్లలో దోపిడీకి పాల్పడ్డారనే కేసులో నిందితులైన హాస్సన్‌బిన్ అహ్మద్, రవి అనే నిందితులు పోలీసులను చూడగానే పరిగెట్టడం ప్రారంభించారు కొద్ది దూరం పరిగెత్తగానే హాస్సన్‌బిన్ అహ్మద్ ఒక ఇంట్లోకి వెళ్లి దాక్కున్నాడు ఇది గమనించిన పోలీసులు ఆ ఇంటిలోకి వెళ్లారు దాంతో స్థానికులు ఇంట్లోకి వెళ్లిన పోలీసులను ఇంట్లోనే నిర్బంధించి కళ్లల్లో కారం చల్లారు మరి కొందరు ఇనుపకడ్డీలతో పోలీసులను కొట్టారు

పరిస్థితిని అదుపులోకి తేవడానికి షాద్‌నగర్ సి ఐ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్పులు జరిపినా ఫలితం దక్కకపోగా సమాచారం తెలుసుకున్న చంద్రాయణగుట్ట పోలీసులు రంగంలోకి దిగి షాద్‌నగర్ పోలీసులను కాపాడారు

'దేశం'లో కల్లోలంగా అసమ్మతి సమీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6 తెలుగుదేశం పార్టీలో చెలరేగిన అసమ్మతి తీవ్ర రూపం దాల్చే సూచనలు కనిపిస్తున్నాయి జిల్లాల అడ్‌హాక్ కమిటీలకు నియమించిన కన్వీనర్ల విషయంలో అసంతృప్తి మరింత పెరిగిపోయింది ఈనెల 12వ ఇక్కడ జరిగే కన్వీనర్ల సమావేశంలో పార్టీ అధినేత శ్రీ ఎన్ టి రామారావు ముందు తమ అసంతృప్తి వ్యక్తం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

ప్రకాశం జిల్లా కన్వీనర్‌గా డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మినహా మరెవరిని కన్వీనర్ నియమించినప్పటికీ తమకు అభ్యంతరం లేదని, ఆ జిల్లాలోని కొందరు శ్రీ ఎన్ టి ఆర్ కు ముందట్లోనే చెప్పారట అయినప్పటికీ శ్రీ దగ్గుబాటినే కన్వీనర్‌గా నియమించటంతో పార్టీలోని కార్యకర్తలంతా ఒక త్రాటిమీద రాకపోవచ్చని వారు పేర్కొంటున్నారు

ఇదే విధంగా వరంగల్ జిల్లా కన్వీనర్‌గా శ్రీ కె శ్రీహరి నియామకాన్ని శ్రీ దోనేపూడి రమేష్‌బాబు వర్గం తోపాటు మాజీ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కల్పన ప్రభృతులు నిరసిస్తున్నట్లు తెలుస్తోంది

ఇకపోతే కర్నూలు జిల్లా కన్వీనర్‌గా నియమితులైన మాజీ మంత్రి శ్రీ ఎన్ ఫరూక్‌కు జిల్లాలోని చురుకైన కార్యకర్తలెవరూ సహకరించకపోవచ్చని తెలుస్తోంది మాజీ మంత్రి, జిల్లా శాఖ మాజీ అధ్యక్షుడు శ్రీ బి వి. మోహన్‌రెడ్డి అలుక వహించి దూరంగా ఉండిపోయారు

తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్‌గా శ్రీ చిక్కాల రామచంద్రరావు నియామకాన్ని శ్రీ తోట గోపాలకృష్ణ ప్రభృతులు వ్యతిరేకిస్తున్నారు

కొత్త కాలేజీలు సాధ్యంకాదు: రోశయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6 ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం స్వయంగా డిగ్రీ, జూనియర్ కళాశాలలు స్థాపించే స్థితిలో లేదని ఆర్థిక, విద్యాశాఖల మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య శుక్రవారం ఇక్కడ సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

అయితే ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు కళాశాల స్థాపనకు ముందుకు వస్తే ఆ దిశ మార్గాలననుసరించి అనుమతి స్తామని ఆయన అన్నారు ప్రభుత్వ పరంగా డిగ్రీ, జూనియర్ కళాశాలల స్థాపించవలసిందిగా ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు చెందిన కాసనసభ్యులు, ఇతరుల నుండి విజ్ఞప్తులు అందుతున్నాయని మంత్రి తెలిపారు

ఆర్థిక ఇబ్బందులవల్ల ప్రభుత్వం కొత్త డిగ్రీ, జూనియర్ కళాశాలలు నెలకొల్పే స్థితిలో లేదని ఆయన అన్నారు జూనియర్ కళాశాల స్థాపనకు ముందుకు వచ్చే సహకార సంఘాలు కూడా పాదాన్నత స్తామని ఆయన చెప్పారు ఇంటర్మీడియెట్ ఇన్‌స్టంట్ పరీక్షలలో ఉత్తీర్ణులయిన లభ్యర్థులు డిగ్రీ కళాశాలలో చేరడానికి దరఖాస్తులు సమర్పించడానికి గడువును ఈనెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు శ్రీ రోశయ్య తెలిపారు కొన్ని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు సమర్పించే గడువు గతనెల 18వ తేదీనే ముగిసిందని ఇన్‌స్టంట్ పరీక్షా ఫలితాలు ఆ తర్వాత ప్రకటించబడినవని ఆయన వివరించారు

సహకార రుణాల మాఫీపై కేంద్ర ప్రభుత్వం నుండి ఇంత వరకు మార్గదర్శక సూత్రాలు అందలేదని ఒక ప్రశ్నకు శ్రీ రోశయ్య బదులు చెప్పారు ఈ విషయంలో అమెరికా పర్యటన నుండి తిరిగి వచ్చాకనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు

1989 అక్టోబర్ 2వ తేదీ నాటికి సహకార సంస్థలకు రైతులు చెల్లించవలసిన రుణంలో పదివేల రూపాయల మేరకు మాఫీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది

బీసీలకు 60శాతంరిజర్వేషన్లు

తంజావూరు, జూలై 6 : దేశంలోని వెనుకబడిన తరగతుల వారికి 60 శాతం రిజర్వేషన్లకు వీలుకల్పించే రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ప్రకటించారు.

శుక్రవారం ఇక్కడ శ్రీరంగంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో పూజలు చేసిన తర్వాత శ్రీ దేవీలాల్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయం చెప్పారు. దేశంలోని చాలా మంది బలహీనవర్గాలకు చెందినవారు, రైతులు కావడంతో రిజర్వేషన్ తప్పనిసరని ఆయన పేర్కొన్నారు. మండల్ కమిషన్ నివేదికను తాను చూశానని, అగ్రవర్ణాలకు చెందిన కొందరు దానికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను, ఒక్కొక్కటే ఫ్రంట్ ప్రభుత్వం నెరవేరుస్తోందని ఉపప్రధాని చెప్పారు. అయిదేళ్ళలో హామీలన్నింటినీ నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఫ్రంట్ ఇచ్చిన వాగ్దానాలను తీర్చడంలేదని భారతీయ కిసాన్ యూనియన్ (బి.కె.యు) నాయకుడు శ్రీ మహేంద్రసింగ్ టికాయత్ విమర్శను విలేకరులు ఆయన దృష్టికి తెచ్చినప్పుడు, ఈ విధంగా చెప్పారు. రు. 10,000ల రుణాలను మాఫీ చేయడానికి ఇచ్చిన హామీ నెరవేర్చామని ఆయన గుర్తు చేశారు. ఈ మాఫీ పథకం అమలుకు సంబంధించి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో మాట్లాడతానని చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాల్లోని పెద్ద నదులన్నింటిని కలపడానికి వీలయ్యే అవకాశాలపై కేంద్రం పరిశీలిస్తుందని శ్రీ దేవీలాల్ చెప్పారు. అందువల్ల నదుల్రంలో వృధాగా కలిసిపోయే మిగులు నీటిని అవసరమున్న రాష్ట్రాలకు తరలించడానికి వీలవుతుందని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందుల గురించి మాట్లాడుతూ ఆయన, ఈ సమస్య దేశవ్యాప్తంగా ఉందని చెప్పారు. పరిశ్రమలు కనుక హర్యానాలో లాగా కాప్టివ్ విద్యుత్ ఉత్పత్తి విధానం ద్వారా తమకు కావలసిన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటే, వ్యవసాయ రంగానికి విద్యుత్ ఎక్కువ లభిస్తుందని ఉపప్రధాని తెలిపారు. హర్యానాను ఇందుకు ఉదాహరణగా తీసుకోవాలని కేంద్రం మిగతా రాష్ట్రాలకు సూచిస్తుందని ఆయన చెప్పారు.

మూడు నెలల్లో ధరలు దిగొస్తాయి: శాస్త్రి

తిరుపతి, జూలై 6 : ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల వల్ల వచ్చే మూడు నెలల్లో నిత్యావసర వస్తువుల ధరలు పడిపోతాయని కేంద్ర డిప్యూటీ లౌకిక మంత్రి శ్రీ అనిల్‌శాస్త్రి చెప్పారు

శుక్రవారం మంత్రి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు కేంద్ర బడ్జెట్ సమర్పించిన ప్రతిసారి, మొదట్లో ధరలు పెరుగడం ఈసారి కూడా అలాగే జరిగిందని అయన చెప్పారు ఇప్పటికే వంటదార్, సిమెంట్ ధరలు తగ్గుముఖం పట్టాయని శ్రీ శాస్త్రి చెప్పారు వచ్చే మే నెల వరకు టీ ఎగుమతిని నాయిదా వేయడంతో, దీని దర కూడా తగ్గుతుందని అయన తెలిపారు పెట్రోలు పొదుపుకు పాత అంబాసిడర్ కార్ల స్థానంలో మారుతి వాన్లను ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం, తన డిపార్ట్‌మెంట్లకు ఆదేశాలు ఇచ్చినట్లు శ్రీ సునీల్ శాస్త్రి చెప్పారు మారుతి వాన్‌ల వల్ల పెట్రోలు ఆదా అవుతుండడంతో అంబాసిడర్ కారును తొలగించేటప్పుడు, ఆస్థానంలో మారుతి వాన్‌ను కొనాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు పెట్రోలు బంక్‌లు మూసివేయాలని ఆజ్ఞలు పెట్టడాన్ని ఆయన సమర్థించారు దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని ప్రజల దృష్టికి తీసుకురావడానికి ఈ చర్యలు అవసరమన్నారు అయితే ప్రభుత్వం ఈ విషయంలో మొండిగా ప్రవర్తించడంలేదని, ప్రజల డిమాండ్ మేరకు ఏదిరోజుల్లో ఈ ఆజ్ఞలను సడలించిందని శ్రీ శాస్త్రి చెప్పారు ప్రజలు కనక అంతకుముందున్న పరిస్థితినే కోరేటట్లయితే ప్రభుత్వం వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటుందని ఆయన తెలిపారు

'కంకిపాడువద్ద దారి దోపిడీ

విజయవాడ, జూలై 6 : గురువారం రాత్రి ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వెడుతూండగా కోమటికుంట్ల లాకులు- మానికొండ మధ్య దాదాపు 10 మంది వ్యక్తుల ముఠా జాతికాని, అడ్డగించి, ఆ మోటారు సైకిల్‌పై ఉన్నవారిని కొట్టి వారివద్ద ఉన్న సుమారు రు 2 వేల నగదును దోచుకోవడంతో వారిద్దరూ గుడివాడ వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు

పదవులకోసం తేదీలమార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6 : సహకార సంఘాల యజమాన్యాలను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తూ పర్సన్ ఇన్‌చార్జీలు రిజిస్ట్రేలలో వెనుకటి తేదీలు వేసి చార్జీలు తీసుకున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.

ఈరోజు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శాసనసభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, శ్రీమతి కావలి ప్రతిభాభారతి, మహబూబ్‌నగర్ జిల్లా శాఖ కన్వీనర్ శ్రీ డి. గోపాల రెడ్డి మాట్లాడుతూ పైఆరోపణ చేసారు. గతనెల 27, 28 తేదీలలో ప్రభుత్వ వివిధ జిల్లాల సహకార అధికారులపై హైదరాబాద్‌కు పిలిపించి 30వ తేదీన ఆర్డినెన్స్ జారీ చేస్తున్నట్లు ప్రభుత్వంవారికి తెలియజేసిందని వెంటనే చార్జీలు తీసుకువలసిందిగా ఆదేశించిందని శ్రీ నాయుడు పేర్కొన్నారు. సహకార యజమాన్యాలేవీ కోర్టుకు కూడా వెళ్లే అవకాశం లేకుండా ప్రభుత్వం అర్ధరాత్రి ఆర్డినెన్స్‌ను జారీ చేసిందని ఆయన తెలిపారు.

పర్సన్ ఇన్‌చార్జీలు చాలాచోట్ల ఏకపక్షంగా చార్జీలు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో 1982లో కాంగ్రెస్ ప్రభుత్వం సహకార ఎన్నికలను మూడేళ్ళకోసం నిర్వహించిందనీ, తరువాత ఐదేళ్లకు, ఆ తరువాత ఏడేళ్లకు, ఎనిమిదేళ్లకు పొడిగించిందని, పిదప భారతీయ జనతాపార్టీకి చెందిన కొందరు హైకోర్టుకు పోతే మళ్లీ ఎన్నికలు జరిగేదాకా ప్రస్తుత యజమాన్యమే కొనసాగే విధంగా తీర్పు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ఉత్తర్వును బలపరిచిందని ఆయన పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ విధానాలు అనుసరించటం శోచనీయమని ఆయన విమర్శించారు 1983లో శ్రీ ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వారి విజ్ఞప్తి మేరకు ఏడాదిన్నరకాలం పదవులని పొడిగించారని ఆయన తెలిపారు

రాజస్థాన్ వర్షాలకు 17మంది బలి

జైపూర్, జూలై 6: గత మంగళవారం నుండి రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్‌పూర్, జలోర్ జిల్లాలలో భారీగా వర్షాలు కురవటం వల్ల 17మంది వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు.

లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయిపోవటంతో దాదాపు 10వేల మంది నిరాశ్రయులయ్యారు.

సి.సి.పి.ఏ. ముందు బోనెక్కలేదు

బెంగుళూరు, జూలై 6 . కుల్దీప్ సింగ్ కమిషన్ నివేదిక దృష్ట్యా తామ క్యాబినెట్ రాజకీయ వ్యవహారాల కమిటి (సి.సి.పి.ఏ) ముందు హాజరయ్యి సంజాయిషీ చెప్పకోవలసిన పరిస్థితి ఏర్పడలేదని ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే శుక్రవారం తెలియజేశారు

ఆ మేరకు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా అబద్ధాలని ఆయన ఢిల్లీ నుండి తిరిగివస్తూ ఇక్కడ విలేకర్లకు తెలిపారు

శ్రీ హెగ్డే సి.సి.పి.ఏ. ముందు హాజరయ్యి తనను తాను సమర్థించుకున్నారని, మంత్రులలో అత్యధికులు శ్రీ హెగ్డేకి రాజీనామా తప్ప వేరే గత్యంతరం లేదని అభిప్రాయపడ్డారని పత్రికల్లో వార్తలు వచ్చాయి.

1983-88లో తాను ముఖ్యమంత్రిగా వున్నకాలంలో భూమి కొనుగోళ్లకు సంబంధించి కుల్దీప్‌సింగ్ కమిషన్ ఇటీవల సమర్పించిన నివేదిక ప్రతి తనకు అందని విషయాన్ని కూడా ఆయన ఖండించారు

అయితే ప్రధానికి తన రాజీనామా లేఖ ఇచ్చిన తర్వాత తాను ఈ విషయంపై ఒక చిన్న లేఖను పంపినమాట వాస్తవమేనని శ్రీ హెగ్డే అన్నారు.

జూలై 1న ఆర్థిక, పారిశ్రామిక విధానాల ఆమోదానికి ఏర్పాటయిన కేంద్ర మంత్రి వర్గ సమావేశానికి మాత్రమే తాను హాజరయినట్లు శ్రీ హెగ్డే తెలిపారు

ప్రవాస భారతీయులకు 110 ఎకరాలు ఇచ్చినట్లు, దానిని హైకోర్టు నిలుపుదల చేసినట్లు కమిటీ నివేదిక పేర్కొనడాన్ని ఆయన ఖండించారు ఒక పిటిషన్ దాఖలవడంతో దానిని దృష్టిలో పెట్టుకుని, గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో వుందని భావించి హైకోర్టు స్టే ఇచ్చిందని ఆయన చెప్పారు. తాని వ్వాలనుకుని వుంటే మిగతా 110 ఎకరాలను కూడా వారికి స్వాధీనం చేసేవాడనని ఆయన అన్నారు.

తనపై వేసిన కమిటీ రాజకీయ దురుద్దేశంతో కూడినదని శ్రీ హెగ్డే ఆరోపించారు. కమిటీకి శ్రీ కుల్దీప్‌సింగ్‌ను నియమించడానికి మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్. ఎస్. పాథక్ నిరాకరించారని ఆయన చెప్పారు. అయితే ఈ విషయాన్ని మరొక మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.ఎస్. వెంకట్రామయ్య ఖండించినట్లు వచ్చిందని ఆయన దృష్టికి తీసుకురాగా, తనకు అందిన సమాచారం అధికారికమయినదని చెప్పారు. దాని ప్రకారం శ్రీ పాథక్ నిరాకరించిన మరుక్షణే జస్టిస్ వెంకట్రామయ్య శ్రీ సింగ్ నియామకంపై సంతకం చేశారని శ్రీ హెగ్డే తెలిపారు.

న్యాయవ్యవస్థపై ఆయన చేసిన 'నిందాపూర్వక' వ్యాఖ్యలను గురించి అడగ్గా గత కొన్నేళ్లుగా న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ దిగజారిపోయిందని శ్రీ హెగ్డే అన్నారు. ఈ సందర్భంగా ఆయన బొంబాయి హైకోర్టు సంఘటనలను ఉదహరించారు.

తనను జాతీయ రాజకీయాల నుండి వెళ్లగొడుతున్నారా అని ఆయనను అడగ్గా ప్రజా జీవితంలో కొన్ని విలువలను దేశంలో అనేకమంది రాజకీయవేత్తలు పాటించరని ఆయన సమాధానం చెప్పారు. 'నా విలువలకు కట్టుబడి వుండాలని ప్రయత్నిస్తున్నాను కాబట్టే నన్ను శిలువపై ఎక్కిస్తున్నారు. అయితే అది నేను కోరుకున్న మార్గమే కనుక నేను బాధపడటం లేదు' అని అన్నారు.

వారం-వర్జ్యం

శనివారం

శ్రీ ప్రమోదనామ సం ఆషాఢ మాసం శు పూర్ణిమ. పూర్తి, మూల ప 2-05, వర్జ్యం ప 12-20 మొదలు 2-05 వరకు రా వర్జ్యం 12-29 మొదలు 2-13 వరకు

ఒక్కక్షణం



టి.వి. సీరియల్ 'టిప్పుసుల్తాన్' 3వ పేజీలో

?
భోజనం తరువాత ?
ఫలహారం తరువాత ? టీ తరువాత ?
పార్టీ తరువాత ? బంధువులతో -
మిత్రులతో ? ఇంటిలో - ఆఫీసులో ?
పెండ్లిండ్లలో పేరంటాలలో ? ఆతిథ్యానికి -
ఆదరణకు ? జంటగా - ఒంటరిగా ?
ఎక్కడైనా - ఎప్పుడైనా ? ? ? ? ?
వీటి జవాబులకు రేపటి ఈనాడు ఆదివారం అనుబంధ సంచిక చూడండి
ఒక గొప్ప బహుమతి పొందండి
? ? ? ? ? ? ? ? ? ? ? ?

ఈ నెల 5వ తేదీన నవాకార నూలుమిల్లు ఆవరణలో ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద కుట్టు మిషనులు మొదలగు యూనిట్లు లబ్ధిదారులకు అందజేస్తున్న దృశ్యం. కుడివైపు భూమిలేని బాండ్రపేట నిరుపేద హరిజనులకు మంత్రి శ్రీ రోశయ్య, మాగాణిభూమి పట్టాలు అందచేస్తున్న దృశ్యం.

చీలిక దిశలో సి.పి.ఎస్.యు.

మాస్కో, జులై 6: సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో సైద్ధాంతిక భిన్నాభిప్రాయాల ప్రాతిపదికన విభజన కొనసాగుతూ వుండటంతో పార్టీలో చీలిక అనివార్యమనే ఊహాగానాలు మరింత బలపడుతున్నాయి

పార్టీని బలపరిచే అంశాలతో బాటు ఎవిధ కీలక ఎమ్యెల్యలపై ప్రతినిధులు ఏడు కమిషన్‌లుగా ఏర్పడి చర్చిస్తున్నారు ఒక కమిషన్ చర్చలలో అధ్యక్షులు మిహాయిల్ గొర్బచేవ్ తోక్యం చేసుకుంటూ రానున్న రెండు సంవత్సరాలలో దేశంలో పరిస్థితి మొత్తం మీద మెరుగువడగలదని చెప్పారు పరిస్థితి మెరుగువడనట్లయితే ఏమి చేస్తారని ఒక ప్రతినిధి ప్రశ్నించగా 'పర్జిష్ట కాలంలో (రెండేళ్ళు) పరిస్థితి మెరుగువడనట్లయితే కొత్తగా ఎన్నికైన సి పి ఎస్ యు నాయకులు తమ పదవులకు రాజీనామా చేసేటంతటి ధైర్యం కలిగి ఉండాలి' అని గొర్బచేవ్ సమాధానమిచ్చారు

బుధవారంనాడు పార్టీ మహాసభలో పార్టీ కంట్రోల్ కమిషన్ చైర్మన్, పోలిట్‌బ్యూరో సభ్యులు బోరిస్‌యెల్సిన్ మాట్లాడుతూ పార్టీ తీవ్రమైన జాడ్యాలను ఎదుర్కొంటున్నదని చెప్పారు "అవిధితి, బంధుప్రీతి, నిరంకుశ ధోరణులు పార్టీలోని అన్ని స్థాయిలలో పొడుకుపోయాయి ఈ వ్యతిరేక ధోరణులను ప్రేరేపించే నిర్మాణ స్వరూపాన్ని రద్దు చేయాలి" అని బోరిస్ యెల్సిన్ అన్నారు

కాగా పార్టీ మహాసభలపై మాస్కో రేడియో ఒక వ్యాఖ్యానాన్ని ప్రసారం చేస్తూ పార్టీలో విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయని, మాజీ కమ్యూనిస్టులు కొత్త పార్టీలను ఏర్పాటు చెసుకునే సమయం ఎంతో దూరంలో లేదని పేర్కొన్నది

మాస్కో రేడియో విశ్లేషణలో సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి అంద్రి గిరెంకో మాట్లాడుతూ మహాసభ అనంతరం పని మితవాదులు సంస్కరణ వాదులిరువురు కూడా పార్టీ నుండి వెళ్ళిపోతారని చెప్పారు

సంస్కరణ వాదులను బలపరిచే ప్రముఖ రచయిత చెర్నిచెంకో మాట్లాడుతూ పార్టీ పైనుండి క్రింది వరకు చీలిపోయిందని అన్నారు మహాసభలో పొలిట్ బ్యూరో సభ్యుల అభిప్రాయాలే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు ఈ విభేదాలు చీలిక రూపం ధరించి పార్టీలుగా ఏర్పడడానికి ఎంతో కాలం పట్టదని చెర్నిచెంకో అన్నారు సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో గొర్బచేవ్‌ను గట్టిగా బలపరిచే అలెగ్జాండర్ యకొలెవ్, విదేశాంగమంత్రి ఎడ్వర్డు షేవార్డ్ నాడ్జేలు పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. కాగా లెనిన్‌గ్రాడ్ మేయర్ అయిన సంస్కరణవాది అనాతోలి సోబ్చాక్ మాట్లాడుతూ పార్టీలో చీలిక అత్యంత తీవ్రమైన రాజకీయ పర్యవసానాలకు దారి తీస్తుందని హెచ్చరించారు

కాగా అధికారాన్ని సైన్యం స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయని చెప్పేంత వరకు కొందరు పరిశీలకులు వెళుతున్నారు సోవియెట్ అధ్యక్షులుగా గోర్బచేవ్ పదవిని చేపట్టే ముందు, ఆరునెలలపాటు సైన్యంలో పని చేయాలని ఇటీవల బహిరంగంగా ప్రకటించి సంచలనం సృష్టించిన జనరల్ మకషోవ్ వ్యవహారాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు

పెరిస్ట్రోయికా విడనాడితే మద్దతు

పెరిస్ట్రోయికాను విడనాడి, కమ్యూనిస్టు పార్టీ అధికారాన్ని పునరుద్ధరించినట్లయితే గొర్బచేవ్‌ను బలపరచగలమని 1000మంది స్థానిక పార్టీ నాయకులు ప్రతిపాదించారు

అశ్లీల పోస్టర్లపై సినీ రంగం స్వయం నిషా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 6: సినీ ప్రచారంలో అవలంభ్యతకు, అశ్లీలతకు, హింసను ప్రోత్సహించే అంశాలకు ఆస్కారం లేకుండా ఆ రంగంవారే స్వయంగా అదుపు చేసుకొనే విధానం ప్రారంభమైంది.

కేంద్రప్రభుత్వం సూచనపై 21 మంది సభ్యులతో రాష్ట్ర ఫిలింసర్టిఫికేట్ క్లియరెన్సు కమిటీ ఏర్పడింది.

హైదరాబాద్, విజయవాడల్లో కమిటీ వారానికి రెండుసార్లు సమావేశమయి అన్నిరకాల ప్రచార సామగ్రిని పరిశీలించి అనుమతించిన వాటిని మాత్రమే ఇకపై బహిరంగ ప్రచారం చేసుకొనడానికి వీలు వుంటుంది.

జూలై 15న విజయవాడ కమిటీ తొలి సమావేశం జరుగుతుంది

ఆగస్టు 1 నుంచి విడుదల చేసే ప్రచారంపై కొత్త విధాన ప్రభావం కన్పిస్తుందని చలనచిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ ఆర్ వి భూపాల్‌ప్రసాద్ శుక్రవారం పత్రికల వారికి తెలియజేసారు.

విజయవాడ కమిటీలో శ్రీ ప్రసాద్ కన్వీనరుగా నర్వ శ్రీ కాట్రగడ్డ నర్సయ్య, వై రామచంద్రరావు, జి విశ్వనాథ్, సి సత్యనారాయణ, వి. వెంకట్రావు సభ్యులుగా వున్నారు

చిత్రాల సెన్సార్‌కు పైతం ముందుగా ప్రచార పరిశీలనా కమిటీ అనుమతి అవసరం అవుతుందని శ్రీ ప్రసాద్ వివరించారు

పత్రికాగానపచ్చే ప్రకటనలతో సహా కొత్త, పాత చిత్రాలనేబేధం లేకుండా అన్నిరకాల ప్రచారాలను కమిటీ పరిశీలించి ఆమోదించవలసి వుంటుందని ఆయన చెప్పారు

చిత్రరంగ ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రకటించిన రాయితీల ఎట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇతర రాష్ట్ర చిత్రాలపై 5 శాతం క్లాల్ పెంచాలన్న ప్రతిపాదనపట్ల శ్రీ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేసారు

అలాగే ఇంగ్లీషు చిత్రాలపై రు 75ల షోటాక్స్ వసూలు చేస్తూండటాన్ని ఆయన వ్యతిరేకించారు

ప్రభుత్వం వీటిని పరిష్కరించాలని ఆయన కోరారు

మండలి ఉపాధ్యక్షుడు శ్రీ కె నరసయ్య, కార్యవర్గ సభ్యుడు శ్రీ కె శివాజీ కూడా పాల్గొన్నారు

ఇది ప్రజాస్వామ్య విరుద్ధ చర్య: వెంకయ్యనాయుడు

నెల్లూరు, జూలై 6: సహకార సంఘాధ్యక్షుల పదవీకాలాన్ని ఐదేళ్లనుంచి మూడేళ్లకు తగ్గించడం ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నదని భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు విమర్శించారు.

సహకార సంఘాలు ఎక్కువభాగం ప్రతిపక్షం వారి అధీనంలో ఉన్నందున రాష్ట్రంలోని కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని ఆయన గురువారం నాడిక్కడ విమర్శించారు.

8న నెల్లూరులో ఆర్టీసి కార్మిక సభలు

నెల్లూరు, జూలై 6 (నవవార్త): విక్రమ సింహపురి రీజియన్ ఆర్.టి.సి. కార్మిక సంఘం తన మూడవ మహాసభలు ఈనెల 8వ తేదీ జరుపుకొంటుంది. ఈ సందర్భంగా జరిగే సభను టి.యం.ఎస్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ జి.వి. సాంబశివరావు ప్రారంభిస్తారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యుడు శ్రీ టి. బాలిరెడ్డి పాల్గొంటారు. సభాధ్యక్షత టి.కె.పి. జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ కె. ఆంజనేయులురెడ్డి వహిస్తారు. సంఘం రాష్ట్ర నాయకులు శ్రీ రంగారెడ్డి తదితరు టి.యం.ఎస్. నాయకులు పాల్గొంటారని శ్రీ కె.ఎం. శేఖరయ్య తెలియజేశారు. ఈ సభలు స్థానిక టౌన్ హాలులో జరుగుతాయి.

చెకొస్లవాకియా అధ్యక్షునిగా హావెల్

ప్రాగ్, జులై 6 : చెకొస్లవాకియా అధ్యక్షునిగా శ్రీ వాక్లేవ్ హావెల్ నేడు తిరిగి ఎన్నికైనారు. ఆయన రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారు.

చెకొస్లవాకియా నూతన పార్లమెంటు రహస్య ఓటింగ్ పద్ధతిలో తమ నాయకునిగా శ్రీ హావెల్‌ను ఎన్నుకొంది. శ్రీ హావెల్‌కు అనుకూలంగా 234 ఓట్లు, వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయనకు అవసరమైన ఐదింట మూడు వంతుల మెజారిటీ లభించింది.

జరిగినవి లోపాలే, తప్పులు కావు

న్యూఢిల్లీ, జులై 6 : భూమి కేటాయింపుల వ్యవహారంలో తాను ఎటువంటి అక్రమాలకు పాల్పడినట్లుగా కులదీప్‌సింగ్ కమీషన్ తన నివేదికలో పేర్కొనలేదని, అయితే తనలోపాలను మాత్రమే ఈ కమీషన్ ఉదహరించిందని ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే వ్యాఖ్యానించారు.

ఈ కేటాయింపులను ఏడాదికి పైగా అనుమతించకపోవడమే తాను చేసిన లోపమని ఆయన పేర్కొన్నారు. తాను ఈ నివేదికను ఇంకా చూడలేదని ఆయన తెలిపారు.

ప్రతిరోజూ లజ్జాభారంతో మరణించేకన్నా పదవీ త్యాగమే మేలని భావించి తాను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసానని ఆయన అన్నారు. తన రాజీనామా గురించి కొందరు వ్యక్తులు పూర్తిగా తెలియకుండా బాధ్యతారహితమైన వ్యాఖ్యానాలు చేయడం పట్ల శ్రీ హెగ్డే విచారం వ్యక్తం చేసారు.

ఈ వ్యవహారం నిరవధికంగా కొనసాగడం తనకు ఇష్టం లేనందువల్లనే తన రాజీనామాను ఆమోదించవలసిందిగా తాను పట్టుబట్టినట్లు శ్రీ హెగ్డే చెప్పారు. కులదీప్‌సింగ్ కమీషన్ నివేదికను ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసి ఒక అభిప్రాయానికి వచ్చేవరకు ఆ పదవిలో కొనసాగవలసిందిగా ప్రధాని తనను కోరిన విషయం గురించి ప్రస్తావిస్తూ శ్రీ హెగ్డే ఈ విధంగా అన్నారు.

తనను రాజీనామా చేయవలసిందిగా తొలిగా తనపై ఎవరూ వత్తిడి చేయలేదని, ఆ తరువాత రాజీనామా ఉపసంహరించుకోవాలని కూడా తనపై ఎవరూ వత్తిడి తీసుకురాలేదని శ్రీ హెగ్డే అన్నారు. వాస్తవాలు తెలియకుండా కొందరు బాధ్యతారహితంగా వ్యాఖ్యానాలు చేయడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేసారు

తన భవిష్యత్ కార్యక్రమం గురించి ఆయన ప్రస్తావిస్తూ తాను ఒక క్రమశిక్షణగల పార్టీ కార్యకర్తనని తనకు అప్పగించిన ఏ బాధ్యతనైనా తాను నిర్వర్తిస్తానని ఆయన అన్నారు. ఎటువంటి పార్టీ పదవులకోసం తాను ప్రాకులాడటం లేదని నిజమైన కార్యకర్తలు ఎటువంటి పదవి అక్కరలేదని ఆయన అన్నారు.



కులదీప్ సంఘాన్ని కేవలం తనపై ఉన్న రాజకీయ కక్షతోనే నియమించారని ఈ సంఘమే పూర్తిగా ఒక రాజకీయ పరమైనదని శ్రీ హెగ్డే వ్యాఖ్యానించారు.

ఒలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో చేసిన శాసనంపై రాజ్యసభ కమిటీలో వెల్లడైన అంశాల గురించి ప్రస్తావిస్తూ వాస్తవాలను అగగ్రాహ్యీకరించేసినట్లు శ్రీ హెగ్డే వ్యాఖ్యానించారు ప్రధాన కార్యదర్శి సమాధానాలలోని కొన్ని అంశాలను మాత్రమే ఎంపికచేసి పేర్కొన్నారని ఆయన వివరించారు కమిటీ అయిదు ప్రశ్నలను వేసిందనీ, అయితే ఒక ప్రశ్నకు ఇచ్చిన సమాధానాన్ని మాత్రమే నివేదికలో పేర్కొన్నారని ఆయన అన్నారు

విచారణా సంఘం తన పరిధులను అతిక్రమించి వ్యవహరించిందని వాస్తవానికి ఇది విచారణ సంఘం కానే కాదని ఆయన వ్యాఖ్యానించారు

"మండల కమిషన్ నివేదిక చెల్లదు"

సిమ్లా, జులై 6 : మండల కమిషన్ నివేదిక "చెల్లని" నివేదికని, దానిని తక్షణమే బుట్టదాఖలు చేయాలని అఖిల భారత గిరిజన, సైనాటిల్ ఫ్రంట్ నేడు డిమాండ్ చేసింది.

ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎం.ఎస్. పీగి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆ నివేదిక "రాజకీయ ఉద్దేశ్యాలతో" కూడుకుని ఉన్నదని ఆరోపించారు. ఈ కమీషన్‌ను నియమించిన 1979 తర్వాత సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మారాయని ఆయన అన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు ఆయన రాసిన లేఖను విరుదల చేస్తూ ఈ నివేదిక పట్ల వ్యతిరేకమైనదే కాక రాజ్యాంగ వ్యతిరేకమైనదని కూడా ఆరోపించారు.

"విప్లవం అణచలేకే సానుభూతి ప్రకటనలు"

రాజమండ్రి, జులై 6 పీపుల్స్ వార్‌గ్రూప్ ఎవ్వరు ఎవరిని బంధించినా, దండించినా ధైర్యంగా, బహిరంగంగా ప్రకటించిందనీ, ప్రభుత్వం ఎంతోమంది విప్లవకారులను ఏళ్లతరబడి బంధించినా, ఎన్‌కౌంటర్ పేరుతో చంపినా బహిరంగం చేయలేకపోయిందని విప్లవ రచయితల సంఘం నాయకుడు శ్రీ వరవరరావు గురువారం రాత్రి మున్సిపల్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో అన్నారు

అమాయకుల రక్షణార్థం ఆయుధాలు చేపట్టి పోరాటం సాగిస్తున్న విప్లవకారులను విమర్శించే నైతికహక్కు ఏ ప్రభుత్వానికీ, రాజకీయపార్టీకి లేదని ఆయన స్పష్టం చేశారు మొదటగా కిడ్నాపింగ్ మొదలుపెట్టింది శ్రీ వెంగళరావు ప్రభుత్వం కాగా, శ్రీ ఎన్ టి ఆర్, శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వాలు విప్లవకారుల అణచివేతకు యథాశక్తిగా కృషిచేసి విఫలమయ్యారని ఆయన హేళన చేశారు శ్రీ చెన్నారెడ్డికి విప్లవకారులపై సానుభూతి వుందనడం నిజం కాదని, విప్లవాన్ని ఎదుర్కోలేక ప్రభుత్వం తలవంచిందని ఆయన పేర్కొన్నారు

ఎలనాడు విప్లవాన్నే ఆయుధంగా దరించిన అల్లూరి సీతారామరాజు చూపిన మార్గం పైనే తమకు విశ్వాసం వుందని, కానీ నేటి పాలకవర్గానికి తాను వల్లిస్తున్న సూత్రాలపై విశ్వాసం ఉందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు విప్లవకారుడు గద్దర్‌ను దాడిచేసిదారునిగా వర్ణించిన బసవపున్నయ్యకు నైతిక హక్కు ఏమి ఉందని, విప్లవకారులు ఆయుధాలు ధరించడంలో ఆశ్చర్యం లేదని, ఆయుధం చేతలేకుండా విప్లవం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు దేశంలో నేడు ఎంతోమంది రాజకీయవాదులు రహస్యంగా ఆయుధాలు ధరించడం అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు

పీపుల్స్‌వార్‌గ్రూప్ పట్ల ప్రజలలో సానుభూతి ఉంది కాబట్టే అనేకమంది విప్లవకారులు భాదను దిగమింగుకొని ఏళ్ల తరబడి అజ్ఞాతవాసం చేస్తున్నారని శ్రీ వరవరరావు అన్నారు ఎన్నికల పేరిట నిధులు వసూలు చేయని పార్టీ అంటూ ఈ దేశంలో ఏదైనా ఉందా అని ఆయన ప్రశ్నిస్తూ రాయలసీమలో హాంబులను బంతులుగా వినియోగిస్తున్న శ్రీ రాజశేఖరరెడ్డికి నక్సలైట్లు ఆయుధాలు ధరించడాన్ని విమర్శించే హక్కు ఎక్కడ ఉందని ప్రశ్నించారు

అంతకుముందు జనవాణ్యమండలి ఆధ్వర్యంలో శ్రీ గద్దర్, శ్రీ వంగపండు ప్రసాదరావు విప్లవ గేయాలు పదివి జనాలను ఉత్తేజపరిచారు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన శ్రీ శివరావు తల్లిదండ్రులు కుమారులకు, పరిచయం చేసి కంట తడి పెట్టించారు. అలాగే జాడ తెలియని కుమార్ కుటుంబ సభ్యులను కూడా పరిచయం చేశారు.

అర్జీపల్లి ప్రధు స్వాగతం పలికారు. వృద్ధ కామ్రేడ్ శ్రీ పి పాపారావు అధ్యక్షత వహించారు. నక్సలైట్ ఉద్యమాన్ని ఎలపరచి దోపిడీ వ్యవస్థను అంతం చేయాలని శ్రీ చలసాని ప్రసాదరావు, కామ్రేడ్ చంగయ్య పేర్కొన్నారు

పెద్ద సంఖ్యలో ప్రజలు బహిరంగ సభకు హాజరైనా పోలీసుల సభా ప్రాంగణంలోకి అడ్డగిట్టలేదు అంతకుముందు పట్టణంలో పెద్ద ఊరేగింపు జరిగింది (వి)

పురాణ ప్రబోధ పరీక్షల్లో 7151మంది ఉత్తీర్ణత

తిరుపతి, జులై 6 (నవవార్త) టి టి డి వారి ఆధ్వర్యంలో ధర్మప్రచార పరిషత్ నిర్వహించిన ఎదవ పురాణ ప్రబోధ పరీక్షలలో రాష్ట్రంలోని 273 ఉన్నత పాఠశాల నుండి 9501 మంది విద్యార్థులు పాల్గొనగా, 7151 మంది ఉత్తీర్ణులైనారని ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి డా ఎ. వెంకటసుబ్బయ్య శ్రీ అన్నమాచార్య కళామందిరంలో జరిగిన సభలో వెల్లడించారు ఈ సభకు అధ్యక్షత వహించిన ఇఒ శ్రీ ఎం ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది పరీక్షలు ఆలస్యంగా జరిగాయని, అయినప్పటికీ పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనడంవల్ల ఆయన తన హర్షం వ్యక్తం చేసారు

ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవాదాయ శాఖా మంత్రి, పరీక్షల్లో ప్రథమ స్థానం పొందిన అనంతపురం జిల్లా ఎపి సెకెండ్రియల్ పాఠశాలకు చెందిన ఎ నాగరాజుకు బహుమతి ప్రదానం చేశారు అదే విధంగా రెండవ ర్యాంకు పొందిన డి రామకృష్ణ, మూడవ ర్యాంకు పొందిన సయ్యద్ ఇస్పాకర్ అలీ మంత్రి నుండి బహుమతులను పొందారు. వీరందరికీ 100 గ్రాములు, 75 గ్రాములు, 50 గ్రాముల వెండి డాలర్లను బహూకరించారు.

సభకు శ్రీ చెన్నకేశవులు వందన సమర్పణ చేశారు

గోధుమ మద్దతుధర రు. 15లు హెచ్చింపు

న్యూఢిల్లీ, జులై 6 : 1990-91 రబీ మార్కెటింగ్ సీజనుకు గోధుమ మద్దతు ధరను ప్రభుత్వం క్వింటాల్‌కు 15 రూపాయలు పెంచింది. పెంచిన మద్దతు ధర ప్రకారం క్వింటాల్ గోధుమ ధర 215 రూపాయలు.

గత ఏప్రిల్ 1 నుండి ఈ మద్దతుధర అమల్లోకి వస్తుందని గురువారం నాడు విడుదలైన ఒక అధికార ప్రకటన తెలియజేసింది

ఏప్రిల్ 20న పార్లమెంట్‌లో గోధుమ సేకరణ ధరను ప్రకటించిన తరువాత పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు యిప్పటికే దాదాపు 457000 టన్నుల గోధుమను సేకరణ సంస్థలకు విక్రయించారనీ, అందువల్ల క్వింటాల్‌కు రు 15ల తేడాను ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుందని, ప్రభుత్వ ఖజానాకు దీనివలన 6 85 కోట్ల రూపాయల భారం పడుతుందని ఆ ప్రకటన తెలియజేసింది.

నక్సలైట్లచే కిడ్నాప్



కరీంనగర్, జులై 6 (నవవార్త): కరీంనగర్ జిల్లా మంథని నమీపంలో ఆ రెండ గ్రామం వద్ద ముగ్గురు ఇంజనీరులను, ఒక సింగిల్ విండో అధ్యక్షుడిని నక్సలైట్లు గురువారంనాడు కిడ్నాప్ చేశారు. కంట్రాక్టర్ శ్రీ భాస్కరరెడ్డి పనిమీద వారు అక్కడికి వెళ్ళినప్పుడు ఈ కిడ్నాప్ జరిగింది.

అసిస్టెంట్ ఇంజనీర్‌లు శ్రీ ఇ. ప్రసాదరావు, శ్రీ విజయారావు, శ్రీ ప్రభాకరరావులు, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు కిడ్నాప్‌కు గురయ్యారు. నక్సలైట్లు కంట్రాక్టర్ శ్రీ భాస్కరరెడ్డి చేత ఒక లేఖ వ్రాయించారు. అరెస్టుచేసిన రాడికల్ యూత్‌లీగ్ కార్యదర్శిని కోర్టులో హాజరుపరచాలని, నక్సలయిట్ గాలింపు చర్యల పేరుతో పోలీసులు జరుపుతున్న హింసాకాండను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. తమను గాలించడానికి ఎటువంటి ప్రయత్నం చేసినా, వీరందరికీ మల్ పారరావుకు పట్టిన గతే పడుతుందని వారు హెచ్చరించారు.

ఈ కిడ్నాప్‌కు పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందిన రామన్న దళం పాల్పడినట్లు తెలుస్తోంది.

'ఉమ్మడిభాష అవసరం'

కొయంబత్తూరు, జులై 6 : 42 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా దేశంలో ఉమ్మడి భాష లేక పోవడం వల్ల కోట్లాది భారతీయులు పరస్పరం అభిప్రాయాలను వెల్లడించుకోలేకపోతున్నారని ఉప ప్రధాన మంత్రి శ్రీ దేవీలాల్ విచారం వ్యక్తం చేశారు.

శ్రీ దేవీలాల్ గురువారం నాడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం లభించినప్పటి నుండి అధికారంలో వున్న పట్టణాలలోని విద్యావంతులు ఆంగ్లభాషను ప్రోత్సహిస్తూ వచ్చారనీ, భారతీయ భాషల అభివృద్ధిగానీ, ఉమ్మడి భాషాభివృద్ధిగానీ సాధ్యపడలేదని పేర్కొన్నారు.

గ్రామ ప్రాంతాలలోని కోట్లాది ప్రజలు ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకోడానికి వీలుగా ఉమ్మడి భాషాభివృద్ధికి ఇప్పుడైనా చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని శ్రీ దేవీలాల్ అన్నారు.

పట్టణాలలోని విద్యావంతులు దేశం లోని ఇతర పట్టణ ప్రజలతో మాట్లాడగలుగుతున్నారనీ, ఉమ్మడి భాష లేనందునే గ్రామీణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు

చైనాకమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 469లక్షలు

హాంగ్‌కాంగ్, జులై 6 : యూరప్‌లోని కమ్యూనిస్టుపార్టీలు తమ ఉనికినే కోల్పోవడానికి, సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఆ పార్టీని రద్దుచేసుకోవడానికి ప్రయత్నిస్తున్న ఈ తరుణంలో చైనా కమ్యూనిస్టుపార్టీలో తన 69వ ఆవిర్భావ దినోత్సవాలనాటికి 4కోట్ల 90లక్షల మంది సభ్యులు వున్నారు.

తమిళనాడు తీరం ప్రశాంతం

మద్రాసు, జులై 6 : తమిళనాడు తీరం ప్రశాంతంగా ఉన్నదని, తమిళనాడు, శ్రీలంక తీరాల మధ్య శ్రీలంక తీవ్రవాదుల రవాణా లేదని నేడిక్కడ అధికార ప్రతినిధి చెప్పారు. తంజావూర్ తీరంలో ఎ.కె-47 తుపాకులు ధరించిన 200 మంది సాయుధ పోలీసులను మోహరించినట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

అగ్నేయ రైల్వే టెండర్లు

వాల్తేరు డివిజనులోని కె కె లైనుపై యీ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు అనుభవంగల కంట్రాక్టర్లనుండ వేర్వేరు సీల్డు టెండర్లు (Tender Notice No 5/90/KK-II/Wat/Engg) కోరబడుచున్నవి.

(1) కె.కె.లైనుపై (Jyp-DIR మధ్య) కి.మీ 237/0 నుండి 237/14 వరకు 1150 మీటర్ల పొడవు 45 సెం.మీ. మందము ఇనుక నింపి సాయిల్ ట్రీట్‌మెంటు చేయుట

(2) కె కె లైనుపై (JDB-TPQ మధ్య) కి.మీ. 306/0 నుండి 308/5 వరకు 2300 మీటర్లు పొడవు 45 సెం మీ మందం ఇనుక నింపి సాయిల్ ట్రీట్‌మెంటు చేయుట

టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము ఐటంనెం (1) నుండి (2)లకు క్రమముగా రు 8000/- మరియు రు. 12800/-లు సుమారు పనివిలువ ఐటం నెం (1) నుండి (2)లకు క్రమముగా రు 320000/- మరియు రు 640000/-లు

టెండర్లు తేదీ 20-7-90 సా 15-00 గంటల వరకు స్వీకరించి, అదే రోజు సా 15-30 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును

టెండరు ఫారములు (యితరులకు మార్చుకొనరాదు) వివరములను సెట్టు 1కి 50 /-రూ డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, ఆగ్నేయ రైల్వే, వాల్తేరు వారికిగాని లేదా (విశాఖపట్నం) స్టేషన్ మినహా వాల్తేరు డివిజనులోని ఏ స్టేషను మాస్టరుకైననూ చెల్లించి, నదరు రశీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదారుని కార్యాలయము నుండి ఫారములు పొందవచ్చును

టెండరు ఫారములు టెండరు తెరచు తేదికి ముందు రోజు అనగా 19-7-1990 సా 17-00 గంటల వరకు జారీచేయబడును

డివిజనల్ రైల్వే మేనేజర్,
(ఇంజనీరింగ్), వాల్తేరు.
Engg-188/dt.28-6-90

10న నెల్లూరుజిల్లా బి.జె.పి. సమావేశం

నెల్లూరు, జులై 6 (నవవార్త) భారతీయ జనతాపార్టీ నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 10వ తేదీ జరుగుతుందని పార్టీ జిల్లా కార్యవర్గం ఒక ప్రకటనలో తెలిపింది ముఖ్య అతిథిగా ఈ సమావేశానికి బి జె పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పి చేలుగోపాల్ రెడ్డి హాజరవుతారు ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆఫీస్ బేరర్లు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బి జె పి యువ అధ్యక్ష కార్యదర్శులు హాజరుకావాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

రహదారిలేని 'అనాసాగరం'

సెలకొండపల్లి, జులై 6 [నవవార్త] గత 45 సంవత్సరాలుగా అనాసాగరం గ్రామానికి రహదారి సౌకర్యం లేదు అయితే ఇటీవల ఆ గ్రామస్థులందరూ కలిసి తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించుకోవాలనుకున్నారు కాని ముజ్జుగూడెం గ్రామస్థుల నుండి వీరు వ్యతిరేకతను ఎదుర్కోవలసి వచ్చింది వీరు పోసుకున్న రోడ్డును ముజ్జుగూడెం గ్రామస్థులు తొలగించడానికి యత్నించగా అనాసాగరం వారు అడ్డుతగిలారు దీంతో ముజ్జుగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు

అనంతరం ఎస్ ఐతో సహా అందరూ ఎం ఆర్ ఓ కార్యాలయానికి వెళ్ళి పహాణీలను తనిఖీ చేయగా, 1920 నాటి పహాణీలో ఈ రోడ్డు వేసిన స్థలం బండ్లబాట అని వ్రాసి ఉంది

అయితే ఈ రహదారి గురించి కథ కొంత ఉంది అనాసాగరం గ్రామానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి రహదారి సౌకర్యం లేకపోవటం వల్ల సేలకొండపల్లికి చెందిన కొందరు రైతులు తమ పొలాల గుండా రహదారికై కొంత స్థలాన్ని ఇవ్వటం జరిగింది అయితే ఇంకా 50 గజాల దూరం ఉన్న స్థలం ఇస్తే గ్రామానికి రహదారి ఏర్పడుతుందనగా, ఆ స్థలం యజమాని తన స్థలం ఇవ్వటానికి అంగీకరించటంలేదని, అయితే పాక్టారుకు రు 1 లక్ష 30 వేలు ఖరీదు కట్టి ఎంత స్థలం కావాలన్నా ఇస్తామని అంటున్నారని గ్రామస్థులు తెలిపారు ఈ వ్యక్తి ముజ్జుగూడెం గ్రామస్థుడు అలాంటేలు కట్టి అతనికిస్తే సేలకొండపల్లి నుండి ఇచ్చిన రైతులకందరికీ సైకం ఇవ్వవలసివస్తుందని, తక్షణమే ప్రభుత్వం కల్పించుకొని తమకు రహదారి సౌకర్యం కల్పించాలని సర్పంచ్, ఉపసర్పంచ్‌లు శ్రీ ఎం వి కిషన్‌రావు, గుడవర్తి కిషన్‌రావు, మాజీ ఉపసర్పంచ్ వెళ్ళచెరువు వెంకటేశ్వర్లు, సహకార సంఘం డైరెక్టర్ శ్రీ కోటి హనుమంతరావు, డి వై ఎఫ్ ఐ అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

రాష్ట్ర కాంగ్రెస్ ప్రతిష్ఠను కాపాడండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6 ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ (ఐ) పార్టీ ప్రతిష్ఠను దిగజార్చేవిధంగా ఎవరూ వ్యవహరించకుండా చూడవలసిందిగా తాను అఖిల భారత కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీని కోరానని అఖిలభారత యువజన

'ఎనిమిదో ఆఫ్ టిప్పు సుల్తాన్'

రవభాగం శనివారంరాత్రి గం. 9.50వి.లకు

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దురాక్రమణకారానికి, వారి సేవల అరాచకత్వాల పరంపరలో భాగంగా బ్రిటిష్ సైన్యం భారతీయుల మధ్య చిచ్చురగిల్చింది. నిజాయితీ పాలించే రాజనీతిలో భాగంగా మతవైషమ్యాలు రగిలించి తద్వారా తమ స్వార్థాన్ని పదిలపరుచుకునే ప్రయత్నాలు చేశారు బ్రిటిష్ ముష్కరులు. మైసూర్ రాజ్యాన్ని పై పు సాగుతున్న బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరిస్తాడు టిప్పు.

టిప్పు తండ్రి హైదరాలీ గొప్ప యోధుడు. స్నేహితుడు పూర్ణయ్య రాజనీతిజ్ఞతతో అంచెలంచలుగా ఎదుగుతుంటాడు హైదరాలీ. తన తండ్రిని వంచించినవారిపై పగతీర్చుకునే ఆలోచనను మరిచిపోరు హైదర్, వారసుడైన టిప్పు, తల్లి మజీదాబేగం కోరికను కాదనలేక షాబాత్‌ఖాన్ స్నేహితురాలు

సర్వ విద్యాపారంగతుడవుతున్న బాలటిప్పు

పక్రున్నీసాను వివాహమాడతాడు. నమ్మకద్రోహి గంగారాం కుట్రను బహిర్గతపరచి నంజరాజు ప్రాణాలను, మీర్‌సాహెబ్ అలసత్వాన్ని ఎదిరించి సైనికుల ఆత్మస్థయిర్యాన్ని కాపాడుతాడు హైదరాలీ. అశ్వదళాధిపతిగా మీర్ స్థానంలో నియుక్తుడవుతాడు.

ఈ వారం కథ: హైదర్ టిప్పు మస్తాన్ బీబియా కృపవల్ల పక్రున్నీసాకు జన్మించిన మగబిడ్డకు 'టిప్పు సుల్తాన్' అని నామకరణం చేస్తారు. రెండు మతాలను సమాన దృష్టితో చూసే హైదరాలీ తన బిడ్డకు ఇస్లాంతోపాటు, హిందూ ధర్మం కూడా నేర్పించాలని తన భార్య పక్రున్నీసాతో చర్చిస్తాడు. హిందూ, ఇస్లాం మత ధర్మాలు తెలియటం వల్ల ప్రజలెల్లరిపట్ల అనగాహన అన్ని మతాల వారితో వ్యవహరించే విధానం అబ్బుతాయని వారిస్తాడు హైదరాలీ. టిప్పు దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతుంటాడు. అతడి చిట్టి నడకలు ఆ దంపతులనెంతో ఆనందపరుస్తుంటాయి. టిప్పుకు మూడు సంవత్సరాలు నిండాయి. ముందుగా భార్యతో చర్చించిన ప్రకారం రెండు మతధర్మాలను బోధించడానికి గురువులను నియమిస్తాడు హైదర్. ఇస్లాం మత ధర్మం నేర్పేటందుకు గురువుగా మౌలానా అబ్దుల్లా, హిందూ మత ధర్మం నేర్పడానికి గోవర్ధన పండితుడు నియమితులవుతారు. ఈ యిద్దరు గురువుల పర్యవేక్షణలో టిప్పుకు ప్రాథమిక విద్యాభ్యాసం ప్రారంభమవుతుంది. మతధర్మాల అభ్యాసాలలో భాగంగా- గుర్రపుస్వారీ శిక్షణ కూడా ప్రారంభమవుతుంది. ఇదే దశలో ఆయుధాలు ఉపయోగించే పద్ధతి, వాటిలోని మెలుకువలను, శత్రు వ్యూహం నుండి తప్పించుకునే విధానాలను కూడా నేర్పుతుంటారు.

టిప్పు ఎనిమిది సంవత్సరాల వాడవుతాడు. టిప్పు తండ్రి హైదరాలీ ప్రాణస్నేహితుడయిన పూర్ణయ్య ఆధ్వర్యంలో యోగశిక్షణ ప్రారంభమవుతుంది. యోగా గురించి పూర్తిగా అకళింపు చేసుకొని స్థాయికి టిప్పు వస్తాడు. హైదరాలీ మిత్రుడు గాజీఖాన్ ఒక రోజు పక్షులను చేటాడుతుంటాడు. మూగ వాళికి ఆనందాన్ని, ప్రకృతికి అందాన్ని యిస్తున్న పక్షులను చేటాడటం చూసి చలించిపోతాడు బాలటిప్పు. తండ్రి స్నేహితుడైన గాజీఖాన్‌ను పక్షులను చేటాడవద్దని వారిస్తాడు టిప్పు. ప్రకృతికి అత్యంత సుందరమైన పక్షిజాతిని చేటాడరాదని, పక్షిజాతి చేని ప్రకృతి లోనభాగమైనదిగా వుంటుందని పక్షుల చేట మానుకొమ్మని గాజీఖాన్‌తో నిర్భయంగా చెప్తాడు టిప్పు. ఆయుధ తర్ఫీదులో భాగంగా టిప్పు ఖడ్గ విన్యాసాన్ని చూసి సంభ్రమంచెందుతాడు గాజీఖాన్. టిప్పు ఖడ్గ చాలనంలోని ఒడుపు చేగాన్ని గమనించిన గాజీఖాన్ 'టిప్పు' తండ్రిని మించిన తనయుడవుతాడని అనుకుంటాడు.

'హిమజ్వాల'

బల్దియాబండారం బయటపెట్టండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6

హైదరాబాద్ నగర కార్పొరేషన్ పాల్పడిన అవకతవకలు కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగంపై సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి చేత విచారణ జరిపించి మునిసిపల్ చట్టం నిబంధనలకారం బాధ్యులైనవారిపై చర్య తీసుకోవాలని జంట నగరాలకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యులు డిమాండ్ చేశారు.

ముషీరాబాద్ నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ ఎం. కోదండరెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ ఈ రోజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నగర మునిసిపల్ కార్పొరేషన్ ఏ విధమైన పనులు చేపట్టకుండా స్థాయిత ఏర్పరిచిందని ఎం.పి.హెచ్. పాలన స్థంభించిందని ఆరోపించారు.

మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన స్టోర్సులోగల 2 కోట్ల రూపాయల విలువగల సిమెంటు, తారు (డాంబరు) తదితర సామాగ్రి ఎక్కడకు పోయిందో ఏమైందో తెలియడం లేదని, ఇది కాకుండా 5 వేల సిమెంట్, డాంబరును కోమాలోలుచేసి వాటిని ఎక్కడ వినియోగించిరి లెక్కలు మాపలేదని సామాగ్రి ఎం.పి.హెచ్. స్టోర్సుకు చేరలేదని వారు ఆరోపించారు.

మునిసిపల్ కార్పొరేషన్ రవాణా విభాగంలో పెద్ద గల్లంతు జరుగుతున్నదని ఈ విభాగంలో అవకతవకల విషయంలో విభాగాధిపతి ఎం.పి.హెచ్. తొక్కి పెట్టిందని మునిసిపల్ కార్పొరేషన్ వాహనాలు వినియోగిస్తున్న పెట్రోలు, డీజిల్ నందుల్లోకి వెళ్ళి కాళీ చేస్తున్నదని వారు తెలిపారు.

మునిసిపల్ కార్పొరేషన్ పర్యవేక్షణ మానేశం 12 కోట్ల రూపాయల మేరకు పనులను ఆమోదిస్తే స్థాయిసంఘం 25 కోట్ల రూపాయల మేరకు పనులను ఆమోదించి కంట్రాక్టర్లకు కేటాయించారని ఏ ఆదాయం చూపుకుని 25 కోట్ల రూపాయల పనులను స్థాయి సంఘం ఆమోదించిందని వారు ప్రశ్నించారు.

నిధులను దృష్టిలో పెట్టుకోకుండా స్థాయిసంఘం తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని వారు తెలిపారు

నగర మునిసిపల్ కార్పొరేషన్‌కు విడుదికి రు 32 కోట్ల వరకు ఆదాయం వస్తున్నదని, వివిధ పన్నులరూపంలో ఆదాయపన్నులు చేకూరుతున్నాయని, ఇది కాకుండా అదనంగా ప్రభుత్వం కుతీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు ఎన్నో కోట్ల రూపాయలను కేటాయించిందని, ఇంత ఆదాయం వున్నప్పటికీ ఎం.పి.హెచ్ స్టోర్సు మంజూ ఇంత పెద్దఎత్తున్న లెక్కలులేకుండా కోట్ల రూపాయల విలువగల సామాగ్రిని, చివరకు పెట్రోలు, డీజిల్‌ను అమ్ముకొనే స్థితికి కార్పొరేషన్ దిగజారిందని వారు అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం ఒడిసా ప్రధాన కేంద్ర మురికివాడల అభివృద్ధికి 35 కోట్ల రూపాయల నిధులను ఇస్తే వాటి వినియోగాన్ని వక్రమంగా వినియోగించకుండా నిబంధనలకు వ్యతిరేకంగా దుర్వినియోగం చేశారని, అర్బన్ కమ్యూనిటీ పథకం కింద పాఠశాలలకు నిధులను సమకూర్చుతూంటే వాటినికూడా సక్రమంగా వినియోగించడంలేదని వారు ఆరోపించారు.

మునిసిపల్ కార్పొరేషన్ 7వ వర్క్‌ల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వున్నాడని, మిగిలిన వర్క్‌ల్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గాని, సూపరింటెండింగ్ ఇంజనీరింగ్‌గాని లేరని వారు తెలిపారు. కైరతాబాద్‌లో 3 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో ఓవర్‌బ్రిడ్జి నిర్మించి అప్రోచ్‌రోడ్డును నిర్మించలేదని, జంటనగరాలలో పలుప్రాంతాలలో డ్రైనేజీపై మూతలులేవని వారు తెలిపారు.

కొవ్వూరు మండలం ధర్మవరంలో రక్షితనీటి పథకాన్ని ప్రారంభిస్తున్న దేవాదాయమంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి

నిబంధనలు లేకుండా 'నాబార్డు' పంట ఋణాలు

విజయవాడ, జూలై 6 : కనీసం వలలై శాతం ఋణాలు వసూళ్ళు వుంటేనే తిరిగి ఋణాలు మంజూరు చేయాలన్న నిబంధనలను సడలించి, తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో పంట ఋణాలను రైతులకు తిరిగి ఇవ్వడానికి నిశ్చయించినట్లు 'నాబార్డు' డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ బసు చెప్పారు.

నిల్చి వున్న పైరు పడిపోయి పంటనష్టపోయిన సమయంలో అధికారులు ఇచ్చిన అన్నారాలు సర్టిఫికెట్లు ఆధారంగా పైరునష్టం అంచనావేసి, ఋణం ఇచ్చేవారు. అయితే ఇప్పుడు కుప్పలలో వున్న ధాన్యం, పనలపై వున్న ధాన్యం తుపాన్ దెబ్బతినడంతో గ్రామ ప్రాతిపదికగా జిల్లా కలెక్టరు ఇచ్చే సర్టిఫికెట్ అసరంచి రైతులు లోగడ ఇచ్చిన ఋణాల కాలపరిమితి పొడిగించి తిరిగి వారికి పంట ఋణాలు ఇవ్వడం జరుగుతుంది.

రాష్ట్రంలో గత ఏడాది ఖరీఫ్ (మొదటి) పంటకు 300 కోట్ల రూపాయలు నాబార్డు ఇచ్చింది. ఈ ఏడాది కూడా అదే విధంగా ఇవ్వడం జరుగుతున్నదన్నారు.

జిల్లాలో జరిగిన తుపాన్ నష్టాన్ని నెష్టాటువారీగా అంచనా చేయాలని అధికారులకు శ్రీ బసు సూచించారు.

రైతులకు బ్యాంకులు ఇచ్చిన పంట ఋణాలను కాలపరిమితి పొడిగించాలని సూచించినట్లు చెప్పారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో జరిగిన విలేకరుల సమావేశాలలో శ్రీ బసుతోపాటు, ఆంధ్రా బ్యాంక్ ప్రాంతపు మేనేజరు శ్రీ రామిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీ జూపల్లి, బ్యాంక్ జనరల్ మేనేజరు శ్రీ పి. రమణారావు పాల్గొన్నారు.(ప)

కొవ్వూరు మున్సిపాలిటీలో ప్రగతి పనులు

కొవ్వూరు, జులై 6 :(నవవార్త)

కొవ్వూరు పురపాలకసంఘ సమావేశంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఒక లక్షా 95 వేల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టటానికి తీర్మానించారు. ఈ మొత్తం మురుగు కాలువలు ఎత్తు చేయటానికి, కల్వర్టులు నిర్మించటానికి, ఖర్చు చేస్తారు.

కొవ్వూరు పురపాలకసంఘ పరిధిలోని అయిదు చెరువులను తీజరిచ్చే విషయంలో వాడబలిజి ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ మరియు లక్కా కాందిశీకుల మత్స్యకారుల సంఘంలు దరఖాస్తును చేసినందు వలన, ఆ చెరువులు తీజరిచ్చే విషయాన్ని డైరెక్టరు, మత్స్యశాఖ హైదరాబాద్‌కు వివరణ కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

ఈ సమావేశానికి వైస్‌చైర్మన్ శ్రీ కోడూరి శివరామకృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించారు.

మెజీషియన్లసమావేశం

పీపుల్స్ మేజిక్ సర్కిల్ రజతోత్సవాల దాని ఆధ్వర్యంలో కొవ్వూరులో మెజీషియన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సర్కిల్ అధ్యక్షులు శ్రీ బోస్ ముఖ్య అతిథిగా విచ్చేసారు.

యిటీవల రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ పి.వి. మనోహర్ మేజిక్ ప్రదర్శనను నిర్వహిస్తూ ఎవ్వరైనా మేజిక్ నేర్చుకోవాలని ఉత్సాహంగా వుంటే తాము ఉచితంగా నేర్పుతానని తెల్పారు. మాజిక్‌ను ప్రజలవద్దకు తీసుకొని వెళ్లడమే మేజిక్ సర్కిల్ ముఖ్య ఉద్దేశ్యమని శ్రీ మనోహర్ చెప్పారు.

పీపుల్ మేజిక్ సర్కిల్ తరపున శ్రీ పి.వి. సురేంద్రకు, శ్రీ పి. వి. మనోహర్‌కు మెమెంటోలను అందజేశారు. సుమారు 15 మంది ఈ సదస్సుకు హాజరయ్యారు.

మెజీషియన్ శ్రీ కె. యన్. మూర్తి వందనసమర్పణ చేసారు.

భారత్-అమెరికాలమధ్య విస్తరించనున్న వర్తకం

వాంషింగ్టన్, జులై 6: భారత్-అమెరికా దేశాలమధ్య గత ఏడాది జరిగిన 60లక్షల డాలర్ల వర్తకం ఈ ఏడాది కుదికొంత పెరగగల అవకాశాలు ఉన్నాయని ఆ దేశాలు గుర్తించాయి.

అమెరికా వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ రాబర్ట్ మొస్బాచర్‌తో గురువారం సాయంత్రం ఇక్కడ జరిగిన 45 నిమిషాల సౌహార్దాత్మకమైన సమావేశంలో తాము వర్తకం చేయతలపెట్టిన వస్తువుల జాబితాను ఇవ్వడానికి భారత రాయబారి శ్రీ అలీద్ హస్సేన్ అంగీకరించాడు. అమెరికా కూడా తాము చేయతలపెట్టిన వర్తక వివరాలను తెలియజేసింది.

ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఎవరి సొంతం?

రోమ్, జూలై 6: ప్రపంచకప్ ఫుట్‌బాల్ పోటీలలో అర్జెంటీనా, పశ్చిమజర్మనీ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్న సంగతి పాఠకులకు విదితమే. 1986 ప్రపంచకప్ ఫైనల్స్ అనంతరం ఆ రెండు జట్లు యింతవరకు రెండుపర్యాయాలు తలపడగా యిరుజట్లు ఒక్కొక్క పర్యాయం గెలుపొందాయి. 1986 డిసెంబర్‌లో బ్యూనస్ ఎయిర్స్‌లో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో అర్జెంటీనా 1-0 స్కోరుతో పశ్చిమజర్మనీని ఓడించగా, 1988 ఏప్రిల్‌లో బెర్లిన్‌లో జరిగిన మ్యాచ్‌లో పశ్చిమజర్మనీ 1-0 తేడాతో గెలుపొందింది.

అర్జెంటీనా, పశ్చిమజర్మనీ జట్లు యింతవరకు మొత్తం 11 పర్యాయాలు తలపడగా అర్జెంటీనా 5సార్లు, పశ్చిమ జర్మనీ 4సార్లు గెలుపొందాయి. రెండు పర్యాయాలు 'డ్రా'గా ముగిశాయి.

1986 ఫైనల్స్‌లో అర్జెంటీనా జట్టులో ఆడిన ఆస్కార్‌రుగ్గెరి, జార్జి బుర్రుఘగ, డీగో మారడోనాలు తిరిగి ఆదివారంనాటి ఫైనల్స్‌లోకూడా ఆడుతున్నారు. అదేవిధంగా పశ్చిమజర్మనీ జట్టులోని నలుగురు క్రీడాకారులు రాయన్ డెర్తోల్జ్, లండర్స్‌బ్రయ్హ్, లూథర్ మాథ్యూస్, రూడీవాలర్‌లు 1986 ఫైనల్స్‌లోకూడా తమ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు.

1978 ఫైనల్స్‌లో ఉత్కంఠతేలో పరాభవాన్ని చవిచూసిన అర్జెంటీనా 1986 ఫైనల్స్‌లో పశ్చిమజర్మనీని చిత్తు చేసి ప్రపంచకప్పును చేజిక్కించుకొంది.

పశ్చిమజర్మనీ ఫైనల్స్ వరకు రాగలగటం ఐదు సార్లు అయినప్పటికీ, 1954లో హంగరీపై, 1974లో నెదర్లాండ్స్‌ను ఓడించి పశ్చిమజర్మనీ ప్రపంచకప్‌ను గెలుచుకుంది. 1966లో ఇంగ్లాండ్ చేతిలోనూ, 1982లో ఇటలీ చేతిలోను, 1986లో అర్జెంటీనా చేతిలోను ఓటమిపాలయ్యింది.

1990 ప్రపంచకప్‌లో అర్జెంటీనా తొలిరౌండ్‌లో గ్రూప్-బిలో కామెరూన్,

మాథ్యూస్

రష్యా, రుమేనియా జట్లతో తలపడి మూడు పాయింట్లు పొందింది రెండవ రౌండ్‌లో ప్రవేశించింది. జూన్ 24న ట్యూరిన్‌లో జరిగిన కీలకమైన రెండవ రౌండ్‌లో 1-0 స్కోరుతో అనూహ్యంగా బ్రెజిల్‌ను చిత్తుచేసి క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సంపాదించింది. జూన్ 30న ఫ్లోరెన్స్‌లో జరిగిన క్వార్టర్‌ఫైనల్స్‌లో పెనాల్టీ షూటవుట్‌లో 3-2 తేడాతో యుగోస్లావియాను ఓడించి సెమీస్‌కు చేరుకుంది. జూలై 3న నేపుల్స్‌లో జరిగిన సెమీస్‌లో పెనాల్టీ షూటవుట్ ద్వారా 4-3 స్కోరుతో ఇటలీని నాటకీయంగా ఓడించి అనూహ్యంగా ఫైనల్స్‌కు అర్హత సంపాదించింది.

ఈ టోర్నీలో యింతవరకు పశ్చిమ జర్మనీకి అపజయం ఎదురుకాలేదు. పశ్చిమజర్మనీ జట్టు తొలిరౌండ్‌లో గ్రూప్-డిలో యుగోస్లావియా, యు.ఎ.ఇ, కొలంబియా జట్లతో తలపడి 5 పాయింట్లతో రెండవరౌండ్‌కు చేరుకుంది. జూన్ 24న మిలన్‌లో జరిగిన రెండవరౌండ్‌లో నెదర్లాండ్స్‌ను 2-1 స్కోరుతో ఓడించి క్వార్టర్‌ఫైనల్స్‌లో ప్రవేశించింది. జూలై 1న మిలన్‌లో జరిగిన క్వార్టర్‌ఫైనల్స్‌లో 1-0 తేడాతో చెకోస్లొవాకియాను, జూలై 4న ట్యూరిన్‌లో



మారడోనా

జరిగిన సెమీస్‌లో పెనాల్టీ షూటవుట్‌లో 4-3 తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్స్‌కు చేరుకొంది.

ప్రపంచకప్ పోటీలలో ఈ రెండు జట్లు చూపిన ప్రతిభ ఈ క్రిందినిదంగా వుంది.

	అర్జెంటీనా	పశ్చిమ జర్మనీ
1930	రన్నర్స్	పాల్గొనలేదు
1934	తొలిరౌండ్	మూడోస్థానం
1938	పాల్గొనలేదు	తొలిరౌండ్
1950	పాల్గొనలేదు	పాల్గొనలేదు
1954	క్వార్టర్‌ఫైనలిస్టు	విజేత
1958	తొలిరౌండ్	నాలుగవస్థానం
1962	తొలిరౌండ్	క్వార్టర్‌ఫైనల్స్
1966	క్వార్టర్‌ఫైనల్స్	రన్నర్స్
1970	క్వార్టర్‌ఫైనలిస్టు	మూడోస్థానం
1974	రెండోరౌండ్	విజేత
1978	విజేత	రన్నర్స్
1982	రెండవరౌండ్	రన్నర్స్
1986	విజేత	రన్నర్స్

స్నీడన్ రిటైర్మెంట్

బర్మింగ్‌హామ్, జులై 6: బంతి ధ్రాతియ క్రికెట్ పోటీల నుండి వైదొలగుతున్నట్లు న్యూజిలాండ్ మీడియమ్ పేస్ బౌలర్ స్నీడన్ గురువారం ప్రకటించారు. స్నీడన్ వయసు 31 సంవత్సరాలు.

1980లో తొలి పర్యాయం టెస్ట్ పోటీల్లో పాల్గొన్న స్నీడన్ మొత్తం 25 టెస్టుల్లో ఆడాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ స్నీడన్ కెరీర్‌లో చివరి టెస్ట్ అవుతుంది. స్నీడన్ కెరీర్ అనేక ఒడుదుడుకులకు లోనయ్యింది. న్యూజిలాండ్ జట్టులో తన స్థానాన్ని పదిలపరుచుకునేందుకు స్నీడన్ కష్టపడవలసి వచ్చింది. ఎట్టకేలకు మూడు సంవత్సరాల నుండి న్యూజిలాండ్ జట్టులో రెగ్యులర్‌గా ఆడుతున్నారు. స్నీడన్ టెస్ట్ క్రికెట్‌లో ఇంత వరకు 54 వికెట్లు పడగొట్టాడు. అక్లాండ్‌లో న్యాయవాది వృత్తిని కొనసాగించాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువ కాలం గడపాలని భావించి రిటైర్మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు స్నీడన్ విలేకరులకు తెలిపారు. ఉన్న స్థితిలో ఉండి నాకే విశ్రాంతినివ్వాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్నీడన్ వివరించాడు. ఆయిర్ బడుంకరుడు సర్ రిచర్డ్ హాడ్లీ, స్నీడన్‌లు రిటైర్మెంట్ నిర్ణయం తీసుకోవటంతో న్యూజిలాండ్ బౌలింగ్ బలహీనపడుతుందని చెప్పక తప్పదు.

ఆదిలాబాద్ నుగుంటూరుగామార్చవచ్చు

ఆదిలాబాద్ నియోజకవర్గంలో 40 వేల ఎకరాలను పారుచేసే దిగువ పెన్‌గంగ ప్రాజెక్టుకు మోక్షమెప్పుడు కలగుతుందని ఆ నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ సి.రామచంద్రారెడ్డి ప్రభుత్వ పాలకులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం గురించి మహారాష్ట్ర ప్రభుత్వంతో శ్రీ జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉండగా 1976లో ఒప్పందం కుదిరిందని, అయితే ఈనాటికీ అది నెరవేరలేదని ఒక ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టువల్ల లభించే 11 టి.ఎం.సి.ల నీటితో మహారాష్ట్రలో రెండువేల ఇక్షల ఎకరాలు, మన రాష్ట్రంలో 40 వేల ఎకరాలు పారుకు ఉద్దేశించారని తెలిపారు. మొత్తం వ్యయంలో 25 శాతం మాత్రమే రాష్ట్రం భరించాలని ప్రధానకార్యదర్శికూడా పూర్తయిందని చెప్పారు. అయితే ఈ ప్రాజెక్టు చేపట్టకపోవడంవల్ల పెన్‌గంగ పేరు ప్రాణహిత, పెన్‌గంగ ఉపనదులతో కలిసి ఆదిలాబాద్ జిల్లాకు దిగువన గోదావరిలో కలుస్తున్నదని తెలిపారు

జల వనరులను వినియోగించుకోకపోవడం ప్రారంభించిన పథకాల అమలును పట్టించుకోకపోవడంవంటి కారణాలవల్ల ఆదిలాబాద్ జిల్లాలో నిరుద్యోగం, పస్తులిడం పెరిగిందని ఇందుకు పాలకులు, అధికారులదే బాధ్యత అని ఆయన విమర్శించారు. జిల్లాలో ఉన్న ఆపార జల సంపద, భవిష్య సంపదలను పూర్తిగా వినియోగించుకుంటే తమ జిల్లా గుంటూరు జిల్లాను మించిన అభివృద్ధిని సాధిస్తుందని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇంచుమించుగా గిరిజనులందరికీ తలా రెండుమంచి బదెకరాల భూమి ఉంటుందని అయితే ఏటి నీటిపారుదల లేకపోవడంవల్ల వర్షాధారపు పంటలతో వారికొచ్చే ఆదాయం అరకొరగా వుంటుందని చెప్పారు. జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన ప్రాణహిత, పెన్‌గంగా, గోదావరి నదుల నీరును వినియోగంలోకి తెస్తే వారి జీవన్మృతిగతులే మారిపోతాయని అన్నారు.

1974నుంచి జిల్లాలో గిరిజన అభివృద్ధి పథకాలు బాగా అమలు జరుగుతున్నాయని అయితే వాటి అమలు ఎలా జరిగిందని ఎవరు సమీక్షించకపోవడంవల్ల ఆశించిన ఫలితాలు రాలేదని అన్నారు.

పెన్‌గంగ ప్రాజక్టుకు మోక్షం?

దవి, అయితే ఈనాటికీ అది నెరవేరలేదని ఒక ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టువల్ల లభించే 11 టి.ఎం.సి.ల నీటితో మహారాష్ట్రలో రెండువేల ఇక్షల ఎకరాలు, మన రాష్ట్రంలో 40 వేల ఎకరాలు పారుకు ఉద్దేశించారని తెలిపారు. మొత్తం వ్యయంలో 25 శాతం మాత్రమే రాష్ట్రం భరించాలని ప్రధానకార్యదర్శికూడా పూర్తయిందని చెప్పారు. జిల్లాలో ఆపారంగా ఉన్న సున్నపురాతి నిక్షేపాలు ఉన్నాయని, శ్రీ ఎన్.టి.రామారావు హయాంలో బిర్లాలకు వందకోట్ల రూపాయల పెట్టుబడితో సిమెంట్ కర్మాగారం పెట్టిందుకు లైసెన్స్‌కూడా జారీ అయిందని తెలిపారు. అయితే బిర్లాలు దీనిని స్థాపించకుండా ప్రతి సంవత్సరం లైసెన్స్ రిన్యువల్ చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ఫ్యాక్టరీ వచ్చేట్లు చేసేందుకు

సిమెంట్ ఫ్యాక్టరీ గతి?

జిల్లాలో పనిచేస్తున్న గిరిజనులందరికీ తలా రెండుమంచి బదెకరాల భూమి ఉంటుందని అయితే ఏటి నీటిపారుదల లేకపోవడంవల్ల వర్షాధారపు పంటలతో వారికొచ్చే ఆదాయం అరకొరగా వుంటుందని చెప్పారు. జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన ప్రాణహిత, పెన్‌గంగా, గోదావరి నదుల నీరును వినియోగంలోకి తెస్తే వారి జీవన్మృతిగతులే మారిపోతాయని చెప్పారు. అయితే ఈ ప్రాజెక్టు చేపట్టకపోవడంవల్ల పెన్‌గంగ పేరు ప్రాణహిత, పెన్‌గంగ ఉపనదులతో కలిసి ఆదిలాబాద్ జిల్లాకు దిగువన గోదావరిలో కలుస్తున్నదని తెలిపారు

జల వనరులను వినియోగించుకోకపోవడం ప్రారంభించిన పథకాల అమలును పట్టించుకోకపోవడంవంటి కారణాలవల్ల ఆదిలాబాద్ జిల్లాలో నిరుద్యోగం, పస్తులిడం పెరిగిందని ఇందుకు పాలకులు, అధికారులదే బాధ్యత అని ఆయన విమర్శించారు. జిల్లాలో ఉన్న ఆపార జల సంపద, భవిష్య సంపదలను పూర్తిగా వినియోగించుకుంటే తమ జిల్లా గుంటూరు జిల్లాను మించిన అభివృద్ధిని సాధిస్తుందని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో పెట్టే ప్రయత్నం చేయగలరని విమర్శించారు

ఆదిలాబాద్ జిల్లాలో కమ్యూనికేషన్ సదుపాయాలు అధ్వాన్నంగా ఉన్నాయని పర్యాటకులు వస్తే ఆదిలాబాద్ భైజాపూర్, ఆదిలాబాద్-రాజారా రూట్లలో తప్ప మిగితారూట్లలో బస్సులు తిరగవని తెలిపారు రాష్ట్రంలో మిగతా ప్రాంతాలతో బస్సు సంబంధాలు తప్ప రైలుమార్గాల సంబంధాలులేవని, కాని మహారాష్ట్రలోని గడ్చిరోలి, వాణిపూర్, చంద్రాపూర్‌లతో రైలుమార్గాల లింకు ఉన్నదని అన్నారు. నిజాం హయాంలో నిర్మించిన రోడ్లు పాడై పోకపోయి వుంటే ఆదిలాబాద్-రాజారా రూట్లలో బస్సులు తిరగవని తెలిపారు. అయితే ఇప్పటికీ ఆదిలాబాద్-రాజారా రూట్లలో బస్సులు ఆదిలాబాద్‌మీదుగా తిప్పమని చెబితే వెట్టించుకోవడంలేదని చెప్పారు

ఆదిలాబాద్ జిల్లానుంచి ఇనిమాల రాయల్టీ, ఇతర పన్నులద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సందర్శించి 120 కోట్ల ఆదాయం లభిస్తున్నదని ఇందులో జిల్లా అభివృద్ధికి ఎంత ఖర్చు చేస్తున్నారో తెలిపేందుకు ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్య ఒక శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి గురించి గత ప్రభుత్వాలు సూచనలు ఇస్తూనే ప్రభుత్వానికేగాక పట్టడం లేదని చెప్పారు ఆర్థిక స్థితిగతుల కారణంగా జిల్లా ప్రజలు వైకల్యపీడితులుగా వుండడమే దీనికి కారణమని ఆయన అన్నారు

విశ్వదర్శన

చార్లెస్ రాకుమారుడు క్రీందటివారంలో పోలో క్రీడానిమిత్తంలో అశ్వారూఢుడై నుంచి పడినప్పుడు కుడిచేయి విరిగింది. లండన్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం దయానా రాకుమారితో కలిసి చార్లెస్ రాకుమారుడు తమ ప్రాసాదానికి బయల్దేరి వెడుతున్నప్పుడు తీసిన ఫొటో ఇది.

స్మగ్లర్లపాలిటి స్వర్గం ఆఫ్ఘనిస్తాన్

మేక్ ది బెస్ట్ ఆఫ్ ఎ బాడ్ బార్గైన్ అని ఆంగ్లంలో ఒక హితోక్తి ఉంది. ఎంతటి గొప్ప కష్టం, నష్టం కలిగినా మానవుడు వాటితో తన సమస్తం వారించుకు పోయాయని కృంగి కృశించి పోకుండా అందులో మంచి ఎవరైనా లాభం పొందే అవకాశం ఉందా అని పరిశీలించాలని ఈ సూక్తి ఉద్బోధిస్తుంది. తెలివితేటలుండాలేగానీ ఇదేమంత కష్టంకాదు. ఎదుటిమనిషి కష్టాలలో ఉంటే ఆ కష్టాలను తనకు అనుకూలంగా మలచుకొని తాను లబ్ధిపొందడం ఒక కళే అని చెప్పాలి. ఇది అందరికీ అబ్బే 'విద్య'కాదు. ఇందుకు ఎంతో నునిశిత మేధాశక్తి, పరిశీలనాజ్ఞానం కావాలి. తెలివితేటలనేవి వుంటే డబ్బు ఆర్జించేందుకు ఆస్తులను సముపార్జించేందుకు మార్గం ఉండకపోదు

ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ఆఫ్ఘనిస్తాన్ అంతర్యుద్ధంతో కొట్టుమిట్టాడుతుండగా ఆ దేశంలో నెలకొన్న పరిస్థితిని తనకు అనుకూలంగా మలచుకొని లబ్ధిపొందాలని ఇతర దేశాలు ప్రయత్నిస్తుండగా ఆ పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకుని కొందరు లబ్ధిపొంది తమ ఆస్తులను విపరీతంగా పెంచుకున్నారట. ఆ దేశంలో నెలకొని ఉన్న పరిస్థితి స్మగ్లర్లపాలిటి వరప్రసాదంగా మారింది.

11 సంవత్సరాల క్రితం ఏదో చిన్న వ్యాపారంతో తన కుటుంబాన్నే పోషించుకోలేక సతమత మవుతున్న సరాజుద్దీన్ ఆర్యాబి పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకొని స్మగ్లింగ్‌చేసి ఇప్పుడు పెద్ద ధనవంతునిగా మారినవైనం తెలియవచ్చింది. 1975లో రవాణా వ్యాపారం నడుపుతున్న మహమ్మద్‌ఫరీఖ్ జీవనం ఎంతో దుర్భరంగా ఉండేది. అతడు ఎంతగా కష్టపడినప్పటికీ అతని కుటుంబ కనీస అవసరాలే తీరేవికావు. కాబూల్ ప్రభుత్వానికి ముస్లిం గెరిల్లాలకు మధ్య 11 సంవత్సరాలపాటు అంతర్యుద్ధం కొనసాగడంతో అతని రొట్టెవిరిగి నేతిలో పడ్డట్లు అయింది. ఈ 11 సంవత్సరాలలో ఫరీఖ్ ఆస్తులను ఎంతగా సంపాదించాడంటే ఇప్పుడు అతడు 250 లారీలకు యజమానట. తన సంపదను వాడుకొనేందుకు ఫరీఖ్ ఇటీవల తన ముందుభాగం పళ్ళను పీకించుకొని ఆ స్థానంలో ఎంచక్కా బంగారుపళ్ళను అమర్చుకున్నాడట.

ఆఫ్ఘనిస్థాన్‌లో నెలకొన్న ఆందోళన, రాజకీయ అనిశ్చిత వాతావరణం వ్యాపారస్తుల పాలిట వరప్రసాదంగా మారింది ఆ దేశం స్మగ్లర్ల స్వర్గంగా మారింది. 50 ఇక్షల మంది ఆఫ్ఘన్ శరణార్థులు పాకిస్థాన్, ఇరాన్, దుబాయ్, పశ్చిమ యూరప్ దేశాలకు తరలి వెళ్లటంలో ఎంతో కష్టం ఎదురైంది. అయితే ఎగుమతి, దిగుమతి దార్లకు ఇది నక్కను తొక్కిన చందంగా పరిణమించింది. మార్క్సిస్టు సిద్ధాంతానికి ఆ దేశంలో ఇటీవల తిలోదకాలు ఇవ్వడంతో వారివని మరింత సులభమయింది.

రాజధాని కాబూల్ వీధులలో ఇప్పుడు ఎక్కడ చూసినా కార్ల మరమ్మత్తు శిండిరీలే దర్శనం ఇస్తాయి. పాకిస్తాన్, భారత దేశాలకు ఎగుమతి చేసేందుకుగాను గుట్టలు గుట్టలుగా లారీలటైర్లు మనకు కనిపిస్తాయి.

స్వర్గంకంటే మేలైనది నా వ్యాపారరంగం అని ఆ దేశ మాజీమంత్రి శ్రీ హెచ్. ఎమ్. భార్తి వ్యాఖ్యానించారంటే ఆ దేశంలో పరిస్థితి ఎల్లావుందో మనకు ఇంతకంటే వివరణ అక్కరలేదు కదా. ఆ దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందకపోయినా ఆ దేశంనుండి పెద్ద ఎత్తున వస్తువులు విదేశాలకు ఎగుమతి అవుతూ ఉంటాయి. స్మగ్లింగ్ ద్వారా తన దేశానికి వస్తువులను చేరవేసి వాటిని ఇతర దేశాలకు అధిక ధరలకు ఎగుమతి చేయటం అక్కడ ఒక కళగా మారింది.

ఇటుకలను తయారుచేసే ఆర్యోబి కంపెనీ ప్రస్తుతం సాలీనా 10 ఇక్షల డాలర్ల కిమ్మత్తుగల వస్తువులను పాకిస్తాన్, భారత్, ఇరాన్‌లకు స్మగ్లింగ్ చేస్తోంది. 1980లో 400 మిలియన్‌డాలర్ల వస్తువులు సోవియట్ యూనియన్‌కు తిరిగి ఎగుమతి అయ్యేవట

ఆర్యోబి కంపెనీ తమ దేశంలో వున్న సోవియట్ యూనియన్ సైనికులకు జపాన్‌లో తయారయ్యే టి.వి. సెట్లను విక్రయించేదట. అయితే సోవియట్ సైన్యం ఆఫ్ఘనిస్తాన్ నుండి వెడలిపోవడంతో ఆర్యోబి కంపెనీ స్మగ్లింగ్ ఏడాదికి 50 మిలియన్ డాలర్లకు పడిపోయింది.

డబ్బు, ఆస్తులను కూడగట్టాలనే ఉవ్విళ్లూరేవారు ఇక ఆఫ్ఘనిస్తాన్‌కు తరలివెళ్లడం మంచిదనిపిస్తోంది కదూ! 'చలో ఆఫ్ఘనిస్తాన్' వారి నినాదంగా మారాలి.

జర్మనీలో సంధి కాలంలో....

జూలై రెండవ తేదీ నుంచి తూర్పు జర్మనీలో కూడా "డాయిష్ మార్క్" కరెన్సీ వాడకంలోకి వచ్చేసింది అంతకుముందు తూర్పు జర్మనీలో డి.డి.ఆర్ మార్క్ కరెన్సీ వాడకంలో వుండేది. కొత్త కరెన్సీ ఇక కొద్ది రోజుల్లో వాడకంలోకి వస్తుందనగా తూర్పు జర్మనీ అంతటా దుకాణాలలో "క్లియరెన్స్ సేల్" బోర్డులు పెట్టారు. తూర్పు జర్మనీలో ఉత్పత్తి అయిన ప్రతి వస్తువును షాపులలో తక్కువ ధరకు అమ్మి వచ్చిన మేరకు సొమ్ము చేసుకున్నారు పాంట్లు, స్త్రీల చేనవి దుస్తులు వంటి వాటిని గ్లాసు నిమ్మరసం ధరకు విక్రయించారు దీనితో ఇటీవల వారాలలో బెర్లిన్‌లోని దుకాణాలలో రొట్టె, పాలు మొదలయినవి అసలు దొరకనేలేదు ప్రభుత్వ యాజమాన్యంలోని దుకాణాలను మరమ్మతుల కోసం మూసివేసి వుంచారు. కొన్ని దుకాణాలపై కొత్త యజమాన్యం పేర్లు వున్న బోర్డులు వెలిశాయి. స్త్రీల హెయిర్ డ్రస్సింగ్ సెలూన్‌లను కూడా మూసివేసి వుంచి జూలై రెండవ తేదీన తెరిచారు. రెండవ తేదీ నుంచి పశ్చిమ జర్మనీ వారి "డాయిష్ మార్క్"లను వసూలు చేయడం ప్రారంభించారు చాలా దుకాణాలు చేతులు మారాయి. కడచిన కొద్ది వారాలుగా తూర్పు జర్మనీ పౌరులు తమ దగ్గర వున్న డి.జి.ఆర్.మార్క్‌లను తమ ఖాతాలలో జమ చేయడం కోసం బ్యాంకులలో బారులుతీరి నిలబడి వున్నారు డి డి ఆర్ మార్క్‌లను "డాయిష్ మార్క్"గా బ్యాంకుల ద్వారానే మార్చుకోడానికి వీలువుంది ఇది కూడా జూన్ 30వ తేదీ సాయంకాలంలోగానే చేయవలసి వచ్చింది జూన్ 30వ తేదీ సాయంకాలం నుంచి జూలై రెండవ తేదీ ఉదయం వరకు తూర్పు జర్మనీ చేతిలో చిల్లిగవ్వ కూడాలేదు. ఈ సంధి కాలంలో వారి విహారాలు, విందులు బంద్ అయిపోయాయి. జూలై రెండవ తేదీ నుంచి మళ్ళీ దైనందిన జీవితం ప్రారంభమయింది.

బోనాలు వచ్చేశాయ్!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6 :

నగరంలోని సికింద్రాబాద్ ప్రాంతం లోగల చారిత్రాత్మకమైన ఉజ్జయినీ మహాంకాళి అమ్మవారి ఆషాఢ జాతర దివ్యమహోత్సవాలు జూన్ 24వ తేదీ మంగళ ప్రారంభమైనాయని దేవస్థాన ధర్మకర్తల సంఘం చైర్మన్ శ్రీ బెజగం కృష్ణమూర్తి తెలిపారు. గురువారంనాడు ఇక్కడ జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జాతరలో జూలై 8వ తేదినాడు "బోనాలు" తీసుకొని స్త్రీలు అలయానికి చేరుకుంటారనీ, ఈ జాతర మొత్తంలో ఈ "బోనాలే" ముఖ్య ఆకర్షణ అనీ ఆయన తెలిపారు. ఈ బోనాల పండుగరోజున నగరంలోని ప్రతిబస్తీనుండి "పోతరాజు" వేషధారులు ఊరేగింపుగా అలయానికి చేరుకొని అమ్మవారిని పేనిపిస్తారు. మరునాడు రంగం వేడుకలు జరుగుతాయి.

ప్రతి ఏడూ ఇక్షలాది భక్తులు ఈ జాతరలో పాల్గొంటారనీ, పండుగ రోజున గుడి ఆదాయం ఇక్ష రూపాయలకు చేరుకుంటుందనీ ఆలయ ధర్మకర్త శ్రీ పల్లి ఇక్ష్మీనారాయణ తెలిపారు.

ఈ ఆలయం తరపున తాము ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు దేవస్థాన ధర్మకర్తలు తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పార్థసారథి ఎంతో సహకరిస్తున్నారనీ, జాతర రోజు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటానికి దక్కన్ సేవా సంస్థ, ముమ్మారు కాపు సంఘం, వల్లగుట్ట అభివృద్ధి సంఘం కార్యకర్తలు తోడ్పడుతున్నారనీ ధర్మకర్తలు తెలిపారు. శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీసు అధికారులు భారీ ఏర్పాట్లు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

శనివారం 7-7-90

ఉదయం:

ఉదయం 6, మధ్యాహ్నం 12 గంటలకు యు.జి.సి. కార్యక్రమాలు

7-00: ఉదయపు ప్రసారాలు

9-00: టెలిస్కూల్

1-00: మధ్యాహ్నకార్యక్రమం

సాయంత్రం:

5-00: మజల్స్

5-30: తెలుగు చలనచిత్రం 'శ్రీరామచంద్రుడు' తారాగణం: కృష్ణం రాజు, విజయశాంతి

7-30: వార్తలు

8-10: ప్రయోజిత కార్యక్రమం

8-40: సమాచార్

9-00: మూమూతీ- సీరియల్

9-30: ఆంగ్లంలో వార్తలు

9-50: ది స్వార్డ్ ఆఫ్ టిప్పు సుల్తాన్- సీరియల్

10-50: ప్రపంచకప్ ఫుట్‌బాల్ విశేషాంశాలు

11-05: మూడు, నాలుగు స్థానాల నిర్ణయానికి ప్రపంచకప్ ఫుట్‌బాల్ పోటీలు ప్రత్యక్ష ప్రసారం

సైన్స్-సైన్స్



రసాయనికాలవల్ల ముప్పు!

రసాయనిక బాంబులను వాడడం అన్ని విధాలా అనర్థాన్ని కలిగిస్తుందని శాస్త్ర నిపుణులు పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ చాల మంది పెడచెవిన పెడుతున్నారు. ఇరాన్, ఇరాక్ దేశాలమధ్య చెలరేగిన యుద్ధంలో రకరకాల రసాయనిక ఆయుధాలు వాడబడ్డాయి. ఈ కెమికల్ వార్‌ఫేర్‌ను సమర్థిస్తున్న, అనుసరిస్తున్న దేశాలు చాలానే ఉన్నాయి.

ఈ రసాయనిక ఆయుధాల ప్రభావంవల్ల ఏ విధంగా తీసుకున్నప్పటికీ మనుషులకే హాని కలుగుతుంది. చనిపోయినవారు చనిపోగా బతికి ఉన్నవారు అంగవైకల్యంతోనే, రకరకాల వ్యాధులతోనే బతకవలసివస్తుంది. జీవచ్ఛవాల్లా బతుకును ఈడ్చవలసిన దుస్థితి ఏర్పడుతుంది. కాన్సర్‌వంటి భయంకరమైన వ్యాధి తన విశ్వ స్వరూపాన్ని చూపేందుకు పూర్తి అవకాశం లభిస్తుంది. కాన్సర్ వాతపడడమంటూ జరిగాక బయటపడే ప్రసక్తి దాదాపు లేనట్లే అనే మాటను ఎవరైనా సరే అంగీకరించవలసి వస్తుంది.

మనిషికి ఉపయోగపడే పశు పక్ష్యాదులు సైతం రసాయనికాల ప్రభావానికి లోనై మరణిస్తాయి. పేల సంఖ్యలో పశువులు మరణించడంవల్ల రకరకాల బాక్టీరియా, వైరస్‌లు ఉత్పన్నమై సరికొత్త జబ్బులకు వత్తాసు పలుకుతాయి. ఎప్పుడు ఎదురుచూడని, ఎన్నడు అనుకోని చిత్రవిచిత్రమైన జబ్బులు రంగంలోకి దిగుతాయి. ఇక వీటితో పోరాటం అంటూ మొదలుపెడితే దానికి అంతమే ఉండదు.

కేవలం జంతురాశులు, మనమే కాదు - రసాయనిక ఆయుధాల కారణంగా మొక్కలు కూడా దెబ్బతింటాయి. వ్యాధి నిరోధక శక్తిని కోల్పోతాయి. వ్యాధిగ్రస్తమై వ్యాధిగ్రస్త కారకాలతో నిండి ఉంటాయి. పంట మొత్తం ఇదేవిధంగా ఉంటుంది. ఆకుకూరలు కాని, కాయగూరలు కాని, ధాన్యపు గింజలు కాని, పప్పు దినుసులుకాని, ఖాద్యతైలాలు కాని, ఫలాలు కాని దెబ్బతినిపోతాయి. రుచిలోనే కాకుండా శుచిలో సైతం మైలపడిపోతాయి.

ఆరోగ్యాన్ని పరిరక్షించవలసిన ఈ శాకాహార దినుసులే అనారోగ్యానికి మూల కేంద్రాలవుతాయి. ఈ కారణంగా బతికి బయటపడ్డవారు కూడా సుఖంగా ఉండలేరు.

ఇన్ని విధాలుగా రసాయనిక ఆయుధాల ప్రయోగంవల్ల హాని కలుగుతున్నప్పటికీ మనిషి ఇంకా ఆ దిశలోనే పయనించడం విచారాన్ని కలిగిస్తుందని చెప్పకతప్పదు. ఈ విషయంలో ప్రపంచ పర్యంతంగా ఆలోచనా వేదికలు రూపొంది మనిషి భాగ్యోదయానికి నాంది పలకాలి. లేకపోతే మానవజాతికి విపత్తు తప్పదు.

మస్టర్డ్ గ్యాస్‌వల్ల మన చర్మం ఎలా అయితే దెబ్బతిని కాన్సర్‌కు చేరువవుతుందో అదే విధంగా బఠానీలు, కారట్‌లు, బీట్ రూట్‌లు, వేరుశనగల వంటివి కూడా దెబ్బ తింటాయి. ఫ్యూరో కుమరిన్స్ రసాయనికాలవల్ల మొక్కలు పూర్తిగా పాడయిపోతాయి. ఈ రసాయనికాల కారణంగా కారట్‌లు, బీట్‌రూట్‌లు వంటి వాటికి బూజు కూడా పడుతుంది. ఇలా బూజుపట్టిన ఈ కూరగాయల్ని తినడంవల్ల కాన్సర్ వచ్చేందుకు పూర్తి అవకాశం ఉంటుంది.

కాబట్టి రసాయనికాల ఫలితంగా బూజుపట్టిన కేరట్ దుంపలను, బీట్‌రూట్ దుంపలను తినడం క్యాన్సర్‌ను కొని తెచ్చుకోవడమే అవుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు అదే పనిగా హెచ్చరిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్‌లో ఈ విధంగా కాన్సర్ పాలైన వారి సంఖ్య గణనీయంగానే ఉంది. చర్మానికి సంబంధించిన "సొరియాసిస్" వంటి వ్యాధులు రావటానికి కూడా ఇదే కారణమని కొంతమంది నిపుణులు అంటున్నారు.

ఈవిధంగా రసాయనికాలు ఏవిధంగా వాడబడినప్పటికీ వాటి ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉండనే ఉంటుంది. మనిషికి తప్పక హాని చేస్తుంది.

-డాక్టర్ బాబు

ప్రణాళికా సంఘంలో మార్పులు ఉండవు

న్యూఢిల్లీ, జులై 6: ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి శ్రీ రామకృష్ణ హెగ్డే రాజీనామా చేసిన నేపథ్యంలో ప్రణాళికా సంఘం యొక్క పునర్వ్యవస్థీకరణ జరగదని అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

బుధవారంనాడు శ్రీ హెగ్డే రాజీనామాను ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ అంగీకరించారు అంతే కాకుండా శ్రీ హెగ్డే స్థానంలో మరొక తగిన వ్యక్తిని నియమించేవరకు ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతేను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవీ బాధ్యతలు కూడా నిర్వర్తించమని ప్రధాని కోరడం కూడా జరిగింది

ప్రణాళికా సంఘం చైర్మన్ కూడా అయిన ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ సంఘం సభ్యులకు బుధవారం రాత్రి విందు ఇచ్చారు

ప్రస్తుతం ప్రణాళికా సంఘంలో ఉన్న 9మంది సభ్యులు అలాగే కొనసాగుతారనే అభిప్రాయాన్ని ప్రధాని విందులో వ్యక్తం చేస్తూ వీరు 8వ ప్రణాళిక ముసాయిదాను తయారు చేస్తారనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఈ తొమ్మిదిమంది సభ్యులు పూర్తి సమయం ప్రణాళికా సంఘం కార్యకలాపాలనే పర్యవేక్షిస్తున్నారు

ప్రణాళికా సంఘం తయారు చేసిన 8వ ప్రణాళిక ముసాయిదాను ఇప్పటికే జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించటం జరిగిందని, వచ్చే రెండు నెలల్లో దీనిపై సమగ్రమైన పథకాన్ని తయారు చేయటం జరుగుతుందని తెలియవచ్చింది

8వ ప్రణాళికకు సంబంధించి ముసాయిదాను తయారు చేయటానికి ప్రణాళికా సంఘం ఇప్పటికే నిపుణులతో విభాగాలవారీగా చర్చలు జరపడం ప్రారంభించింది ఈ చర్చలు ఈనెల 15వరకు కొనసాగుతాయని అధికారులు తెలిపారు

ప్రణాళికా సంఘం సభ్యుల నిర్దేశకత్వంలో అధికారులు వివిధ రంగాలకు సంబంధించిన నివేదికలను చర్చల అనంతరం తయారు చేస్తారని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది

ఆకాశవాణి శనివారం 7-7-90

ఉదయం:

6-10 భక్తిరంజని

7-00 సూక్తిసుధ

7-15 మాయాబజార్

7-35 వెలుగుబాట

8-30 కొప్పూర్వి సత్యనారాయణబృందం నాదస్వరం

11-40 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం

మధ్యాహ్నం:

2-30 పాలవెల్లి

సాయంత్రం:

6-25 వల్లెసీమలు

7-15 పంటసీమలు

8-00 సావిత్రిశివరాంల లలిత సంగీతం

8-15 హిందీపాఠం

8-30. వాద్యసంగీతం

9-15 నడుస్తున్న చరిత్ర

9-30 జాతీయ సంగీత కార్యక్రమం

విశాల భారతం

హెగ్డేరాజీనామాప్రహసనాలు

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణహెగ్డే మరోసారి పదవికి రాజీనామా చేసి తన రాజీనామాల తంతును కొనసాగించారు. ఇరకాటంలో పడటం, దాని నుంచి బైటపడటానికి రాజీనామాలు చేయడం శ్రీ హెగ్డేకు ఆనవాయితీ అయిపోయింది అయితే ఎప్పటిలాగా శ్రీ హెగ్డే రాజీనామా చేసినప్పుడు ఆయన అభిమానులు గుండెలు బాదుకొని ఏడ్వకపోవడంతో ఈసారి రాజీనామా తంతు చప్పచప్పగా ముగిసింది శ్రీ హెగ్డే చమ్చాలకు వంతపాడేవారు లేకపోయారు.

రాజీనామా చేసిన శ్రీ హెగ్డే బెంగుళూరుకు ప్రయాణం కాగా ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం పలకడానికి ఆయన అనుచరులు అతికొద్ది మందిని పోగు చేయగలిగారు. బెంగుళూరు విలేకర్లు ఆయన ఇంట్లో నిరీక్షించారు. ప్రధాని శ్రీ వి పి సింగ్ తన రాజీనామాను ఆమోదించలేదనే వార్త వచ్చిందని గట్టి నమ్మకం కలిగిన తర్వాతనే శ్రీ హెగ్డే బెంగుళూరుకు ప్రయాణం కట్టారు.

ప్రధాని రాజీనామా ఆమోదించలేదనే వార్త బెంగుళూరు విలేకర్లకు ఆయన రాకముందే తెలిసిపోయింది.

ఇది శ్రీ వి పి సింగ్‌కి, తనకి మధ్య జరిగిన తంతా అని ఒక విలేకరి అడగ్గానే శ్రీ హెగ్డే కోపోద్రిక్తులై ఆ విలేకరిపై మండిపడ్డారు ఆ విలేకరి తనపై కత్తికట్టిన కర్నాటక దినపత్రికలకు చెందినవారా ఆయన ప్రశ్నించారు.

విలేకరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాత ఆయన ఎన్ ఆర్ ఐ భూమి కుంభకోణంపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై విరుచుకుపడ్డారు ఆ న్యాయమూర్తి పుట్టుపూర్వోత్తరాలను ఆయన తెలిపారు. కాంగ్రెస్ (ఐ)కి ఋణపడిన ఈ న్యాయమూర్తికి దురుద్దేశాలున్నాయని ఆయన ఆరోపించారు న్యాయవిచారణకు శ్రీ కుల్దీప్ సింగ్‌ను నియమించేటప్పుడు అప్పటి ప్రధాన న్యాయమూర్తిని కూడా సంప్రదించలేదని శ్రీ హెగ్డే తెలిపారు. విచారణ సంఘాన్ని నియమించిన నాటి నుంచి శ్రీ హెగ్డే, పత్రికారంగంలోని ఆయన మిత్రులు ఇదే విధమైన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు

శ్రీ హెగ్డే రాజీనామాల పర్వం 1986లో మొదలైంది అవారు నాటుసారా కుంభకోణంలో హైకోర్టు ఆయనను మందలించడంతో శ్రీ హెగ్డే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు అప్పుడు జనతా శాసనసభ పార్టీ అంతా ఆయన వెనుక వుంది తమ నాయకుడు పదవి వదులుకోకుండా వుండటానికి వారి ఏడువులు మొత్తుకోళ్లు బాగానికి వచ్చాయి ఈ తమాషా అంతా టివిలో, పత్రికలలో రావడం కోసమే జరిగింది.

ఈసారి అటువంటి తమాషా జరగలేదు ఏడువులు వెడలొబ్బుకోవడానికి శ్రీ హెగ్డేకి కొందరు చమ్చాలు తప్ప ఎవరూ మిగలలేదు.

1986 ఫిబ్రవరిలో ఆయన రాజీనామా నాటకీయమైతే 1990 జూలై 2న ఆయన రాజీనామా ఫార్సు అయింది ఇదంతా 'విలువల ప్రాతిపదిక రాజకీయాలు' పేరిట జరగడం విచారకరం

ఈ రాజీనామా నాటకం శ్రీ హెగ్డే, శ్రీ వి పి సింగ్‌ల రాజకీయ జీవితాలను పెంచడం కోసం వేసిన ఎత్తనే అనుమానం కలుగుతోంది

'శ్రీ హెగ్డేకి రాజీనామా చేయడం తప్ప వేరే పని లేదా' అని బెంగుళూరులో ఒక ఉన్నతాధికారి అన్నట్లు తెలిసింది ఆయనని ఏదైనా పని చేయనీయండి మూర్ఖాం అని ఆయన అన్నారట ఇదంతా సాధారణ ప్రజానీకానికి పెద్ద వినోదంలా వుంది

కాంగ్రెస్ వత్తిడి వల్లనే సింగ్ నియామకం

కర్నాటకలో భూమి కుంభకోణాలపై దర్యాప్తు జరిపేందుకు ఏర్పాటు చేసిన విచారణ సంఘం అధినేతగా శ్రీ కులదీప్ సింగ్‌ను నియమించడంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఇ ఎస్ వెంకటరామయ్య కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం వత్తిళ్ళకు లొంగిపోయి ఉంటారని ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే ఆరోపించారు

గత ఏడాది జూలైలో ఈ సంఘాన్ని నియమించడానికి ముందు న్యాయశాఖ మాజీ మంత్రి శ్రీ ఎస్.కె సేన్ ఆ సంఘం అధిపతిగా శ్రీ కులదీప్ సింగ్‌ను నియమించమని అప్పటి ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్ ఎస్ పాథక్‌ను అడిగారని శ్రీ హెగ్డే తెలిపారు కాని శ్రీ పాథక్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో కెల్లా శ్రీ సింగ్ చాలా జూనియర్ అని సాధారణంగా ఇటువంటి సంఘాలకు సారథులుగా సీనియర్ న్యాయమూర్తులను నియమిస్తుంటారని చెప్పినట్లు ఆయన తెలిపారు

కాని శ్రీ పాథక్ తర్వాత ఆ పదవి చేపట్టిన శ్రీ వెంకట్రామయ్య శ్రీ సింగ్‌ను ఆ సంఘానికి నియమించారు ప్రవాసభారతీయులభూమి వ్యవహారంలో తనను ఇరికించడానికి కాంగ్రెస్ (ఐ) శ్రీ సింగ్‌ను ఉపయోగించిందని శ్రీ హెగ్డే ఆరోపించారు శ్రీ సింగ్ కాంగ్రెస్ (ఐ)కి కొన్ని పనులు చేసి పెట్టారని కూడా ఆయన ఆరోపించారు.

శ్రీ సింగ్ మొదట పంజాబ్‌లో కాంగ్రెస్ (ఐ) లీగల్ విభాగానికి కార్యదర్శిగా పని చేశారు ఆ తర్వాత ఆయనను రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా, ఫెయిర్‌ఫాక్స్ వ్యవహారంపై దక్షిణ్-నటరాజన్ కమిషన్‌కు న్యాయవాదిగా పని చేశారు ఒక్క సంవత్సరంలోనే హఠాత్తుగా ఆయన సుప్రీం కోర్టు న్యాయమూర్తి అయ్యారని శ్రీ హెగ్డే ఆరోపించారు గత 21 సంవత్సరాల కాలంలో హైకోర్టుకు సంబంధించిన ఒక వ్యక్తిని నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడడం ఇదే ప్రథమం

కులదీప్ సింగ్ విచారణ సంఘం దర్యాప్తు నిర్వహించిన పద్ధతిని బట్టి ఆ సంఘం "మంచి విషయాలు చెప్తుందని తానెప్పుడూ వూహించలేదని ఆయన అన్నారు ఒక దశలో ఈ భూమి వ్యవహారాల గురించి ముఖ్యమంత్రి (హెగ్డే)కి తెలియదని శ్రీ సింగ్ భావించారని, విచారణ సంఘం తరపు న్యాయవాది కూడా ఈ విషయాన్ని అంగీకరించారని ఆయన అన్నారు ఈ భూమి కేటాయింపుల్లో ఒకరు పైసా లాభం పొందిందిగాని, నష్టపోయిందిగాని లేదని శ్రీ హెగ్డే తెలిపారు

బీహార్‌లో అవినీతి అధికారుల ఇరకాటం

బీహార్ నిమా విభాగం వారి పరిశీలనలో వున్న 31 మంది ఐ ఎ ఎస్ అధికార్ల పేర్లను గత వారం విధానసభలో వెల్లడించడంతో నిమా విభాగం ఇరకాటంలో పడిపోయింది అవినీతి ఆరోపణలున్న ఈ 31 మందిలో సగం మందిపై ఆరోపణలను ఉపసంహరించుకున్నారని, లేదా ఉప సంహరించుకుంటారనే వదంతలు వ్యాపించాయి ఇందులో శ్రీ యు కె సిన్హా, శ్రీ బి బి సహాయ్, శ్రీ మహేంద్ర సింగ్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి

ఈ ముగ్గురు నిషాంత్ నిర్మాణ సంస్థ (సూర్యా అపార్ట్‌మెంట్) విషయంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వున్నాయి అయితే మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగ్వతేమా ఆజాద్ ఈ విషయంలో విచారణను కొనసాగించరాదని, పైలును మూసెయ్యాలని గతంలో నిమా విభాగం అధికార్లను ఆదేశించారు

అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ లల్లూ ప్రసాద్ యాదవ్ ఆదేశం మేరకు గత వారం ఈ ఐ ఎ ఎస్ అధికార్ల పేర్లను రాష్ట్ర విధానసభలో ప్రవేశపెట్టారు. ఈ పేర్లను వెల్లడిస్తే తమ విచారణకు ఆటంకం కలుగుతుందని నిమా విభాగం చెప్పినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. రెండు సంవత్సరాల క్రితం అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన శ్రీ మిశ్రామ్ ప్రసాద్ పేరును ఈ జాబితాలో పేర్కొనకపోవడం గమనార్హం.

ఈ జాబితాలో శ్రీ యు.కె. సిన్హా పేరును చేర్చాల్సింది కాదని కొన్ని వర్గాలు భావించాయి. ఆయన నిషాంత్ నిర్మాణ సంస్థ విషయంలో అన్యాయం జరగకుండా ఉండటానికి ప్రయత్నించిన వ్యక్తని వారు తెలిపారు. విధానసభలో సరైన జాబితాను ప్రవేశపెట్టలేదని, ఇందుకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని శ్రీ సిన్హా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. ఇందువల్ల అసలైన అవినీతిపరులు తప్పించుకున్నారని, నిజాయితీపరులు మోసపోయారని కొందరు భావిస్తున్నారు.

సినిమా సినిమా సినిమా

'కొమరంభీమ్' ప్రోగ్రెస్

ఆదిలాబాద్ గోండువాసుల దుర్భర జీవితానికి అండగా నిలిచిన ధైర్యశాలి కొమరం భీమ్. నిజాం నవాబు నిరంకుశపాలనకు జీవితాన్ని ఎదురొడ్డి చివరికి వారిచేతిలో హతాశుడైన అమరజీవి కొమరంభీమ్.

అదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతున్న చిత్రం కవరేజీ నిమిత్తం 350 కి.మీ. దూరమైన హైదరాబాద్‌నుంచి ప్రత్యేకంగా పాత్రికేయులను అక్కడికి ప్రత్యేక బస్సులో దర్శకులు అల్లాణి శ్రీధర్ ఆహ్వానించారు.

స్థానిక గోండుల సహకారంతో పూర్తిగా వారి చారపద్దతుల్లో 'కొమరంభీమ్' గా నటిస్తున్న భూపాల్ రెడ్డి సోంబాయిగా నటిస్తున్న తమిళనటి మౌనికను మనువాడే సీన్‌ను షూట్ చేశారు. మైకులో సంబర గీతం, ముగ్గులు గీసిన మైదానం, డప్పులవాయిద్యం, చుట్టూరా గుడిసెలు, దూరంలో గోడూరగా నిలిచిన అడవిచెట్లు.... ఈ నేపథ్యంలో ఎక్కడ కెమెరావున్నదో, ఎక్కడ సినిమా నటులున్నారో అసలు షూటింగ్ అనవాళ్లే తెలియనంత అత్యంత సహజంగా ఆ సన్నివేశాలు చిత్రీకరణ 'కొమరంభీమ్' చిత్రంకోసం ముద్రించారు అల్లాణి శ్రీధర్, కెమెరామెన్ భవానీశంకర్.

దర్శకుడు శ్రీధర్ మాట్లాడుతూ "నేను తొలిసారి ఒక వాస్తవగాథ చిత్రం ద్వారా పరిచయమవుతున్నందుకు ఎంతో ఆనందంగా వుంది. ఈ ప్రాజెక్టుకు సగం తోడ్పాటును

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ దర్శనపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు - 1938-1972

మళ్లీ ఎగిరే ఎయిర్‌బస్

మూడు మాసాలకు పైగా మూలబడి ఉన్న నష్టాలుగు ఎ-320 ఎయిర్ బస్ విమానాలను దశలవారీగా తిరిగి ఆకాశయానానికి అనుమతించాలని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం సమర్థించదగినది గత ఫిబ్రవరి 14. నేదీన బెంగుళూరు వద్ద జరిగిన ఘోరమైన విమాన ప్రమాదాన్ని పురస్కరించుకొని ఎయిర్‌బస్ విమానాలన్నింటినీ నేలకు దించివేశారు అప్పటి నుండీ అవి రెక్కలు ముడుచుకొని హాంగార్స్‌లోనే అమోరిస్తున్నాయి ఆ ప్రమాదంలో చిక్కుకున్న ఎయిర్‌బస్ విమానం తాటాకు మండినట్టు మండిపోయి అందులోని 90మంది ప్రయాణీకులు కాలి బూడిదై పోయిన విషాద వృత్తాంతం ప్రపంచానికి తెలిసిందే.

ఎ-320 ఎయిర్‌బస్‌లను మూలకు చేర్చడం వల్ల ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారానికి రెండున్నర కోట్ల రూపాయల నష్టాన్ని భరిస్తూ ఉన్నది. గత ఏడాది 30కోట్ల రూపాయల లాభాలు గడించిన ఎయిర్‌లైన్స్ ఈ విమానాలకు నేలవు ప్రకటించినప్పటి నుంచీ నష్టాలలో కూరుకుపోయింది. ఈ పరిస్థితులలో ఎయిర్‌బస్ విమానాలను ఎల్లకాలం ఎగరనీయకుండా ఉంచడం ప్రభుత్వానికి, ఎయిర్‌లైన్స్‌కు సాధ్యం కానిపని.

ఎయిర్‌బస్‌లు అత్యాధునాతనమైన సాంకేతిక ఔన్నత్యాన్ని కలిగినవి. వాటిని నడపడానికి ప్రత్యేకమైన నడుపాయాలు, శిక్షణ ఏర్పాట్లు కలిగించవలసి ఉంది. అటువంటి ముందు జాగ్రత్తలేమీ తీసుకోకుండా ఆదరబాదరాగా అన్ని ఎయిర్‌బస్సులను రంగంలోకి దింపడం తప్పన్న ఎయిర్‌బస్ స్థితిగతులపై దర్యాప్తు జరిపిన ఎయిర్ వైస్ మార్షల్ శశిరామదాస్ కమిటీ పేర్కొన్నది. ఈ కమిటీ, తాత్కాలిక నివేదికను మార్చి 5వ తేదీనాడే సమర్పించింది ఎయిర్‌బస్‌లను దశలవారీగా తిరిగి రంగంలోకి దింపవచ్చునని రామదాస్ కమిటీ అప్పుడే సూచించింది ఇటీవల సమర్పించిన తుది నివేదికలోనూ అదే అభిప్రాయాన్ని ధృవపరిచింది. అయితే ఎయిర్‌బస్ విమానాలు నడవడానికి, నిర్వహణకు కమిటీ కొన్ని సూచనలు చేసింది.

అన్ని విమానాలతోబాటుగా ఇమకట్టకుండా ఎయిర్‌బస్ విమానాలను ఒక ప్రత్యేక తరహా విమానాలుగా పరిగణించి వాటికే ప్రత్యేకంగా కొంతమంది పైలెట్లను. కేటాయించాలని కమిటీ సూచించింది. ఎయిర్‌బస్ పైలెట్ల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని వారికి పునశ్చరణ శిక్షణా తరగతులు నిర్వహించాలని సిఫారసు చేసింది ఎయిర్‌బస్‌ల నిర్వహణ బాధ్యత నిర్వర్తించే ఇంజనీర్లకు సైతం అధునాతన పద్ధతులలో శిక్షణ ఇవ్వాలని కమిటీ సూచించింది ఈ సిఫారసుల మేరకు సకల జాగ్రత్తలూ తీసుకున్న తర్వాత ఈనెల మూడవ వారంలో ముందుగా రెండు ఎయిర్ బస్‌లను నడపాలని కేంద్రమంత్రి వర్గం నిర్ణయించింది. ఎయిర్‌లైన్స్ శిక్షణా కేంద్రమైన హైదరాబాద్‌లో పైలెట్లకు ప్రత్యేక శిక్షణ గరపాలని ముందుగా నడిపే విమానాలు రెండింటినీ హైదరాబాద్ నుంచి వివిధ నగరాల మధ్య నడపాలని ప్రభుత్వం సంకల్పించింది

ఎయిర్‌బస్‌లో ఎట్టి లోపం లేదని, వాటిని నడపగలిగే పైలెట్ల కొరత కూడా లేదని రామదాస్ కమిటీ ధృవీకరించింది అయితే ఎయిర్‌బస్ విమానాలను మొదట్లో రంగప్రవేశం చేయించిన తీరు నవ్యంగా లేదని, ఈ విమానాల నిర్వహణకు అవసరమైన నడుపాయాలు కల్పించలేదని తగు జాగ్రత్తలు తీసుకోలేదని కమిటీ వెల్లడించింది. ఈ జాగ్రత్తలు ఇప్పుడు తీసుకుంటున్నారు. కాబట్టి ఇకనుండి ఎయిర్‌బస్ ప్రయాణం సురక్షితంగా సాగుతుందని విశ్వసించవచ్చు.

బెంగుళూరు ప్రమాదం జరిగిన దరిమిలా ఎ-320 ఎయిర్‌బస్‌ల కొనుగోలుపై అనేక అనుమానాలు బయలుదేరాయి రెండువేల కోట్ల రూపాయల ఖరీదైన ఎయిర్‌బస్‌ల కొనుగోలు ఒప్పందంలో ముడుపుల చేతులు మారాయన్న అనుమానం బలపడటంతో పౌర విమానయాన శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎన్.ఎన్ సిదు ప్రభుతులపై నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఛార్జిషీటును కూడా దాఖలు చేసింది. మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ 1985 జూన్ నెలలో పారిస్ యాత్రకు వెళ్లి వచ్చిన తర్వాత ఆయన ఆదేశాల మేరకు 19 ఎ-320 ఎయిర్‌బస్‌ల కొనుగోలు నిర్ణయాన్ని ఆదరాబాదరాగా తీసుకున్నారనడానికి తగిన ఆధారాలు లభించాయని చెబుతున్నారు.

బెంగుళూరు వద్ద జరిగిన ఎయిర్‌బస్ ప్రమాదం కారణాలపై భట్ కమిషన్ దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదు. పైలెట్ పొరపాటే ప్రమాదానికి దారి తీసి ఉంటుందనే అభిప్రాయం ఒకటి ఉన్నప్పటికీ భట్ కమిషన్ నివేదిక సిద్ధమైతేగాని అసలు కారణమేమిటో బయటపడదు. అయితే ఎయిర్‌బస్‌లను నడపాలా వద్దా అనేది ప్రమాద కారణాల దర్యాప్తుతో సంబంధం లేని విషయం అప్పట్లో ఎయిర్‌బస్‌ల స్థితిగతులపై అనుమానాలు బయలుదేరటంతో ఎయిర్‌లైన్స్ ప్రయాణీకుల భయాలను తొలగించడానికి వాటిని నేలకు దింపవలసి వచ్చింది వాటి మంచి చెడ్డలను దర్యాప్తు చేసిన రామదాస్ కమిటీ వాటి నాణ్యతను ధృవపరిచింది కాబట్టి తగు జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నారు గనుక ఇక చింతించవలసిన పని ఉండదు.

ఎయిర్ బస్‌ల మూతబడి ఉన్న గత మూడున్నర మాసాలలో ఈ విషయమై నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం తీవ్రమైన విమర్శలకు గురి అయింది. ప్రభుత్వ నిర్లాయక శక్తి లేమిని దుయ్యబట్టి వదిలిపెట్టారు ప్రభుత్వం ఒక దశలో ఎయిర్ బస్‌లను ఇంకెన్నడూ వినియోగించరాదనే నిర్ణయానికి వచ్చింది. వాటిని లీజు ఒప్పందం మీద ఇతర దేశాలకు ఇచ్చి వేయాలనే ఆలోచన కూడా నడిచింది అమేరకు దేశాలతో సైతం జరిగాయి. ఒప్పందం ప్రకారం ఎయిర్ బస్ కంపెనీ నుండి మరి నాలుగు విమానాలు రావలసి ఉంది అవి తయారైపోయి సిద్ధంగా ఉన్నప్పటికీ వాటిని తీసుకోవడానికి ప్రభుత్వం నిరాకరించింది ఇప్పుడు ఎయిర్‌బస్‌లను తిరిగి వినియోగించాలని నిర్ణయించడంతో కొత్త వాటిని కూడా తీసుకోవడానికి అవకాశాలు మెరుగు అయ్యాయి.

విమానంలో నిర్మాణ లోపాలేమైనా ఉండి సరిదిద్దడం సాధ్యం కాని పరిస్థితులలో అవి ఎంత ఖరీదైనవైనప్పటికీ వాటిని త్యజించడం ప్రయాణీకుల భద్రత దృష్ట్యా అవశ్యకమే. కాని, విమాన లోపం లేదని రూఢి అయిన తర్వాత మానవ లోపాలను సరిదిద్దుకొని వాటిని సక్రమంగా వినియోగించుకోదలచడం విజ్ఞతాయుతమైన నిర్ణయమే అవుతుంది.

పెట్రోల్ అమ్మకాలకు పగ్గాలు-ప్రజలపాట్లు

అడ్డు అదుపు లేని జనాభా పెరుగుదల గల అభివృద్ధి చెందుతున్న దేశాలలో వస్తువుల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతున్నా, జనాభా పెరుగుదల ముందు ఆ అభివృద్ధి దిగదుడుపే అవుతోంది

'ఓట్ క్యాచింగ్ ప్రోగ్రామ్స్' మాత్రమే మన నాయకులు అమలు చేయటానికి తహతహలాడుతారు నిర్బంధ కుటుంబ నియంత్రణ అమలు చేసి వుంటే ఉత్పత్తులు మన అవసరాలకు తగినంతగా ఉండేవి

కానీ వస్తువుల వినియోగం పెరిగేవరికీ పొదుపు చేయమంటూ అర్థం పర్థం లేని ఆంక్షలు విధిస్తున్నారు ఇలాంటి కోవలోకి వచ్చేదే "పెట్రోలు, కిరోసిన్ విక్రయవేళల కుదింపు, అమ్మకాలకు ఆదివారం శెలవు" కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రభుత్వ నిర్ణయానికి విరసన పెల్లుబుకడంతో ఆదివారం నాడు ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు అమ్మకాలు జరపటానికి కేంద్రం అంగీకరించింది

పెట్రోలు, కిరోసిన్, డీసెల్ వాడకాన్ని తగ్గించటం కోసం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మాత్రమే అమ్మాలని, బంక్‌లను ఆదివారం మూసివేయాలని తొలుత కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ గురుపాదస్వామి ఒక విలక్షణమైన ఆలోచనను కార్యరూపంలోకి తెచ్చారు అయితే ఆదివారం పెట్రోల్ లేక ప్రజలు పడిన అవస్థలు తీవ్రతరమైతే తమ ఓట్లు జారిపోతాయేమోనని భయపడిన కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఆదివారం నాడు మధ్యాహ్నం 12 గంటలవరకు బంకులు తెరిచిఉండవచ్చని సడలింపు ఇచ్చింది

ఈ పొదుపు చర్యలవలన 28 లక్షల టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను ఆదాచేయవచ్చునని అంచనావేసారు పైగా పెట్రోలు దిగుమతి భారం 850 కోట్లు రూపాయలు తగ్గుతుందని అంటున్నారు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పెట్రోలు ఏటేటా గణనీయంగా పెరుగుతోంది క్రూడ్ ఆయిలు కోసం గత ఏడాది 7400 కోట్ల రూపాయలు ఖర్చుకాగా, ఈ ఏడాది అది 8600 కోట్ల రూపాయలకు పెరగవచ్చని కేంద్ర ప్రభుత్వ అంచనా ఆదివారం పెట్రోలు బంకులను పూర్తిగా మూసివేయాలన్న నిర్ణయంలో కొంత సడలింపు ఇవ్వడం గుడ్డిలో మెల్ల వంటిది ఆదివారం ఉదయం టివి కార్యక్రమాలలో నిమగ్నమైపోయిన జనం ఎక్కడికైనా వెళ్లాలంటే పెట్రోలు కోసం ప్రొద్దుట నుంచే పోరు సల్పాలి కిరాయికి వెళ్లగా వచ్చిన డబ్బుతో రోజుకు నాలుగు, అయిదుసార్లు పెట్రోలు కొనుక్కునే ఆటోడ్రైవర్లను ఈ నిర్ణయాలు చాలా ఇబ్బంది పెడుతోంది నిర్ణీత వేళల్లో కొనాలంటే డబ్బుకోసం ఇబ్బంది పడవలసివస్తోంది డబ్బున్న వ్యాపారులు ముందుగానే కొని ఆంక్షలున్న వేళల్లో అధిక ధరలకు అమ్మకాలు ప్రారంభించారు పైగా బ్లాకులో అమ్మే పెట్రోలులో కల్తీ జరిగే అవకాశాలు చాలా ఉన్నాయి.

మనదేశం పెట్రోలియం వినియోగంలో డీజిల్ వంతు 42 శాతం ఇందులో 89 5 శాతం డీజిల్‌ను ఒక్క రవాణారంగమే వినియోగిస్తోంది పెట్రోల్ మొత్తం వినియోగంలో 45 శాతాన్ని కేంద్రప్రభుత్వ వాహనాలే తాగేస్తున్నాయి-దీనికి రాష్ట్రప్రభుత్వాల వినియోగం కూడా జోడిస్తే సదరు వినియోగంలో మూడొంతులు ప్రజలకు సంబంధం లేదు 65 శాతం వాహనాలు (కార్లు, జీపులు) ప్రభుత్వాలవే వాటి చక్రాలకు బ్రేకులు వేస్తే పొదుపు చెయ్యవచ్చు మంత్రిగారి కుక్కపిల్లని ఆసుపత్రికి తీసుకువెళ్లటానికి కారు, మంత్రిగారు మంచినీటి పథకం శంకుస్థాపన చేయటానికి వస్తుంటే కనీసం 10 కార్లు, సినిమాకు వెళ్లాలంటే కారు, వీమ కుట్టించంటే కారు ఇలా అయిన దానికీ కానిదానికీ అధికారులు, నాయకులు వాహనాలు వినియోగిస్తే పెట్రోలు, డీజిల్ డిమాండ్ పెరగదా? ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు 20 శాతం పొదుపు చేసి ఫలితాలు చూపించిన తర్వాత ఈ పద్ధతుల్ని ప్రజల్ని అమలు చేయమంటే బాగుంటుంది

రోడ్ల దుస్థితి వల్ల ఇంధనం విపరీతంగా వృధా అవుతోంది మన రోడ్లు "అడుక్కో అతుకు-గజానికో గతుకు" అన్న తీరులో ఉన్నాయి

అవలే ఇరుకురోడ్లు, పైగా 'పెద్దల' ఆక్రమణలు-దాంతో 30 శాతం పెట్రోలు, డీజిల్ వృధా అవుతోంది రోడ్లను బాగుచేయకపోతే వాహనాలు పాడై ఇంధన వినియోగం విపరీతంగా పెరిగింది రోడ్లను బాగుచేయాలి ఇప్పటికే 50 ఏళ్ల నాటి వాహనాలకు ప్రభుత్వాలు ఉపయోగిస్తున్నాయి వాటిని పాత ఇనుము షాపులకు పంపించి, మంచి ఇంజన్లుగల వాహనాలను వినియోగించాలి.

అనేకచోట్ల చమురు నిక్షేపాలు ఉన్నా వెలికి తీయడంలో వెనుకబడిపోయాం సహజవాయువులు బయట పడ్డా వాటిని వినియోగించుకోవడం రాక గాలిలో అగ్నిజ్వాలలుగా చేసారు మన పాలక ప్రభుద్దులు. సహజవాయువులతో విద్యుత్ ఉత్పత్తి చేయాలి. విద్యుత్ ఆధారంగా వాహనాలు నడిపించాలి గతంలో వచ్చిన విద్యుత్ ఛార్జిడ్ బ్యాటరీల ఆధారంగా నడిచే వాహనాలు మార్కెట్‌లో విపలమయ్యాయి దానికి కారణం ఆ వాహనాలు ఒక్కసారిగా వేగాన్ని వుంజుకోవడమో, లేకపోతే నెమ్మదిగా తాబేలులా పోవడమే జరిగేది. ఈ వాహనాల్ని వినియోగించే టప్పుడు శబ్దం రాకపోవడం పెద్ద ఇబ్బంది అయింది. నడిస్తే నెమ్మదిగాను, లేకపోతే ఒక్కసారిగా వేగాన్ని వుంజుకోవడం వల్ల ముందు ప్రయాణించే వారిని ఢీకొనే అవకాశాలు ఎక్కువ

బ్యాటరీల ఆధారంగా నడిచే వాహనాలు నడిచేటప్పుడు స్వల్పంగా శబ్దం వచ్చేలా చేయాలి వేగాన్ని ఒక్కసారిగా వుంజుకునే పరిస్థితిని నరిచేయాలి ఈ రెండు మార్పులు జరిగితే పెట్రోలు ఆధారంగా నడిచే మోటారు సైకిళ్ల సంఖ్య వూహించనిరీతిలో గణనీయంగా తగ్గుతుంది

ఫ్రంట్ పాలకుల పిచ్చి ఆలోచనలో కిరోసిన్ కేటాయింపులపై పరిమితి అమలులోకి వచ్చింది గత సంవత్సరం కేటాయింపులను అంతకుముందు పరిణామం మీద 7 శాతం పెంచారు అయితే ఈ ఏడాది జూలై-అక్టోబరు మధ్యకాలంలో కేటాయింపుల్లో పెరుగుదల 4 శాతం మాత్రమే ఉంటుందని మంత్రి చెప్పారు ఇందువల్ల కిరోసిన్‌కు ఇబ్బంది ఏర్పడుతుందని మంత్రివర్యులే స్వయంగా అంగీకరించారు ఈ ఇబ్బంది మంత్రిగారి దృష్టిలో లీటరుకు పది పైసలైతే ప్రజలదగ్గరకొచ్చేసరికి ఇరవైఅయిదుపైసలు అవుతుంది.

మన వంట గదుల్లో ఇప్పటికీ గ్యాస్‌కన్నా ఎక్కువగా కిరోసిన్‌ను ఉపయోగించుతున్నారు గ్యాస్‌ను గాలిలో వదిలి 30 శాతాన్ని కావాలని మండించడం కన్నా వాటిని వంటింటికి పంపే ఏర్పాట్లు ముమ్మరం చేయాలి, విద్యుత్ కనక్షన్‌లు ఇచ్చినట్లు ఇంటింటికీ గ్యాస్ కనక్షన్‌లు ఇవ్వాలి మీటర్ రీడింగ్ చూసుకుని వినియోగాన్ని బట్టి ఛార్జి వసూలు చేయాలి

మన దేశంలో అనేకచోట్ల చమురు సహజవాయువుల నిక్షేపాలున్నట్లు పాలకులు జబ్బలు చరుస్తూ ప్రకటనల వర్షం కురిపిస్తున్నారేగాని వాటిని వినియోగించటానికి శ్రద్ధ చూపడంలేదు సంవత్సరాల తరబడి సహజవాయువులను గాలిలో మండిస్తుండటమే ఇందుకు నిదర్శనం.

ఫ్రంట్ పాలకులు పునఃరాలోచించి ఆయిల్ అమ్మకాలపై ఆంక్షలను రద్దు చేయడం ఆరోగ్యకరం

-'అమ్మి'దేవదా

ఫుట్‌బాల్‌లో మనకూ వున్నాయి స్వర్ణతాలు

మెల్‌బోర్న్‌లో జరిగిన ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీల్లో భారత దేశం నాలుగో స్థానం సంపాదించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాపై 4-2 స్కోరుతో విజయం సాధించి సెమీఫైనల్స్‌లో ప్రవేశించింది దీంతో ఒలింపిక్ ఫుట్‌బాల్ సెమీఫైనల్స్‌లో ప్రవేశించిన మొదటి ఆసియాదేశంగా భారత్ పేరుపొందింది. అయితే సెమీఫైనల్స్‌లో భారత్ యుగోస్లావియాతో 1-4 స్కోరుతో ఓటమిపాలైంది

పాల్పింకీ ఒలింపిక్స్‌లో భారత్-ఆస్ట్రేలియాల మధ్య జరిగిన పోటీలో మనదేశానికి చెందిన పెనిళ్లే డిసొజా వరుసగా మూడుసార్లు గోల్సు చేసి హ్యాట్రిక్ సాధించాడు

ఆసియా క్రీడోత్సవాలలో భారత్ రెండుసార్లు ఫుట్‌బాల్ స్వర్ణపతకం సాధించింది. 1951లో ఢిల్లీలో జరిగిన మొదటి ఆసియా క్రీడోత్సవాలలో భారత్ ఫైనల్స్‌లో ఇరాన్‌ను 1-0 స్కోరుతో ఓడించి స్వర్ణపతకం సాధించింది. అలాగే 1962లో జకర్తాలో జరిగిన ఆసియా క్రీడోత్సవాలలో భారత్ దక్షిణ కొరియాపై 2-1 స్కోరుతో విజయం సాధించి స్వర్ణపతకం గెల్చుకుంది

మొదటి డ్రైవ్-ఇన్ రెస్టారెంట్

మనదేశంలోని మొదటి డ్రైవ్-ఇన్ రెస్టారెంట్ ఉడ్‌లాండ్స్. దీనిని 1962లో మద్రాసులో కృష్ణారావు ప్రారంభించారు

అరుదైన గార్దభం

కన్ ప్రాంతంలోని అడవులలో వుండే గాడిదను అతి అరుదైన గాడిదగా అభివర్ణించవచ్చు ఎందుకంటే ఇది చూడడానికి గాడిదలాకాక, గుర్రం, జీబ్రాలాగా వుంటుంది. ఆకారం చాలా అరుదైనా, దీని స్వరం మాత్రం సరా మామూలేనట!

భాగవత ప్రవచనములు-26

కుళ్లిపోతున్న కలియుగపు మానవుడు

కాలచక్ర గతులను సూటిగా, సూక్ష్మంగా పరిశీలిస్తున్నాడు వ్యాసమహర్షి కలి ప్రవేశించిన తర్వాత మానవుల ఆయుర్దాయం క్రమంగా తగ్గిపోతుంది పోనీ ఆ బ్రతికినన్నాళ్లైనా హాయిగా బ్రతుకుతారా అంటే ఆ కాస్త జీవిత కాలంలోనూ కావలసినన్ని ఉగరోగస్థితులు వారిని చుట్టుముడతాయి దానితో శరీరాలు దుర్బలాకారమైపోతాయి దార్ఢ్యత తగ్గిపోతుంది పది మందికి పని చేసిపెట్టగలిగినవారు ఈ కలి ప్రభావాన తన పనిని తామే చేసుకోలేని స్థితికి వచ్చేస్తారు మమ్మల్ని క్రమంగా ఒకరికొకరు బరువైపోతారు ఎవరికీ ఎవరూ ఏమీ చేయలేని స్థితిలో పడిపోతారు ఆయుర్దాయమూ అల్పం అనారోగ్యమూ అధికం శరీర దార్ఢ్యతా మరి శూన్యం ఓహో! కలియుగంలో మానవుని దేహస్థితి ఇలా దిగజారిపోతుంది కదా!

దేహస్థితి ఇలా దిగజారుతూ ఉన్నది అంటే మానసిక స్థితి అంతకన్నాముందే ఎంతగానో దిగజారిపోవాలి. వ్యాసమహర్షి చూపు కలియుగంలో మానవుని దేహాన్ని ఇంతగా విలవిలలాడేటట్లుగా చేసేస్తున్న అతని మానసిక స్థితి వైపుకు మళ్లింది కలియుగపు మానవుల మనస్సును ప్రధానంగా మూడు అవలక్షణాలు ఆవరిస్తాయి. మొదటిది అలసత్వం రెండవది మందకొడితనం, మూడవది ధైర్యం లేకపోవడం. మనిషి జీవితం నిస్సారం కావడానికి ఇంతకన్నా కావలసిన అవలక్షణాలేమున్నాయి? వ్యాసమహర్షికి మనస్సు బరువెక్కిపోతోంది

అలసత్వం ఆవరించిన మనిషి క్రమంగా సోమరిగా రూపొందుతాడు అతనికి పని చేయాలని అనిపించదు తానొక్కడేనా ఉన్నది, ఇంకా చాలా మంది ఉన్నారుగా! ఇటు ఇంట్లోగాని అటు కార్యక్షేత్రంలోగాని వారంతా చేయొచ్చుగా! అనిపిస్తుంది ఎవరైనా తనకు పని చెప్పినా నిగిలినవారుండగా తనకే చెప్పడమెందుకు అనిపిస్తుంది కనుక అతడు తప్పించుకోవడానికే ప్రయత్నిస్తాడు. సాధ్యమైనంత వరకు తర్వాత చేద్దామంటాడు అలాగే చూద్దాం లెండి అంటాడు ఇంకా సమయముందిగా, ఇప్పుడే తొందరెందుకు- అంటాడు ఇలా ఏవేవో సాకులు చెబుతూ, తన అలసత్వాన్ని అన్ని వేళలా రక్షించుకుంటూ ఉంటాడు తప్పనిసరి అయితే తప్ప పని చేయని స్థితిలో పడిపోతాడు తప్పనిసరి అవటమంటే ఏమిటి? ఈ పని చేయకపోతే ఇక ఈ రోజు గడవదటు అంటే చేస్తారు ఈ పని చేయకపోతే ఇక ప్రాణం మీదకు వస్తుందటు అంటే మెడమీద పడబోతున్న ఆ కత్తిని చూస్తూ అప్పుడు చేస్తాడు. ఈ పని చేయకపోతే సమాజంలో తనకున్న కాస్త పరువూ పోతుందటు తలెత్తుకు తిరగడం కష్టమవుతుందటు అంటే అప్పుడు చేస్తాడు దీనితో ఏమవుతుంది? తన పనులే తనకు కష్టమనిపిస్తున్నప్పుడు ఇతరుల పనులను చేయడానికి అతడు ఇష్టపడతాడా? ఇష్టపడడు దానితో బంధు మిత్రాదులకు దూరంగా ఉండాలని కోరుకుంటాడు తానూ, తన అలుబిడ్డలు తనకు చాలుననుకుంటాడు ఇలా ఒంటరివాడైపోతాడు తప్పని పరిస్థితే తప్ప పని చేయటం లేదు అంటే అర్థకామాలను తీర్చుకోడానికి తప్ప అతను పని చేయడం లేదన్నమాట స్వధర్మాన్ని లోక రూపంలో ఉన్న దైవానికి సమర్పణగా ఆచరించడమనే దివ్యస్థితి నుండి అతడు జారిపోయాడన్న మాట ఇప్పుడతన్ని అర్థకామాలు నడిపిస్తున్నాయి జీవితానికి అర్థమేమిటి అంటే అర్థకామాలే అనే స్థితిలో పడిపోతున్నాతను, ఓహో! అలసత్వమన్నది కలి గుణమై, మానవుని ఏ స్థాయికి తీసుకొని వెళుతున్నది!

అలసత్వంతోబాటుగా మందకొడితనం కూడా కలి లక్షణమై, మానవుణ్ణి ఆవహిస్తూ ఉన్నది. దీనితో అతడు క్రమంగా మందబుద్ధైపోతాడు మందబుద్ధి అంటే ఏమిటి? ఒక స్థాయి దాటి ఆలోచించలేకపోవడం, పొట్టపోసుకోవడమే జీవిత పరమార్థమనిపించడం. ఈ కుటుంబాన్ని ఇలా పోషించుకుంటే చాలు, ఈ కన్న పాళ్లను ఇలా ఒక దారికి తెస్తే చాలును, ఇక మన బాధ్యత తీరిపోతుంది అనిపించడం చుట్టూ ఉన్న వారి ఎడల, ఈ సమాజం ఎడల, ఈ మన దేశం ఎడల మీకు బాధ్యత లేదా? అంటే అవన్నీ నాకెందుకు, నేను బాగుంటే చాలదూ అనిపించడం దేశం, సమాజం బాగుంటేనే, మనమూ బాగుంటాం- అని తెలియకపోవడం అలా అని ఎవరైనా తెలియచెప్పినా బోధపడకపోవడం ఏమిటో చెబుతున్నారు, మనకెందుకూ ఈ గొడవలన్నీ, మన బ్రతుకేదో మనది-అనిపించడం ఇవన్నీ మందబుద్ధికి లక్షణాలు అలాగే దైహికమైన అవసరాలే మానవ జీవితానికి అవశ్యకతలు అనిపించడం ఏదో ఇంత కూడూ, గుడ్డా, గూడు, ఆ గూటిలో ఇంత కామసుఖం ఆ సుఖాన్ని అనుభవిస్తూ ఉండగా అనుకోకుండా పుట్టిన బిడ్డలు పుట్టారు కాబట్టి వారిని చూడక ఎలాగూ తప్పదు కనుక చూస్తాడు ఇంతకుమించి ఆలోచించడానికి అతడి మనస్సు ప్రయత్నించదు అతడి బుద్ధి వికసించదు దానితో ఈ సంసారాయ మెందుకు అనిపిస్తుంది ఈ సదాచారమెందుకు అనిపిస్తుంది ఈ యజ్ఞాలూ, యాగాలూ ఎందుకు అనిపిస్తుంది జపతపాలూ, నియమనిష్ఠలూ అనవసరమనిపిస్తుంది పవిత్ర గ్రంథాల అధ్యయనం వల్ల ప్రస్తుతం ఒరిగేది ఏమిటనిపిస్తుంది యోగసాధన, యమనియమాదులు వాటి అవసరం ఇప్పుడేముంది అనిపిస్తుంది ఇంత సంపాదించుకొని, ఏదో ఇంత ఉడకేసుకొని, రోజులు గడవడమే కష్టంగా ఉంటే వీటన్నింటి గురించీ మనమెక్కడ ఆలోచిస్తాం? అనిపిస్తుంది ఇలా మనస్సులోని పై పొరలు ఎప్పుడైతే మూసుకుపోయాయో, బుద్ధి అనే దీపం ఎప్పుడైతే కొడి గట్టిందో-ఇక ఆ మందబుద్ధి పని ఏమవుతుంది? దైహికమైన అవసరాలు చాలు అనుకున్నవాడు ఇక అంతటితో ఆగుతాడా? వాటిలో నియమనిబంధనలను ఉల్లంఘించి వశువు కంటే హీనస్థితిలో పడిపోతాడు అది చాలక క్రమంగా వ్యసనపరుడై కుళ్లిపోతాడు ఆశలే తప్ప ఆశయాలు లేని స్థితి ఉదరపోషణే తప్ప పాత్ర పోషణ ఎరుగని స్థితి మరి అలాంటి స్థితిని దాటి చూడనప్పుడు చూడలేనప్పుడు మనిషి కుళ్ళిపోక ఏమవుతాడు?

కలికాలపు మానవుణ్ణి ఆవరించే మూడవ అవలక్షణం ధైర్యం లేనితనం ధైర్యం చేయలేడు చేసి ఏ నిర్ణయమూ సకాలంలో తీసుకోలేడు ఇంకా అతడెలా ఎదుగుతాడు? జీవితంలో రాణించడం అతనికి అలవాటైపోతుంది జీవితాన్ని సరిదిద్దుకోవలసింది పోయి సర్దుకుపోవడం అలవాటు చేసుకుంటాడు సరిదిద్దుకోవడానికీ, సర్దుకుపోవడానికీ ఎంత తేడా ఉంది? ఏనుగుకూ, ఏనుగకూ ఉన్నంత తేడా ఉంది పైగా ఈ సర్దుకుపోవడమే ఆధ్యాత్మికత అని కూడా అంటాడు ఆధ్యాత్మిక చింతన వల్లనే ఇలా సర్దుకుపోలుగుతున్నానంటాడు ఇలా అనేటప్పటికి అది విన్న మరొకడంటాడు కదా! చూశారా ఆధ్యాత్మిక చింతన మనిషిని చెడగొట్టేస్తోంది అని అతడు చెడిపోతున్నది ఆధ్యాత్మిక చింతన వల్ల కాదు ధైర్యం లేనితనం వల్ల తన ధైర్యం లేని తనానికి అతడు ఆధ్యాత్మికత అనే ముసుగు వేస్తున్నాడు అంతే తాను బాగుపడకపోవటానికి, తన జీవితంలో ఎదుగుదల కానరాకపోవటానికి అతడు రకరకాల కారణాలు చూపెడుతూ ఉంటాడు ఒకసారి గ్రహాలు సరిగా లేవు అంటాడు తప్ప గ్రహాలు నీవు సరిగా లేవని సూచిస్తున్నాయి అంతే! నీవు ధైర్యం చేసి బాగుపడితే అవి సంతోషిస్తాయి-అని చెబితే పాపం అతనికి నమ్మబుద్ధికాదు ఇంకొకసారి ఇదంతా పూర్వకర్మ ఫలం అంటాడు నిజమే ఇప్పుడు సత్కార్యాచరణతో విజృంభించి దానికి జవాబు చెప్పవచ్చు కదా! దాని ప్రభావం నుండి బయటపడవచ్చు గదా! అంటే ధైర్యం చేయలేడు మరొకసారి దైవం నన్ను కరుణ చూడటంలేదు అందువల్ల ఇలా ఉన్నానంటాడు దేవుని కరుణ నీవనుకున్నట్లు ఉండదు అది నన్నిచేతల రూపంలో ఉంటుంది నీవా నన్నిచేతలను సద్వినియోగం చేసికోవడానికి సంసిద్ధుడవు కావాలి అంటే ధైర్యం చేయలేడు ముందుకు సాగడానికి ధైర్యం చాలక, సమాజంలో మార్పురావాలి, దైవం తలచుకోవాలి, కాలం కలిసి రావాలి అంటూ ఉంటాడు అతడు అవి నరే, అవన్నీ నీవనుకున్నట్లే ఒకకూడివా ముందుకు సాగడానికి నీకు ధైర్యం చాలాలి కదా! అంటే-మాట్లాడలేడు

ఇలా అలసత్వం వల్ల కొంత, మందకొడితనం వల్ల మరికొంత, ధైర్యంలేని తనం వల్ల ఇంకొంత కలి యుగపు మానవుడు కుంచించుకుపోతాడు. ఇక సత్త్వగుణస్థితి అంటే ఏమిటో అతనికి కలలోని వార్తగా మిగిలిపోతుంది సత్త్వగుణస్థితిలో మానవుడికి తానంటే ఏమిటో, ఈ సృష్టి అంటే ఏమిటో స్పష్టంగా పొడగడుతుంది దానితో అతడి జన్మసార్థకమవుతుంది. అలాంటి అవకాశం కలి ప్రభావం వల్ల మనిషి కోల్పోతున్నాడు ఇక అతడు రజోగుణ, తమోగుణ దోషాలలో పడి గిలగిలలాడి పోతుంటాడు అలాంటి మానవుడికి కూడా ఈ నా బోధ అందాలి. ఈ నా బోధ బోధపడాలి అతడు కూడ వినేట్లుగా, విని, పరమార్థంవైపుకు మళ్లేట్లుగా నేను బోధించగలనా? ఇంతవరకూ నేను చేసిన కృషి అందుకు అక్కరకు రాగలదా? అంటూ, అనుకుంటూ ఆర్తి చెందుతున్నాడు వ్యాసమహర్షి

శుకయోగి వాక్కులను అలా చెవులార వింటూ ఆర్తి చెందిన వ్యాస భగవానుని రూపాన్ని అలా కనులారా కంటూ, అదో విధమైన అనుభూతిలో అలా ఉండిపోయాడు పరీక్షిన్మహారాజు

-డాక్టర్ మోపిదేవి కృష్ణస్వామి
(క్లుప్తీకరణ: కందర్ప)

అంధులు డ్రైవర్లయితే....!?

అంధులు డ్రైవర్లవటం ఎలా సాధ్యం అనే అనుమానం, ఆశ్చర్యం వెంటనే ఎవరికైనా వస్తుంది కదా! అవును, నిజమే అంధులు కార్లు, స్కూటర్లు నడపటం, సైకిళ్ళు తొక్కటం అంటే మృత్యువును తమ ముంగిటకు కొనితెచ్చుకోవటమే అవుతుంది, ఘోరంగా, హఠాత్తుగా కారు నడపాలనే నరదా అందరికీ ఉంటుంది. కానీ అంధులకు ఈ రకమైన ఆలోచన రావటమంటే మాటలా! కానీ

ఘెరావ్‌లు చెయ్యవద్దు

నెల్లూరు, జూలై 6 (నవవార్త). ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ మాదాల జానకిరాంను ఇటీవల నెల్లూరులో కొందరు యువజన, ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు ఘెరావ్ చెయ్యడాన్ని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ గుంటుపల్లి వెంకటేశ్వర్లుచౌదరి ఒక ప్రకటనలో ఖండించారు కాంగ్రెస్ పార్టీలో అసలు సిసలైన ప్రజాస్వామ్యం వుందని, ప్రతి కార్యకర్తకు ఈ పార్టీలో మాట్లాడే భావస్వేచ్ఛ వుందని, తమ భావాన్ని నిర్భయంగా ప్రకటించుకోవచ్చునని ఆయన తెలిపారు. అయితే ఒక శాసనసభ్యుడి ప్రవర్తన నచ్చని పక్షంలో ఆ పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేయడం, లేక స్వయంగా శాసనసభ్యుడిని కలిసి పరిస్థితి వివరించడం చెయ్యాలి గాని ఘెరావ్ చెయ్యడం మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. ఇందువల్ల కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో చులకన భావం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు పేదప్రజల సంక్షేమం కోసం వున్న కొన్ని పథకాల్ని రద్దుచెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తుందన్న వేదనతో శ్రీ మాదాల జనకిరాం నిర్భయంగా ప్రకటనలు చేసారే గాని, పార్టీకి వెన్నుపోటు పొడవాలన్న ఉద్దేశ్యంతో కాదని ఆయన వెల్లడించారు



గుంటూరుజిల్లా చీరాల సహకార నూలు మిల్లును స్విచ్ ఆన్ చేసి పునః ప్రారంభిస్తున్న రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. రోశయ్య

విముక్తి పథకంక్రింద 1.67 లక్షల పంపిణీ

వర్కూరు, జూలై 6 [నవవార్త] వర్కూరు మండల పరిధిలో విముక్తి పథకం క్రింద 89-90 సంవత్సరానికి నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకొన్న 167 మందికి ధనసహాయం చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీ కె.బి. ఆర్. ప్రసాద్ తెలిపారు

విముక్తి పథకం ద్వారా 167 మందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ఇక్షా 67 వేలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు

వన్ వేలో అధికారయంత్రాంగం

ఉదయగిరి, జూలై 6 :(నవవార్త): నెల్లూరు జిల్లాలో అధికార యంత్రాంగం ఒన్ వే ట్రాఫిక్‌లో నడుస్తోందని బి.జె.పి. నెల్లూరు జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ కె. ఆంజనేయరెడ్డి ఆరోపించారు. సీతారామపురంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాల మంజూరులోను, పక్క ఇళ్ల మంజూరులోను, కార్జుల ఏరివేతలోను, పోలీస్ కేసుల్లోను సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన విధంగా నడుస్తూన్నారని అరచకాలు సృష్టిస్తున్న ఆయన ఆరోపించారు. సీతారామపురం ఓజిలి సబ్ ఇన్‌స్పెక్టర్లు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కలువాయి, చేజర్ల పోలీసుల మండలాల్లో చేధింపులు ఎక్కువయ్యాయని, అక్కడి పోలీస్ స్టేషన్‌లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారాయని ఆయన విమర్శించారు.

పోలీసులు వ్యవహరిస్తున్న ఏకపక్ష వైఖరికి నిరసనగానూ, కాంగ్రెస్ పార్టీ నాయకుల దుష్ట చర్యలకు అరాచకాలకు వ్యతిరేకంగానూ ఆందోళన చేయాలని నిర్ణయించినట్లు ఆంజనేయరెడ్డి ప్రకటించారు త్వరలో తెలుగుగంగ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు తెలిపారు.

మంత్రులున్నా లేనట్టే

నెల్లూరుజిల్లాలో ఇద్దరు మంత్రులున్నా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆంజనేయరెడ్డి అన్నారు. గ్రూపులను అభివృద్ధి చేసుకోనేందుకే సరిపెడుతున్నారని విమర్శించారు. జిల్లాలో ఒక వైపు కరువు, మరొక వైపు తుపాను పరిస్థితులు నెలకొని ప్రజలు నిస్సహాయులై వున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. జిల్లాకు నాలుగుకోట్లరూపాయలు నిధులు మంజూరైనా త్రాగునీటి సమస్య మాత్రం తీరలేదని విమర్శించారు. యుద్ధప్రాతిపదికపై రైతులకు ఇన్‌వెల్ బోర్లను వేయించాలని మంచినీటి ఎద్దడిని తీర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తాను ఆత్మకూరులో ఓడి గెలిచిన శాసనసభ్యుడునని, ఈ కేసు కూడా కోర్టులో విచారణ జరుగుతోందని ఆయన అన్నారు. ఈ కేసులో గెలుపొందే అవకాశాలు ఎక్కువుగా వున్నాయని ఆయన తెలిపారు.

దేవీలాల్ నేడే తిరుమల రాక

తిరుమల, జూలై 6 (నవవార్త): ఈనెల 7వ తేదీ ఉదయం ఉపప్రధాని శ్రీ దేవీలాల్ తిరుపతి రాబోతున్నారు. ఇక్కడి నుండి తిరుమలేశుని అర్చించడానికి తిరుమల చేరుకుంటారు. అనంతరం హెలికాప్టరు ద్వారా మద్రాసుకు వెళతారు.

ప్రజాప్రతినిధుల నోళ్ళు నొక్కే జి.ఒ.

ఉప్పగుండూరు, జూలై 6 (నవవార్త): నిత్యావసర వస్తువుల పంపిణీలో లోపాల గురించి ఆపోర సలహా సంఘాలు చర్చిస్తున్నాయనే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన జి.ఓ. మండల ప్రజాపరిషత్‌లో సర్పంచ్‌లు చర్చించకుండా నిరోధిస్తోందని నాగులుప్పలపాడు మండల అధ్యక్షుడు శ్రీ పాలపర్తి డేవిడ్ రాజు విమర్శించారు. ఈ జి.ఓ. అవినీతి అధికారులకు, బ్లాక్ మార్కెటీర్లకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు నోళ్ళు నొక్కటానికే ఈ జి.ఓ. విడుదల చేశారని ఆయన విమర్శించారు.

నెలకు వెయ్యిరూపాయల జీతం తీసుకుంటున్న ఉద్యోగుల ఆకువచ్చకార్డులను తొలగించకుండా, రోజు కూలిపై జీవితం వెళ్ళబుచ్చుకుంటున్న కుటుంబాలవారికార్డులను రద్దు పరచటం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు.

వెంటనే జి.ఓ.ను ఉపసంహరించుకోవలసిందిగా ఆపోర కమిటీ సభ్యుడు శ్రీ చావా వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు.

రెడ్‌క్రాస్‌చే పేదలకు వస్త్రాల పంపిణీ

ఒంగోలు, జూలై 6 (నవవార్త): స్థానిక రెడ్‌క్రాస్ సంఘ కార్యాలయం భవనంలో 5 వందలమంది స్త్రీలకు, 4 వందలమంది పురుషులకు ఉచితంగా వస్త్రాలను కలెక్టర్ శ్రీ పి. అబ్బన్న పంపిణీ చేసారు. మహారాష్ట్ర నుండి వచ్చిన ఈ వస్త్రాలను రెడ్‌క్రాస్ సంస్థ వారిచే పేదలకు పంపిణీ చేసారు.

కనపడని కొడుకు కోసం ఓతండ్రిఆవేదన

నేలకొండపల్లి, జూలై 6 (నవవార్త) : నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన శ్రీ చట్టు వెంకటేశ్వర్లు తన కుమారుడు కనిపించటంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆయన కథనం ప్రకారం అతని కుమారుడు ఉసేన్(13)ను అదే గ్రామానికి చెందిన గూడవల్లి పూర్ణచంద్రరావు ఇంట్లో జీతానికి కుదుర్చుకొన్నారు. కొంతకాలం గడిచిన తరువాత పూర్ణచంద్రరావు తన అల్లుడైన నరేందర్ గేదెలను మేపేందుకు గాను ఉసేన్‌ను హైదరాబాద్ పంపాడు. ఈ విధంగా పంపి 3 సంవత్సరాలు కావస్తోంది. వెంకటేశ్వర్లు తన కుమారుణ్ణి చూసిరావటానికి ప్రతి 3 నెలల కొకసారి హైదరాబాద్ వెళ్లివచ్చేవాడు. అదేవిధంగా 10 రోజుల క్రితం వెంకటేశ్వర్లు హైదరాబాద్ వెళ్లగా తన కుమారుడు కనిపించలేదని 'నవవార్త'కు వివరించాడు. ఈ విషయం నరేందర్‌ను ప్రశ్నించగా ఉసేన్ గత రెండు నెలలుగా కనిపించటలేదని వెంకటేశ్వర్లుకు చెప్పాడట.

తన కుమారుడు కనిపించడంలేదని నరేందర్ తనకు కబురుచేయలేదని, ఆయన ఈ మధ్య కాలంలో రెండుసార్లు రామచంద్రాపురం వచ్చాడని కనీసం అప్పుడైనా తనకు ఈ విషయం చెప్పలేదని వెంకటేశ్వర్లు బోరున విలపిస్తూ అన్నాడు. అంతేకాకుండా నరేందర్ బాపమరిది బ్రహ్మంకూడా హైద్రాబాద్ వెళ్లివచ్చారని, ఆయనైనా తనకు తెలియజేయలేదని ఆవేదనతో వెంకటేశ్వర్లు అన్నారు.

తన కుమారుణ్ణి పంపి ఉంటారని, ఆ విషయం రామచంద్రపురంలోని నరేందర్ అత్తమామలకు కూడా తెలిసే ఉంటుందనే తన అనుమానాన్ని వెంకటేశ్వర్లు వెలిబుచ్చారు.

నరేందర్‌కు మద్యం సేవించే అలవాటు ఉందని, చెప్పినమాట వినడంకు మద్యం సేవించిన సమయంలో కొట్టిడంటాడని, తగలరానిచోట దెబ్బ తగిలి వుంటుందని వెంకటేశ్వర్లు తన అనుమానం వ్యక్తం చేశారు.

నేలకొండపల్లి ఎస్.ఐ. శ్రీ బి. రవీంద్రనాథ్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆడపిల్లల పట్లవివక్షత చూపటం అన్యాయం

ఒంగోలు, జూలై 6 (నవవార్త) గర్భం ప్రారంభదశలోనే వైద్య పరీక్ష ద్వారా శిశువు వివరాలు తెలుసుకొని, ఆడ శిశువు అయితే గర్భస్రావం చేయించుకోవడం జరుగుతోందని, ఇది చాల అన్యాయమని మహిళా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి మెట్ల రాఘవరాణి మహిళా ప్రతినిధుల సమావేశంలో అన్నారు ఆడపిల్లను కనడం ఆపేస్తే రాబోయే కాలంలో జనాభా అంతం కాగలదని ఆమె అన్నారు

ఆడపిల్ల పుట్టిందని తెలియగానే తల్లితండ్రులకి భారం పెరిగినట్లు భావిస్తున్నారని, అసలు ఆడపిల్ల పుట్టుకనుండే బాదలుపడుతోందని ఆమె అన్నారు ఈ సభకు ప్రధాన వక్తగా విచ్చేసిన రాష్ట్ర మహిళ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి మోటూరు ఉదయం మాట్లాడుతూ స్త్రీలేనిదే సమాజంలేదని, అలాంటిది స్త్రీ తమ హక్కులకోసం చైతన్య వంతురాలై ఉద్యమించాలని కోరారు

ఈ సభకు ప్రకాశం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసారు సభలో రాష్ట్ర మహిళ సంఘం నాయకురాలు కార్యదర్శి శ్రీమతి టి అరుణ, తదితరులు పాల్గొన్నారు

ఉప్పగుండూరులో క్లాసులు బహిష్కరణ

ఉప్పగుండూరు, జూలై 6 (నవవార్త) పుస్తకాలు ధరలు అధికంగా పెరగడం, సరైన సమయంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందకపోవడం వల్ల అనేక యిబ్బందులకు గురౌతున్న దృష్ట్యా ఎస్ ఎస్ ఐ ఆధ్వర్యంలో క్లాసులు బహిష్కరించారు అనంతరం శ్రీ ఆంజనేయులు, శ్రీ పాంపర్తి బాలకోటి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.

తాళ్ళూరులో నూతన పోలీస్‌స్టేషన్

దీమకుర్తి, జూలై 6 [నవవార్త] : ప్రకాశం జిల్లా మండల కేంద్రమైన తాళ్ళూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌ను ఇటీవల ప్రకాశం జిల్లా ఏ.ఎస్ పి శ్రీ సత్తార్ ప్రారంభించారు

అనంతరం జరిగిన సభలో అద్దంకి ఎం.ఎల్.ఏ. శ్రీ జాగర్లమూడి రామచరావు మాట్లాడుతూ తాళ్ళూరు గ్రామంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం పట్ల తమ కృతజ్ఞతలు తెలియచేశారు. ఇంకా ఈ సభలో డి.ఎస్.పి. శ్రీ చంచల బాబు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఐ. గురువారెడ్డి తదితరులు ప్రసంగించారు.

డి.పి.ఆర్.ఓ.గా రాంపుల్లారెడ్డి

తిరుపతి, జూలై 6 (నవవార్త) : స్థానిక రాష్ట్ర సమాచార కేంద్రంలో డివిజనల్ పి. ఆర్. ఓ. గా రాజంపేటకు చెందిన శ్రీ కె. రాంపుల్లారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి డివిజనల్ పి. ఆర్. ఓ. డా. ఎస్. విజయకుమార్ జమ్మలమడుగుకు బదిలీ అయ్యారు.

సినీనటుడు తూనుగుంట వెంకటేశ్వర్లు

సినీ నటుడు తూనుగుంట మృతి

ఒంగోలు, జూలై 6 : (నవవార్త): ప్రముఖ రంగస్థల, సినీనటుడు శ్రీ తూనుగుంట వెంకటేశ్వర్లు ఒంగోలులో మృతి చెందారు. శ్రీ తూనుగుంట వందలాది సాంఘిక నాటకాలు, ఎర్రమల్లెలు, యువతరం కదిలింది, వందేమాతరం లాంటి సినిమాల్లో నటించారు.

శ్రీ తూనుగుంట మృతి పట్ల రంగస్థల కళాకారుల సంఘం కన్వీనరు శ్రీ గాండ్ల వెంకట్రావు, సినీ రచయిత శ్రీ పారవాదరావు సంతాపం తెలిపారు.

నకిలీ నక్సల్స్ అరెస్టు

భద్రాచలం, జూలై 6 (నవవార్త) నక్సలైట్లమని చెప్పుకుతిరుగుతున్న ముగ్గురు నకిలీ నక్సలైట్లు కటకటాల వెనక్కి వెళ్ళిన సంఘటన తెలిసింది.

భద్రాచలంకు 20 కి మీ దూరంలో వున్న గొరిదేవి పేట అనే గ్రామంలో నల్లపు రాజేశ్వరరావు అనే రైతు ఇంటికి జూన్ 17న రాత్రి శ్రీ చెట్టువల్లి వెంకటేశ్వర్లు, శ్రీ కవులూరి చంగయ్య, శ్రీ ముల్కల పల్లి బాబు అనే యువకులు వెళ్ళి తాము నక్సలైట్లమని చెప్పి బెదిరించి రు. 1000 అడగా, అతనివద్ద అంతసొమ్ము లేకపోవటంతో వున్న రు. 230 ఇచ్చారు. ఆ సొమ్మును తీసికొని నకిలీ నక్సలైట్లు పరారీ అయ్యారు.

ఈ సంఘటనపై రైతుకు అనుమానం రావడంతో జూన్ 22న భద్రాచలం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసాడు. పోలీసులు ఆ ముగ్గురిని చాకచక్యంగా జూలై 3న పట్టుకున్నారు. వారివద్ద వున్న సామాగ్రిని స్వాధీనపరుచుకుని కోర్టులో హాజరుపరిచినట్లుగా పోలీసులు తెలిపారు.

మహిళను రక్షించిన అగ్నిమాపకదళం

భద్రాచలం, జూలై 6 [నవవార్త] : గోదావరి నదిలో ఒక మహిళ ఆత్మహత్యకై పూనుకోగా ఆమెను అగ్నిమాపక దళం వారు రక్షించినట్లు తెల్సింది.

ఒక మహిళ (38) గోదావరి నదిలో కొట్టుకుపోవటం అటుగా వెడుతున్న ఆటో అతను చూసి అగ్నిమాపక దళం వారికి చెప్పగా వారు హుటాహుటిన వెళ్ళి దాదాపు 3 కిలోమీటర్ల దూరంలో నీటి ప్రవాహంలో కొట్టుకొని పోతున్న ఆమెను రక్షించి స్థానిక ఆసుపత్రిలో చేర్పించినట్లుగా అగ్నిమాపక దళం వారు తెలిపారు.

అయితే ఆమె అపస్మారక స్థితిలో ఉండటం వల్ల ఆమె వివరాలు తెలియలేదని పోలీసులు తెలిపారు.

10నుండి అంగన్‌వాడి కార్యకర్తల ధర్నా

నెల్లూరు, జూలై 6 (నవవార్త): నెల్లూరు జిల్లాలోని అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు ఈనెల 10వ తేదీ నుండి ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు పి.ఐ.టి యు కార్యదర్శి శ్రీ ఎన్. కృష్ణయ్య తెలిపారు ఈ ధర్నా కార్యక్రమం పి ఐ టి యు ఆధ్వర్యంలో జరుగుతుంది. అంగన్‌వాడిలో పని చేసే కార్యకర్తలకు, సహాయకులకు గత ఐదు మాసాలుగా జీతాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఈ ధర్నా చేయనున్నట్లు ఆయన తెలియచేశారు

20 బస్తాల పేరుశనగ పట్టివేత

వెంకటగిరి, జూలై 6 (నవవార్త): వెంకటగిరి నుండి నగిరికి అక్రమంగా 20 బస్తాల పేరుశనగ విత్తనాలు రవాణా చేస్తున్న ఒక లారీని నిమా పోలీసులు బుధవారంనాడు పట్టుకున్నారు. లారీ డ్రైవర్ మణిని ఆరోజే అదుపులోకి తీసుకున్నారు నెల్లూరు నిమా పోలీసుల అడిషనల్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో లారీని స్వాధీనపర్చుకున్నారు.

కొత్త పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవం

దీమకుర్తి, జూలై 6 [నవవార్త] ప్రకాశం జిల్లాలో మండల ప్రధాన కేంద్రమైన సంతనూతలపాడు ఆర్.ఐ. కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌ను ఒంగోలు పి.ఐ. శ్రీ బి. మురళి ఇటీవల ప్రారంభించారు.

ఎస్.ఐ.గా కె. వీరయ్య, ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, మరో నలుగురు కానిస్టేబుల్స్‌ను నియమించారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ. శ్రీ ఎన్. పేరయ్య, సర్పంచ్ శ్రీ ఎన్. నరసింహస్వామి పాల్గొన్నారు.

నెల్లూరులో విద్యార్థుల తరగతుల బహిష్కరణ

నెల్లూరు, జూలై 6 (నవవార్త) : నెల్లూరులోని 16 హైస్కూళ్ళకు చెందిన విద్యార్థులు గురువారం సమ్మె చేసారు. హైస్కూల్స్‌లోని విద్యార్థులకు వెంటనే ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్ని, నోట్ పుస్తకాల్ని సరఫరా చెయ్యాలని, పెరిగిన నోట్ పుస్తకాల ధరల్ని తగ్గించాలని కోరుతూ వారు సమ్మె జరిపారు.

విద్యార్థులు ప్రదర్శనగా వెళ్ళి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ప్రీతిసుధాన్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర వ్యాపితంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా ఈ సమ్మె జరిగింది.

జిల్లాలోని వీడవలూరు, వెంకటగిరి, కొడవలూరు మండలాల్లోని పలుగ్రామాల్లో విద్యార్థులు కూడా తరగతులు బహిష్కరించినట్లు ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థి సంఘ నాయకులు తెలిపారు.

విప్లవోద్యమాలకుపీపుల్స్‌వార్ చర్యలవల్ల విఘాతం

ఒంగోలు, జూలై 6 (నవవార్త): రాష్ట్రంలో పీపుల్స్‌వార్ అనుసరిస్తున్న విధానాలు విప్లవోద్యమాలకు తీవ్ర నష్టం కల్గిస్తుందని, వ్యక్తుల్ని చంపటం, ఆస్తులను ధ్వంసం చేయటం విప్లవచర్యలు కాజాలవని పీపుల్స్‌వార్ చేస్తున్న చర్యలు ఓర్రరిజం తప్ప మార్క్సిజం ఎంత మాత్రం కాదని, రాష్ట్ర పి.డి.ఎస్.యు. అధ్యక్షుడు శ్రీ చిట్టిపాటి వెంకటేశ్వర్లు విమర్శించారు.

రాడికల్స్ ఈనాడు విద్యార్థి సమస్యలు పట్టించుకోవలసిందిపోయి, విద్యార్థి సమస్యలపై పోరాడే నాయకులను హత్య చేస్తుందని ఆయన అన్నారు. రాడికల్స్ శత్రువులెవరో, మిత్రువులెవరో కూడా తెలుసుకోలేకపోతున్నదని ఆయన అన్నారు.

పీపుల్స్‌వార్ విధానాలు ఇప్పటికే బాగా ముదిరి ప్రజాకోర్టుల పేరుతో అమాయకులను హింసించటం ఎక్కువైనవని, వీరి విధానాలు మార్చుకోకపోతే, వారు తీవ్ర నష్టాలకు గురికాక తప్పదని శ్రీ చిట్టిపాటి హెచ్చరించారు.

వంగవీటిమోహనరంగా జయంతి సందర్భంగా కావలిలోని రంగాయువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు డాక్టర్ ఇందిరమ్మ ద్వారా పళ్లు, రొట్టెలు పంపిణీ చేసారు.

'సీమ'ఉద్యోగుల్ని పంపివేయాలి

నెల్లూరు, జూలై 6 (నవవార్త): నెల్లూరు జిల్లాలో ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న రాయలసీమ జోన్ ఉద్యోగుల్ని వెంటనే ఇక్కడ నుండి పంపివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం స్థానిక దర్గామిట్టలో వున్న అతిథిగృహంలో సైనాప్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ఆర్ వి కృష్ణయ్యను యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఘెరావ్ చేశారు

ఈ కార్యక్రమానికి యూత్‌కాంగ్రెస్ నాయకుడు శ్రీ శ్రీధరరెడ్డి నాయకత్వం వహించారు. రాయలసీమ జోన్ ఉద్యోగులకు ఇచ్చే విధంగా ప్రమోషన్లు నెల్లూరు జిల్లాలోని ఉద్యోగులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు నెల్లూరు జిల్లాలో పనిచేసే రాయలసీమ ఉద్యోగుల్ని ఇక్కడనుండి పంపివేయకపోతే ఆందోళనా కార్యక్రమాల్ని ఉధృతం చెయ్యడమే కాకుండా, అవసరమైతే ప్రత్యక్ష చర్యలకు దిగవలసి వస్తుందని శ్రీ శ్రీధరరెడ్డి హెచ్చరికచేశారు అధికారులు నెల్లూరుజిల్లా ఉద్యోగులపై పక్షపాతధోరణి అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు రాయలసీమలో పనిచేసే నెల్లూరు జిల్లాకు చెందిన ఉద్యోగుల్ని ఆ ప్రాంతంవారు దౌర్జన్యంగా పంపించి వేశారని, అలాగే రాయలసీమకు చెందినవారు నెల్లూరు జిల్లాలో వుండటం తగదని, వారిని పంపేంతవరకూ పోరాటం చెయ్యడానికి తాము సంసిద్ధంగా వున్నామని ఆయన స్పష్టం చేశారు

నెల్లూరుజిల్లాలో పనిచేసే రాయలసీమ ఉద్యోగులను నెలరోజుల్లో పంపించివేయడం జరుగుతుందని పే అండ్ అకౌంట్స్ శాఖ డైరెక్టర్ శ్రీ ఆనంద మూర్తి ప్రదర్శకులకు హామీ ఇచ్చారు పే అండ్ అకౌంట్స్ సెక్షన్‌లో పనిచేసే నెల్లూరు జోన్‌కు చెందిన ఉద్యోగులకు ప్రమోషన్ ఇస్తామని కూడా ఆయన తన హామీలో తెలిపారు. ఇతర శాఖల్లో పనిచేసే రాయలసీమకు చెందిన ఉద్యోగుల్ని పంపించే విషయాన్ని ప్రభుత్వానికి తెలుపుతామని ఆయన ప్రదర్శకులకు తెలిపారు

పనులు పూర్తయినా రికార్డు కావటంలేదు

పైరా, జూలై 6 [నవవార్త] : రోజ్‌గార్ పనులు పూర్తయినప్పటికి మెజర్‌మెంట్స్ పుస్తకంలో పనులు రికార్డు కానందున తాము అనేక ఇబ్బందులకు గురౌతున్నట్లు పైరా మండలంలోని పలుగ్రామాల సర్పంచులు ఆందోళన వ్యక్తం చేసారు రోజ్‌గార్ నిధులతో వివిధ పనులను చేపట్టానికి ప్రణాళికను తయారు చేసినా దాని గురించి పట్టించుకోలేదని వారు ఆరోపించారు ఈ పనులను పర్యవేక్షించి తగ్గిన సూచనలివ్వాల్సిన ఇంజనీరింగ్ అధికారి వారానికి రెండుసార్లు వస్తున్నారని, వారు తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు తాము చేపట్టిన పనులకు తగిన సూచనలు ఇచ్చేటట్లు చూడాలని వారు కోరారు

బేస్తవారిపేటలో రైతుకూలీ సభలు

ఒంగోలు, జూలై 5 (నవవార్త): రైతుకూలీ ప్రకాశం జిల్లా ప్రథమ మహాసభలో బేస్తవారిపేటలో జరిగాయి. జిల్లాలోని అన్ని ప్రాంతాలనుండి రైతులు, విద్యార్థులు, రైతు కూలీలు, మహిళలు, ఈ సభల్లో పాల్గొన్నారు. వర్షం జల్లుపడుతున్నా శ్రీ గద్దర్‌ను చూడటానికి పేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. ఈ సభల్లో వెలుగొండ పథకాలను అమలుపరచాలని, నీటితీరువాను రద్దు చేయాలని, ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, చీరాలలో నిర్మిస్తున్న కారంచేడు మృతవీరుల స్మారక స్తూపం నిర్మాణానికి ప్రభుత్వం ఆటంకాలు కల్పించరాదని తీర్మానించటం జరిగింది.

కొమ్మమూరుకాలువకు మోక్షంలేదా?

ఉప్పగుండూరు, జూలై 6 (నవవార్త): కొమ్మమూరు కాలువ ఆయుకట్టు పరిధిలో వున్న భూములకు నీరు అందక రైతులు అనేక యిబ్బందులు పడుతున్నారు. ఈ కాలువను నంతరావూరునుండి ఉప్పగుండూరు వరకు పొడిగించి 25 సంవత్సరాలు కావస్తున్నప్పటికి భూములకు నీరు అందక భూమి సాగుకు నోచుకోలేకపోతున్నారు. దీని మూలంగా వందలాది ఎకరాల భూమి బంజర్లుగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కొమ్మమూరు కాలువ క్రింద సుమారు 75 వేల ఎకరాలు సాగులోవున్నాయి.

ఎత్తిపోతల పథకం క్రింద 20 వేల ఎకరాల భూమి సాగుబడిలో వుండగా, ప్రైవేటు పంపింగ్ స్కీము క్రింద 15 వేల ఎకరాల భూమి సాగుబడిలో వుంది. అయితే ఆయకట్టుకు నీరువదులుతున్నప్పటికి కొంత భూమికి నీరు అందటం లేదు. ఇందుకు కారణం అనధికారంగా నీటి వినియోగం నీటి పారుదల సిబ్బంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడమేనని రైతు కూలి సంఘం నాయకులు శ్రీ ఎన్. శేషయ్య తెలిపారు.

ఎన్నో సంవత్సరాల నుండి మేజర్స్, మైనర్ కాలువలలో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవటం, అధికారులు కాంట్రాక్టులతో కుమ్మక్కై నీరు వదలకపోవడం మరో కారణమని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజను దగ్గర పడటంలో ఈసారైన సాగు చేసుకునేందుకు నీరు అందుతుందో లేదో నని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి సాగు చేసుకునేందుకు నీరు అందేటట్లు చూడాలని అధికారులకు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రకాశంజిల్లాలో వెంకయ్యనాయుడు పర్యటన

ఒంగోలు, జూలై 6 (నవవార్త): ప్రకాశం జిల్లాలో ఇటీవల సంభవించిన తుఫానుకు దెబ్బతిన్న ప్రాంతాలలో ఈనెల 9, 10, 11న రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ యం. వెంకయ్యనాయుడు పర్యటిస్తారని జిల్లా బి.జె.పి. కార్యదర్శి శ్రీ డి. మాణిక్యాలరావు తెలిపారు.

సన్మాన కార్యక్రమం

అమెరికా ప్రభుత్వ ఆహ్వానంపై ఆదేశంలో పర్యటించి, ఇటీవలే స్వదేశానికి తిరిగివచ్చిన, రాష్ట్ర బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ యం. వెంకయ్యనాయుడిని, పలువ్యాపార, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఈనెల 8న సన్మానిస్తున్నట్లు స్థానిక బి.జె.పి. నాయకులు శ్రీ బి. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక ఫ్యాన్సీ, గూడ్సు మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరుగుతుందని ఆయన తెలిపారు.

గిరిజన హాస్టల్ దుస్థితి

ఇల్లెందు, జూలై 6 (నవవార్త) గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన డి ఎస్ టి హాస్టల్‌లో సౌకర్యాలు కరువైనందువల్ల విద్యార్థులు ఇక్కట్లకు గురౌతున్నారని పట్టణ పి.డి ఎస్ యు ప్రధాన కార్యదర్శి శ్రీ సీతారామయ్య అన్నారు

ఈ హాస్టల్‌లో మొత్తం 120 మంది విద్యార్థులున్నారు వారికి వాలి నన్ని ప్లేట్లు, గ్లాసులు, జగ్గులు లేవు హాస్టల్లో 10 మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటిని శుభ్రపరిచేది లేక దుర్గంధభూయిష్టంగా ఉన్నాయి ఫ్యాన్లు వున్నా పనిచేయవు లైట్లు ఉండీ వెలగవు అని ఆయన విమర్శించారు

వెంటనే అధికారులు కలుగజేసుకొని హాస్టల్ స్థితికి మెరుగువరచాలని లేని పక్షంలో ఆందోళన చేపట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు

శ్రీ బర్ల వెంకటేశ్వరరావును దుశ్శాలువతో సన్మానిస్తున్న కె. మాణిక్యరావు

చేసిన సేవలను ప్రజలు మరువరు

పర్చూరు, జూలై 6 (నవవార్త) పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు సేవలను ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని చినాంతలపాడు గ్రామ సర్పంచ్ శ్రీ పి శివారెడ్డి అన్నారు ఇటీవల గ్రామ పంచాయితీ గ్రామీణాధికార పదవీ విరమణ చేసిన యూత్ గ్రామీణాధికార పదవీ విరమణ చేసిన శ్రీ బర్ల వెంకటేశ్వరరావుకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సభకు శ్రీ శివారెడ్డి అధ్యక్షత వహించారు ఈయనను ఉలవపాడు గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి శ్రీ కె మాణిక్యాలరావు ఘనంగా సన్మానించారు ఈ సభకు అనేక మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు పాల్గొని శ్రీవెంకటేశ్వరరావును సన్మానించారు

అనంతరం శ్రీ వ

బోఫోర్స్ కేసులో ముఖ్య పరిణామం
ఆర్డ్‌బోను ప్రశ్నించనున్న సి.బి.ఐ

న్యూఢిల్లీ, జులై 6 : బోఫోర్స్ కంపెనీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మార్టిన్ ఆర్డ్‌బోను ప్రశ్నించడానికి అనుమతించాలని సి.బి.ఐ. చేసిన ముఖ్యమైన అభ్యర్థనను స్వీడిష్ ప్రభుత్వం ఒంగి రించింది.

స్వీడన్‌కు సి.బి.ఐ. పంపిన అభ్యర్థన పత్రంలో ప్రదానమైన విజ్ఞప్తి ఇదే.

బోఫోర్స్ ముడుపుల మంత్రకోణంలో అసలు రహస్యాలు తెలిసిన వ్యక్తి మార్టిన్ ఆర్డ్‌బో అయిన ప్రాముఖ్యత డైరీలు పరిశోధకులకు ఎంతో విలువైనవి.

స్వీడిష్ అధికారులు స్వయంగా బోఫోర్స్ కేసును తిరిగి దేవిస్తాలన్న సి.బి.ఐ అభ్యర్థనను పరిశీలించవలసిందిగా స్వీడిష్ చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్టాక్‌హోంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆఫీసు అదేశించినట్లు సి.బి.ఐ. ప్రతినిధి ఒకరు చెప్పారు.

స్వీడిష్ అధికారుల నిర్ణయాన్ని స్టాక్‌హోంలోని భారత రాయబారికి బుధవారంనాడు తెలియజేశారు.

భారత్ ప్రభుత్వం నియోగించడం వల్ల 1988 జనవరిలో ఈ వ్యవహారంలో ప్రాథమిక దర్యాప్తును పబ్లిక్ ప్రాసిక్యూటర్ లాన్స్‌మింగ్ రెక్స్ నిలిపివేసారు. అయితే ఇదివరకు స్వీడిష్ అధికారులు తిరిగి దర్యాప్తు ప్రారంభించవచ్చు.

భారతదేశంతో సహకరించడానికి స్విస్ అధికారులు ఇదివరకే రాష్ట్రానికి తేలియజేసి, ఇందుకు సంబంధించి పలు స్విస్ బ్యాంకులను స్తంభింపచేశారని స్వీడిష్ అధికారులు తెలియజేసింది.

బాల్ అధ్యక్షత తేలను జూన్ 29న స్వీడన్ చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్టాక్‌హోంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ అధారిటీకి పరిశీలనార్థం సమర్పించారు.

బోఫోర్స్ ముడుపుల సుడిగుండం కనుక్కొని ముడుపులందుకున్న వారి పేర్లను కాచిపెట్టేందుకు స్వీడిష్ అధికారులు పట్టు పరమైన నిర్ణయం అందిస్తారని భారత్ ఆశిస్తోంది.

తాము ఎప్పుడు స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలను, సాక్ష్యాధారాలను భారత్ దర్యాప్తు బృందానికి యిచ్చడానికి స్వీడిష్ అధికారులు సిద్ధం ఇవ్వవలసి వుంటుంది.

స్వీడిష్ జాతీయ ఆడిట్ బ్యూరో పూర్తి నివేదిక ఇదివరకే భారత్ ప్రభుత్వానికి చేరింది.

1987 ఆగస్టు 19న శ్రీ లార్స్ ఎంగ్‌క్విస్ ఈ వ్యవహారంపై దర్యాప్తుకు ఆదేశించారు. బోఫోర్స్ శతఘ్నుల వ్యవహారంలో పలువురు ముడుపులందుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

1987 నవంబరు 4న స్వీడిష్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మార్టిన్ ఆర్డ్‌బో డైరీలో సంక్షిప్త రూపంలో పలువురి పేర్లు బోఫోర్స్‌కు సంబంధించినవని సి.బి.ఐ. వర్గాలు తెలిపాయి. ఆర్, జి, సి, క్యు, హెచ్, సిలో, పోస్‌సన్స్, విలో, యిన్నో, జి.పి.హెచ్. వంటి సంక్షిప్త రూపంలోని పేర్లు ఆర్డ్‌బో డైరీలో పేర్కొనబడున్నాయి.

'దళ్' కార్యవర్గం ఖరారులో ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, జులై 6 :: పార్టీ కార్యవర్గ సభ్యుల నియామకం విషయంలో జనతాదళ్ చివరి పరిస్థితిని ఎదుర్కొంటోంది. పార్టీ పదవులను కొంతమంది నిరాకరిస్తున్నారు.

పార్టీ ఉపాధ్యక్ష పదవిని శ్రీ సురేంద్రమోహన్ నిరాకరించారు. మహారాష్ట్ర జనతాదళ్ అధ్యక్షురాలు శ్రీమతి మృణాలినిగోరె ఈ పదవిలో నియమింపబడే అవకాశం ఉంది.

పార్టీ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి అధికార ప్రతినిధి శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి కూడా పదవిలో తిరిగి నియమింపబడేందుకు అంగీకరించడంలేదు. అయితే పరిస్థితిని అధిష్టానవర్గం ఎలాగైనా చక్కదిద్దాలని తిరిగి ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశాలున్నాయి.

పార్టీ పదవుల భర్తీ విషయం గురించి అధ్యక్షుడు శ్రీ ఎన్.ఆర్. బొమ్మయ్ సీనియర్ నాయకులతో ఇంకా చర్చలు జరుపుతూనే ఉన్నారు.

పార్లమెంటరీ బోర్డు చైర్మన్, ప్రధాన కార్యదర్శి పదవులను ఎత్తివేయాలని తుది నిర్ణయంతీసుకున్నట్లు తెలియవచ్చింది. అయితే ఈ విషయమై లాంఛనప్రాయమైన ప్రకటన మాత్రం ఇంకా వెలువడవలసి ఉంది. ఈ పదవులను ప్రస్తుతం శ్రీ దేవీలాల్, శ్రీ అజిత్‌సింగ్ నిర్వహిస్తున్నారు.

పార్టీ ఉపాధ్యక్ష పదవిని తాను అంగీకరిస్తే పత్రికలకు వ్యాసాలు వ్రాయడం ద్వారా తనకు ఆదాయం అధికంగా లభించే అవకాశం పోతుందనే అభిప్రాయంతో శ్రీ సురేంద్రమోహన్ ఈ పదవిని నిరాకరిస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని ఎత్తివేయాలనే ప్రతిపాదన పట్ల శ్రీ జైపాల్ రెడ్డి విముఖంగా ఉన్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో శ్రీ బొమ్మయ్‌కు అనుకూలంగా రంగం నుండి తప్పుకునేందుకు అంగీకరించిన శ్రీ రెడ్డికి ఈ పదవి ఇవ్వజూపినట్లు ఆ వర్గాలు చెప్పడించాయి.

పార్టీ పార్లమెంటరీ బోర్డు ప్రస్తుత స్వరూపాన్ని ఇలాగే కొనసాగించడం జరుగుతుందని అయితే అత్యున్నత విధాన నిర్ణాయక సంఘం అయిన రాజకీయ వ్యవహారాల సంఘాన్ని మాత్రం పునర్వ్యవస్థీకరించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఆరు లేదా ఏడుగురు ప్రధాన కార్యదర్శులను నియమించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ పదవులలో ఇంతవరకు శ్రీ రెడ్డి, శ్రీ యశ్వంత్ సిన్హా, శ్రీ ఎస్.పి. మాలీయాల నియామకం ఖరారైందని ఆ వర్గాలు తెలిపాయి.

అయితే శ్రీ రఘుదాక్కర్‌ను ప్రధాన కార్యదర్శిగా కొనసాగించడం పట్ల కొన్ని వర్గాలు విముఖతతో ఉన్నట్లు తెలిసింది. మైనారిటీలకు ప్రాతినిధ్యం ఒక కల్పించాలనే ఉద్దేశ్యంతో శ్రీ జావేద్‌కు చోటు కల్ప

మొండివైఖరిసాగితేపోరాటం

గుంటూరు,జులై 6 :(నవవార్త): ఉద్యోగుల ఎడ ఆంధ్రా బ్యాంకు యాజమాన్యం మొండివైఖరి అవలంభిస్తున్న దని ఆంధ్రా బ్యాంకు ఆఫీసర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు దుయ్యబట్టారు. ఇక కోరపా బ్యాంకు వర్క్‌మెన్ ప్రాంతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఆఫీసర్స్ సంఘం అధ్యక్షులు శ్రీ లక్ష్మయ్య గిన పక్షంలో తగిన విధంగా పోరాటం సాగిస్తామని హెచ్చరించారు.

ఇటీవల ఇ.ఎ.డి శ్రీ రాజేంద్ర మాట్లాడుతూ స్థానిక యాజమాన్యం ఉద్యోగులను క్షమాపణలతో బుజ్జగిస్తున్నదని ఉద్యోగులపై దేనిని సహించేదానికి ఎలాంటి అభ్యంతరమున్నారు.

సభలో కేంద్ర మాజీమంత్రి శ్రీ రాజేష్ పైలట్, ఎం.పిలు శ్రీ చాలా రెడ్డి, శ్రీ కావూరి సాంబశివరావు, ఎం.ఎల్.ఏ. శ్రీ కన్నాలక్ష్మీనారాయణ, స్వాగతోపన్యాసం చేశారు.

రీజినల్ కన్వీనర్ శ్రీ రాజేంద్ర మాట్లాడుతూ స్థానిక యాజమాన్యం ఉద్యోగులను క్షమాపణలతో బుజ్జగిస్తున్నదని ఉద్యోగులపై దేనిని సహించేదానికి ఎలాంటి అభ్యంతరమున్నారు.

సభలో కేంద్ర మాజీమంత్రి శ్రీ రాజేష్ పైలట్, ఎం.పిలు శ్రీ చాలా రెడ్డి, శ్రీ కావూరి సాంబశివరావు, ఎం.ఎల్.ఏ. శ్రీ కన్నాలక్ష్మీనారాయణ,



ఆంధ్రా బ్యాంక్ ఆఫీసర్స్ హెచ్చరిక

వర్క్‌మెన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజారత్నరెడ్డి, అధ్యక్షులు శ్రీ కె. రాజు, యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.కె. ప్రసాద్, శ్రీ జి.వి.ఆర్. ప్రసాదరావు, ఆఫీసర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పి.వి.ఎస్. శివప్రసాద్ ప్రసంగించారు.

శ్రీ రాజేంద్ర రాజ్యల్ కార్యదర్శిగా ఎన్నికైనారు. శ్రీ జి.వి.ఆర్. ప్రసాద్‌రావు వందన సమర్పణ చేశారు.

త్రిపురలో మతోన్మాదం రెచ్చగొట్టే యత్నం

అగర్తల, జులై 6 రాష్ట్రంలో మత ఉద్రిక్తతను రెచ్చగొట్టడానికి కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నాయని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ సుధీర్‌రంజన్ మజుందార్ అన్నారు కొన్ని స్వార్థపరమైన పార్టీలు దీనినొక సమస్యగా చేయాలని చూస్తున్నాయని, వారిపై కఠినమైన చర్య తీసుకొనటం జరుగుతుందని నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు

ఉత్తరప్రాంత జిల్లాలో ఇటీవల రెండు సంఘటనలు జరిగినట్లు తెలియవచ్చిందని, ప్రభుత్వం తక్షణం చర్య తీసుకున్నదని ఒక వర్గానికి చెందిన కుటుంబ సభ్యుడిని దూషించినందుకు పోలీసు కానిస్టేబుల్‌ను సస్పెండుచేసినట్లు ఆయన చెప్పారు.

చొరబాటును నిరోధించి, గిరిజనులను రక్షించేందుకు గిరిజన స్వయంప్రతిపత్తి జిల్లా మండలి ప్రాంతంలో అంతర్గత మార్గదర్శక క్రమబద్ధ చర్యను ప్రవేశపెట్టాలన్న సి. పి. ఎం. డిమాండును ఆయన విమర్శిస్తూ అనుచితమైన డిమాండు చేస్తూ, సమర్థించడం ద్వారా ఒక జాతీయ పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడయిన శ్రీ నృపేన్ చక్రవర్తి ఆకస్మికంగా ప్రాంతీయ పార్టీల ముఖ్య పాత్రధారి కావడం విచారకరమని ఆయన అన్నారు.

అవి వారి విషయాలు

మధురై,జులై 6 ఎల్.టి.టి.ఇ తో చర్చలను పునరుద్ధరించడానికి శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ఆర్ ప్రేమదాస పెట్టిన షరతులు ఎల్.టి.టి.ఇ.కి, శ్రీలంక ప్రభుత్వానికి సంబంధించిన విషయాలని

కరుణానిధి

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కరుణానిధి గురువారం ఇక్కడ తెలియజేశారు.

చర్చలను పునరుద్ధరించడానికి ఎల్.టి.టి.ఇ. ముందుగా ఆయుధాలు అప్పగించాలని శ్రీ ప్రేమదాస చేసిన ప్రకటన గూర్చి ప్రశ్నించగా ఈ విషయం గురించి తాను వ్యవహరించదల్చుకోలేదని శ్రీ కరుణానిధి తెలిపారు

ఈశాన్య శ్రీలంకలో పెరుగుతున్న హింసాకాండ గురించి, అక్కడ తమిళులు ఎదుర్కొంటున్న ఆహార కొరత గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చెందుతున్నాయని ఆయన తెలిపారు

ఈశాన్య శ్రీలంకలో మళ్లీ భారత

గాంధీ శాంతి సంస్థ కార్యదర్శి కృష్ణస్వామి

న్యూఢిల్లీ, జులై 6 స్వాతంత్ర్య సమరయోధుడు, ఆచార్య జె.బి. కృపాలానీ సన్నిహితుడు శ్రీ ఎస్ కృష్ణస్వామి నేడు గాంధీ శాంతి సంస్థకు కార్యదర్శిగా ఎన్నికయ్యారు ఈ సంస్థకు గత రెండు దశాబ్దాలుగా సేవలందించిన శ్రీరాధాకృష్ణ రాజీనామా చేయడంతో శ్రీ కృష్ణస్వామిని ఎన్నుకున్నారు

ఆర్.ఎస్.యు. ఆధ్వర్యాన 10న ప్రదర్శనలు

గుంటూరు,జులై 6 నవవార్త) పోటు, పార్శ్వ పుస్తకాల కొరత తీర్చి సకాలంలో తగ్గింపు ధరలతో విద్యార్థులకందించాలని, శాశ్వత పాఠశాల భవనాలను నిర్మించాలని, టీచర్స్ కొరతను తీర్చాలన్న డిమాండ్లపై ఆర్ ఎస్ యు ఈనెల 10న రాష్ట్ర వ్యాప్తంగా తరగతుల బహిష్కరణ, ధర్నా, ఘెరావ్, రాస్తారోకో, ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించినట్లు రాడికల్ విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వి శ్రీకాంత్ తెలిపారు ఆరోజు వలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు

హరనాథ్ బాబా ఏకాహం

పిడుగురాళ్ల, జులై 6 (నవవార్త) స్థానిక కుసుమహరనాథ బాబా దేవాలయంలో వార్షికంగా జరుగుతున్న 'ఏకాహం' శ్రీ కట్టమూరి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది

ఆరోజంతా విరామం లేకుండా హరనామబాబా నామ సంకీర్తన నిర్వహించబడింది శ్రీ దిట్టకవి 'రుక్మిణీ కల్యాణం' పురాణ కాలక్షేపం చేశారు

ఇక తూర్పు జర్మన్ థియేటర్‌లు ఖాళీ!

బెర్లిన్, జులై 6 :: ఆదివారం నాడు ఉభయ జర్మనీలు ఆర్థిక, ద్రవ్యపరంగా విలీనం అయినందుకు ఒక పరిణామంగా, రకరకాల ప్రదర్శనలు, నిర్వహించబడే థియేటర్‌లకు సంగీత కచ్చేరీశాలలకు, "ఆపెరా హౌస్"లకు వచ్చే 50 లక్షల మంది ప్రేక్షకులూ, శ్రోతలూ, ఇక వాటి జోలికి పోరనీ, టికెట్లధర లోగడ వున్నదానికంటే 2.5 డాలర్ లనుంచి 25 డాలర్‌లకు సమానమైన దరకు పెరగటం యీ మారిన పరిస్థితులలో జరుగుతుందనీ, థియేటర్‌లవారు వాపోతున్నారు.

థియేటర్‌లకు, అందులో ప్రదర్శనలకు, ఇప్పటివరకు ఇస్తూవుండే సబ్సిడీ ఆపివేసిన పర్యవసానంగా వాటిలో చాలా వరకు మూసివేయబడటం తప్పనిసరి అని, తూర్పు జర్మన్ థియేట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు విలీ ఖర్ల గోష్టిలో ఇటీవల పేర్కొనటం బట్టి తూర్పుజర్మన్ థియేటర్‌లకు యీ ఉభయ జర్మనీల ఆర్థిక విలీనంవలన తక్షణం కల్గిన నష్టం ఎంతవుందో బాగా అర్థం అవుతుంది. మారు వచ్చే ఆదాయాలు లోగడ సంవత్సరాల కంటే 50 శాతం తగ్గిపోతుంది" అని ఆయన వివరించారు. ఇదనుంచి "ఆపెరాలు సంగీత భరిత నృత్యాంత నాటికలూ, చెర్రెటీ షోలు, తదితర నాటికలు తమ మనుగడ కొనసాగటానికి ప్రేక్షక మహాశయులకోసం పోరాటం సాగించవలసి వుంటుంది.

"రిపజిగ్ ఆపెరా" బెర్లిన్‌లోని "ఆపెరా కామిక్" డ్రెస్‌డెన్‌లోని సీలిస్ థియేటర్ వీటన్నిటి రోజులూ వ్రేళ్ళపై లెక్కపెట్టవలసిన సమయం వచ్చిందని పై వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు క్లాజ్ ఫ్యూజ్‌నర్ "బెర్లిన్‌లోగానీ మరే యితర తూర్పు జర్మనీ నగరంలోగానీ సాంస్కృతిక కార్యకలాపాలకు ముఖ్యంగా థియేటర్‌లకు ఆర్థికంగా తోడ్పాటు అందిందే ప్రతిపాదనలు ఏవీ జరుగలేదు ఆయన పేర్కొన్నారు. ఈ థియేటర్‌ల దుస్థితి అవి యిచ్చే ప్రదర్శనల నాణ్యతకు సంబంధించినవి ఎంత మాత్రంకాదు, కొత్త కరెన్సీ, మార్కెట్ సంబంధమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడిన తరుణంలో, దైనందిన జీవన సమస్యలను ఎట్లు ఎదుర్కోవాలో అంతుపట్టని తూర్పుజర్మన్ పౌరుల మనుగడ గురించిన ఆందోళనతో యిది ముడిపడివుందని ఆయన విశదీకరించారు.

గుంటూరులో యువతిహత్య

గుంటూరు, జులై 6 (నవ వార్త): అక్రమ సంబంధం తెంచుకున్నందుకు ఆగ్రహించి వివాహిత యువతిని హోమ్‌గార్డు కత్తితో పొడిచి హత్య చేసిన విషయమిది.

విజయవాడ రైల్వే పోలీసుల కథనం ప్రకారం గుంటూరుకు చెందిన హోమ్‌గార్డు వేజండ్ల డేవిడ్ (30)కు గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం చలపాడు గ్రామానికి చెందిన సాంబశివరావు భార్య భారతి (30)తో అక్రమ సంబంధం ఉండేది. అయితే అక్రమ సంబంధాన్ని ఇటీవల కాలంలో భారతి తెంచుకుంది. దాంతో ఆగ్రహించిన హోమ్‌గార్డు డేవిడ్ ఆమెను గురువారం ఉదయం 10గంటల సమయంలో గుంటూరు రైల్వేస్టేషన్ వద్ద కత్తితో పొడిచి హతమార్చాడు.

గుంటూరు రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేదారణ్యం పద్దుమణిగింది!

వేదారణ్యం, జులై 6: 'పెద్దపులి' ఆహారం చేటుకై వచ్చే మార్గంలో అడ్డం వెళ్ళకపోవటం విచేకవంతుడైన వాని లక్షణం.

శ్రీలంక సాయుధ పోరాటవాదులు రాకపోకలు సాగిస్తూ వచ్చిన కడచిన పలు సంవత్సరాలుగా తంజావూరు జిల్లాలో యీ పట్టణంలోని 30వేల పైచిలుకుగా ఉన్న వాస్తవ్యులు అదే మూత్రాన్ని అనుసరిస్తూ జీవితం గడపటానికి అలవాటు పడ్డారు.

ఎ.కె. 47 రైఫిల్ భుజానికి వ్రేలాడదేసుకుని, పోరాటపు అలవాట ముఖాన కొట్టవచ్చినట్లు గంభీరంగా కనపడే పులి ('టైగర్') నిజానికి భీతి గొల్పటం కడు సహజం. అయితే, 500మంది పోలీస్ బలగం గట్టి నిఘా వహిస్తున్న ప్రస్తుత తరణంలో, ఈ వేదారణ్య వాస్తవ్యులు విశ్రాంతిగా ఊపిరి పీల్చుకొంటున్నారు. అయితే, 'టైగరు ఎప్పుడూ ఎవరినీ అనవసరంగా వేధించలేదు బాధించలేదు,' అనే విషయం యు.ఎన్.ఐ. విలేఖరి అడిగిన అందరి నోటా వినవస్తున్న మాట. దాన్నిబట్టే స్థానికులకు, పోరాట పులులకూ చెప్పతగిన సంఘర్షణ ఏదీ చెలరేగకపోవటానికి హేతువు స్పష్టం అవుతున్నది.

దొంగరవాణా కార్యకలాపాలు చాలా కాలం సాగించబడిన ఈ పట్టణం, మద్రాసులో ఇ. పి.ఆర్.ఎల్.ఎఫ్. నాయకుడు కె. పద్మనాభ తదితరులు ఊచకోతకు గురి చేయబడిన దరిమిలా దేశం మొత్తం మీద వెలుగులోకి వచ్చింది. పద్మనాభ తదితరులపై ఆ దాడి చేసినట్లు అనుమానితులైన ఎల్.టి.టి.ఇ. పోరాటవాదులు వేదారణ్యం పాయింట్ కాలిమర్ మధ్య 170 కి.మీ. సముద్రతీరంలో కరోటో నుంచి శ్రీలంకకు తిరిగి పయనమై వెళ్లారు.

1983లో, శ్రీలంకలో జాతుల సంఘర్షణ చెలరేగటం ప్రారంభం అయిన లగాయతు ఈ సముద్రతీర ప్రాంతానికి తమిళ పోరాటవాదులు రాకపోకలు సాగించటం తరచయింది. 'అయితే, వారు అంత బాహాటంగా తమ ఆయుధాలను ఝుళిపిస్తూ పోరాటం మొదలెట్టింది ఈ మధ్యనే,' అని ఒక మధ్యవయస్కుడైన వార్తాపత్రికా విక్రయశాల నడిపే యజమాని ఒకరు పేర్కొన్నారు.

టైగర్‌ల కార్యకలాపాలు దాదాపు చప్పబడిన మీదట ఇప్పుడు జర్నలిస్టులు రావటం తనకు ఆశ్చర్యంగా వినోదాజనకంగా ఉందని ఆ వ్యక్తి విమర్శించారు.

టైగర్‌ల విషయం వస్తే, ఈ పట్టణ వాస్తవ్యులు చెల్లడించే అభిప్రాయాలు, విభిన్నంగా ఉన్నాయి. కొందరు వారి మాట మాకేమీ తెలియదని బుకాయిస్తూ ఉంటే, మరి కొందరు బాహాటంగా వారికి మద్దతు పలుకుతున్నారు. మరి కొందరు టైగర్‌ల కార్యకలాపాలను కోపంగా దుయ్యబడుతున్నారు.



ఇనప్పెట్టెను పగులకొట్టి బంగారం దొచుకుని ఖాళీ చేసిన చిత్రం. బట్టల్ని చిందరవందర చేసారు.

నాగులపాలెంలో లక్షన్నర దోపిడీ

పర్చూరు, జులై 6 (నవవార్త) పర్చూరుకు సమీపంలోని పూసపాడు గ్రామంలో 300 మంది గ్రామస్తుల సమక్షంలో ఒక ఇంట్లో యాభైవేల దోచుకొని వెళ్ళి నెలరోజులు కాకముందే సమీపంలోని నాగులపాలెంలో దొంగలు స్వైర విహారం చేసి సుమారు లక్షా యాభైవేల రూపాయల సొత్తు కాజేసుకుని వెళ్ళిన ఉదంతమిది

ఆరు బయట నిద్రిస్తున్న రెండు కుటుంబాల వారిని మంచాలకు కట్టి వేసి హింసించి దాదాపు లక్షా యాభై వేల రూపాయల బంగారం ఇతర విలువైన వస్తువులు దోచికెళ్ళిన భయంకర సంఘటన సమీపంలోని నాగులపాలెం గ్రామంలో జరిగింది ఒకే ఇంట్లో రెండు భాగాల్లోకావురముంటున్న రెండు కుటుంబాలు ఆరు బయట నిద్రిస్తుండగా యజమాని శ్రీ లింగయ్య కథనం ప్రకారం ఎనిమిది మంది దొంగలు వచ్చి శ్రీ లింగయ్యను లేపారు భయపడిన లింగయ్య దొంగలు- దొంగలు అని కేక వెయ్యటంతో అతనిని కొట్టి అరిస్తే చంపుతామని బెదిరించారు ప్రక్కనే ఉన్న శ్రీమతి సీతారావమ్మ నోట్లో గుడ్డలు కుక్కటంతో ఆమె దొంగలకు తాళాలు ఇచ్చింది వెంటనే ప్రక్కనే ఉన్న శ్రీ చలపతిరావు వద్దకు వచ్చి ఇంటి తాళాలు తీసుకొని ఆయన్ని దుప్పటితో కట్టివేశారు

చలపతిరావు కథనం ప్రకారం దొంగలకు తాళాలిచ్చి అమ్మాయి, అల్లుడు ఇంట్లో ఉన్నారు గొడవ చేయకండని ప్రాధేయపడినా వినకుండా తన కూతురు రాధికనే బీరువా తాళాలు తెయమని దొంగలడిగారని ఆమె చేత తాళాలు తీయించి 25 సవర్ల బంగారం, శ్రీ లింగయ్య ఇంట్లో ఇనప్పెట్టె రాకపోతే గొడ్డలితో పగులగొట్టి 15 సవర్ల బంగారం, డబ్బు, ఇతర విలువైన వస్తువులు తీసుకొని, లింగయ్య, చలపతిరావు దంపతులను పిల్లలను, గదిలో పెట్టి గడియపెసి వెళ్లిపోయారు

మొత్తం 8మంది దొంగలలో నలుగురు దోపిడీలో ఉండగా, ఇద్దరు దొంగలు మంచాల వద్ద ఇద్దరు ఇంటి చుట్టూ కాపలా తిరిగారని వారు చెప్పారు

తెలుగులో మాట్లాడారని వాళ్లల్లో వాళ్లు ఉర్దూలో మాట్లాడుకొన్నారని చెప్పారు టార్చిలైట్లతో వారు పనుల్ని చక్కబెట్టుకున్నారు కొత్త ఎస్ ఐ ముమ్మట్ల ఏం చేస్తాడని దొంగలు అన్నారని వారు తెలిపారు దొంగలు తలకు నల్లటి గుడ్డలు కట్టుకొని డ్రాయర్లు కట్టుకొని ఉన్నారని బాధితులు తెలిపారు. తర్వాత గంట అనంతరం ఎదురుగానున్న లెక్చరర్ శ్రీ కొలసాని సుబ్బారావు వచ్చి తలుపుతీయటంతో ప్రజలందరికీ తెలిసింది

దోపిడీ జరిగిన ప్రదేశాన్ని చీరాల డి ఎస్ పి శ్రీ ఎమ్ కె సింగ్, చీరాల సి ఐ శ్రీ సత్యనారాయణ, తదితరులు వచ్చి పరిశీలించారు ఒంగోలు నుండి వేలిముద్రల నిపుణులు కూడా వచ్చి పరిశీలించారు

ఎం.పి. ఎమ్మెల్యేకి కాంగ్రెస్ ఆదేశం

భోపాల్, జులై 6: జమ్ము-కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదానిచ్చే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని తొలగించవలసిందిగా డిమాండ్ చేస్తూ మధ్యప్రదేశ్ విధాన సభలో అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించవద్దని కాంగ్రెస్(ఐ) నాయకత్వం ఆ పార్టీ శాసనసభ్యుడు శ్రీ సురేష్ సేఠిని ఆదేశించింది.

ఇందుకు సంబంధించి తాను శ్రీ సేఠికి ఒక లేఖ పంపినట్లు శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ శ్యామచరణ్ శుక్లా చెప్పారు. ఆ తీర్మానంపై సభాపతి చర్చ అనుమతించిన పక్షంలో శాసనసభలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్(ఐ) చర్చలో పాల్గొనబోదని ఆయన అన్నారు.

అది రాజ్యాంగ సవరణ విషయమైనందున అటువంటి తీర్మానం విధానసభ పరిధిలోకి రాదని తమ పార్టీ అభిప్రాయమని ఆయన పేర్కొన్నారు.

రాజస్థాన్‌లో మరో సహజవాయువునిక్షేపం

న్యూఢిల్లీ, జులై 6 రాజస్థాన్‌లోని దండెవాలాలో సహజవాయువు అధికంగా లభించే మరో స్థానాన్ని కనుగొన్నారు. 2020 5 నుండి 2023 5 మీటర్ల లోతున అన్వేషించగా రోజుకు 55,000 క్యూబిక్ మీటర్ల సహజవాయువు చెలువడుతోందని ఆయిల్ ఇండియా లిమిటెడ్ తెలిపింది దండెవాలా ఒకటవ నమూనా బావిలో ఇప్పటి వరకు 4,500 మీటర్ల లోతు వరకు డ్రిల్లింగ్ చేశారు ఇంకా ఆయిదారు ఇనుక ప్రాంతాలను పరీక్షించవలసి వుందని ఆయిల్ ఇండియా తెలిపింది. బావిపై పొరలలో క్రూడ్ ఆయిల్ నిక్షేపాలున్నట్లు ఆధారాలు కన్పించాయని అది వెల్లడించింది

భారత్‌లో ఎయిడ్స్ ప్రమాదం

వాషింగ్టన్, జులై 6: భారతదేశంలో ఎయిడ్స్ వ్యాధి వ్యాపించడాన్ని ఎదుర్కొనడంలో సమన్వయ దృక్పథం లేకపోవటం పట్ల ఇటీవల శాన్‌ఫ్రాన్‌సిస్కోలో అంతర్జాతీయ ఎయిడ్స్ సమావేశంలో పాల్గొన్న భారతీయ పరిశోధకులు విమర్శించారు.

అమెరికా, ఆఫ్రికాలలో మాదిరాగా ఆ వ్యాధి తీవ్రస్థాయికి చేరుకొనకపోయినప్పటికీ భారతదేశంలో ఎక్కువగా వ్యాధి సోకే గ్రూపులు, విద్యార్థుల పట్ల విధాన, చైతన్యం చేసే కృషి లోపంవల్ల తీవ్రంగా ఆందోళన చెందవలసి ఉన్నదని వారు హెచ్చరించారు.

ఆ సమావేశంలో 14మంది భారతీయ వైద్యశాస్త్రవేత్తలు కృషిపై కాలిఫోర్నియాకు చెందిన ఒక వారపత్రిక 'ఇండియా-వెస్ట్' సవిరమైన నివేదిక ప్రచురించింది. భారత్‌లో ఎయిడ్స్ నిరోధానికి సామాజిక సంబంధిత, సమర్థవంతమైన వ్యూహాలను ప్రవేశపెట్టాలని వారిలో ఒక శాస్త్రవేత్త సూచించినట్లు ఆ వత్రిక వ్రాసింది. మానవ లైంగిక సంబంధంపై హైస్కూలు విద్యార్థులకు ఒక విద్యా కార్యక్రమం ప్రవేశపెట్టాలని కూడా ఆయన సిఫార్సు చేశారు

బొంబాయిలోని వ్యభిచారిణులలో ఎయిడ్స్ వ్యాధి సోకే క్రిములు గత రెండేళ్లలో 1.6 శాతం నుంచి 23 శాతానికి పెరిగినట్లు తన పరిశోధనల ఆధారంగా బొంబాయి కెమ్ అనుపత్రికి చెందిన శ్రీమతి గీతభాలే వాదించారు దీనిని నిరోధించకుండా వదిలివేసిన పక్షంలో వీటి పెరుగుదల భారత్ ముప్పు కల్గిస్తుందని ఆమె హెచ్చరించారు

భారతదేశంలోని విదేశీయులలో ఈ వ్యాధికి చెందిన ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా ఉన్నట్లు గుర్తించటం జరిగిందని ఢిల్లీకి చెందిన శ్రీ ఆనంద్ నారాయణ మాలవీయ పేర్కొన్నారు.

ఐరోపా వెళ్లనున్న వాణిజ్య బృందం

న్యూఢిల్లీ, జులై 6: భారతీయ వస్త్రాల ఎగుమతులను పెంచడానికిగాను ఒక ఉన్నత స్థాయి వాణిజ్య ప్రతినిధి వర్గం త్వరలో నాలుగు తూర్పు యూరోపియన్ దేశాలను త్వరలో సందర్శించనున్నది.

ప్రస్తుత ఆర్థిక, రాజకీయ వాతావరణంలోని మార్పుల దృష్ట్యా ఇక్కడ ఏర్పాటు కానున్న కొత్త మార్కెట్‌ను బృందం పరిశీలిస్తుంది. 6గురు సభ్యులు కలిగిన ఈ బృందం పోలాండ్, జెర్మనీ, హంగరీ యుగోస్లావియాలలో దాదాపు 10రోజులు పర్యటిస్తుంది. అప్రీరల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎ.ఇ.పి.సి.) చైర్మన్ శ్రీ కె.కె. జైన్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

తూర్పు ఐరోపా దేశానికి వెడుతున్న ఎగుమతులలో భారతీయ వస్త్రాలు దాదాపు 10 శాతం ఉన్నాయని వీటి వలన 306 కోట్ల రూపాయలని తెలియవచ్చింది. వచ్చే మూడు సంవత్సరాలలోనూ వీటి ఎగుమతి ఇతోధికంగా పెరగగలదనే ఆశాభావాన్ని ఎ.ఇ.పి.సి. వ్యక్తం చేసింది.

నారాయణతీర్థులవారి జయంతి

గుంటూరు, జులై 6 : (నవవార్త): స్థానిక త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో బ్రాడీపేట ఓంకార క్షేత్రంలో మంగళవారం రాత్రి నారాయణతీర్థులవారి జయంత్సోవాలు ఘనంగా జరిగాయి. సంస్థ కార్యదర్శి శ్రీ బుర్రా సీతారామశాస్త్రి నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీమతి కొంపల్లి రాధామణి, శ్రీమతి కర్లపూడి, కుమారి శారద, కుమారి కామేశ్వరి, శ్రీ కృష్ణలీలా తరంగణి బృందగానం చేశారు. శ్రీ నారాయణతీర్థం (బిలహరి)తో ప్రారంభించి "నీలమేఘ శరీర" (మోహన) "గోవింద ఘటియె" (కాంబోజ) మధ్యమధ్య రాగాలాపనలతోపాడి రసజ్ఞులైన శ్రోతలను రంజింపచేశారు. శ్రీ సాగి వెంకటేశ్వరరావు వయోలిన్‌పై, శ్రీ ఆర్. ప్రేమకుమార్ మృదంగంపై, ఎస్.కె. భాషా తంబురపై సహకరించారు.

అనంతరం ప్రభుత్వ మహిళాకళాశాల లెక్చరర్ శ్రీమతి అన్నమ్మ తన వీణావాదన కచేరీలో 'వాతాపి గణపతిం' (హంసధ్వని) "నతజన పరిపాల" "సుగుణములే చెప్పుకొంటి" (చక్రవాకం) శ్రావ్యంగా వాయించి "తందనాన" (అన్నమాచార్య) కీర్తనలు పలికించి ముగించారు.

అంతకుముందు జరిగిన పోటీల్లోని విజేతలు ఆర్. కస్తూరి, ఆర్ వేదవల్లి, కుమారి లక్ష్మీరాజ్యంలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులందించారు.

సంస్థ కార్యదర్శి శ్రీ బుర్రా సీతారామశాస్త్రి కళాకారులను సత్కరించి వందన సమర్పణ చేశారు.

శ్రీ నారాయణతీర్థులవారి జయంతి సందర్భంగా నిర్వహించబడిన శ్రీ కృష్ణలీలా తరంగణి బృందగానం. గాత్రం-కుమారి శారద, శ్రీమతి కొంపల్లి రాధామణి, శ్రీమతి కర్లపూడి సుశీల, కుమారి కామేశ్వరి. మృదంగం - శ్రీ ఆర్ ప్రేమకుమార్, వయోలిన్ - శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు.

శ్రీలంకకు భారత్ హామీ

మద్రాసు, జులై 6 : : భారత్ నాయకులతో నాలుగురోజుల పాటు చర్చలు జరిపిన అనంతరం శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణ్ తిలకరత్నె మద్రాసు కొలంబో తిరిగి వెళ్ళారు. శ్రీలంక అంతరంగిక వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకోబోదని భారత్ నాయకులు ఆయనకు తెలిపారు.

భారత్ నాయకులతో తాను జరిపిన చర్చలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

ఉదజని ఇంధనంతో జపాన్ సంస్థ కారు

మోకొసూకా, జులై 6 . ఉదజని ఇంధనశక్తితో నడిచే కారును జపానీస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ఒకరు ఉత్పత్తి చేశారు. నీటి నుంచి తనకు ఇంధనం ఉత్పత్తి అయే ఈ కారు వలన వాతావరణ కాలుష్యం ఏమీ జరుగదని, ఆయన పేర్కొన్నారు

నిన్న ప్రదర్శనగా యీ కారు నడుపబడింది గంటకు 125 కి మీ. వేగంతో నడిచింది. అయితే వాణిజ్యపరంగా వినియోగించ తగిన నమూనాను ఉత్పత్తిచేసేందుకు 10 ఏళ్ళదాకా పట్టవచ్చని, పారిశ్రామిక అధికార్లు వివరించారు

ఈ కారుకు నీటి నుండి తయారి చేసిన ద్రవరూపంలో ఉదజని ఇంధనం ప్రస్తుతం జపాన్‌లో లీటరు 1కి, సుమారు 6 డాలర్లు ఖరీదు అవుతుంది.

మూసాషీ 8 అనిపిలువబడే యీ కారుకు లోగడ ఉదజని ఇంధన సహితమైన కార్లపై పరిశోధనను కుంటుపడజేసిన ఒక కీలకమైన లోపం నివారించబడిందనీ, ముసాషీ టెక్నాలజీ సంస్థ అధ్యక్షుడు శ్రీ షీహోటి వ్యురుహామా ఆ కారు ప్రదర్శన సందర్భంలో చెప్పారు అంటే "కంబశ్చన్"కు ముందు "బ్యాక్‌ఫైర్"కాదని ఆయన వివరించారు.

ద్రవరూప ఉదజని జ్వలింపచేసేందుకు "మైనస్ 253 సెల్సియస్" డిగ్రీల వద్ద వుండేట్లు చేయగా, కారుకు కంప్యూటర్ నియంత్రణ సెన్సర్స్, వాల్వ్‌లూ వుంటాయని వివరించారు

ఇంజను "నిస్సాన్ ఫెయిర్ లేడీ జడ్ బాడీ"లో అమర్చబడింది ఈ కారును ఉత్పత్తి చేయటంలో వ్యురుహామా పరిశోధనా బృందానికి నిస్సాన్ సంస్థ ఆర్థిక మద్దతును, సాంకేతిక సహాయాన్ని సమకూర్చింది

Printed and Published for Nageswararao Estates Ltd, by Vamaraju Chakrapani, at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA-520003 Editor G Sreerama Murthy (Vijayawada) Business 61247 61248 Editorial 75667